సమావేశము - III
వాల్యూము - I
నెం. 6

వెల : రూ. 12-00
సోమవారం, 16 మార్చి, 2015
(శక సం. 1936, ఫాల్గుణం - 25)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | ప్రత్యేక ప్రస్తావన | ... | 15 |
| 3. | 2015-2016 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (కొనసాగింపు) | ... | 15 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె.స్వామిగౌడ్ |
| డిప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము - ఆరవ రోజు)

---

### సోమవారం, మార్చి 16, 2015

---

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 310 సభ్యుని కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

**FOOTPATHS OCCUPIED BY VENDORS**

*Q.No. 689 (42) Sarvasri Syed Aminul Hasan Jafri, Syed Altaf Hyder Razvi:- Will the Chief Minister be pleased to state: (a) Whether it is a fact that the Footpaths occupied by petty vendors & hawkers are being cleared on the orders of the High Court?

(b) Which are the areas where the police and GHMC authorities have cleared the petty vendors and hawkers so far?

(c) If so, what are the steps taken by the Government to rehabilitate the petty vendors and hawkers eking their livelihood in the city since many years?

SRI TUMMALA NAGESWARA RAO(DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): (a) Yes Sir.

(b) Charminar to Madeena, Siddamber Bazar, Begum Bazar, Afzalgunj, Mahaboobgunj, Charminar to Shalibanda, Kachiguda, Lingampally, Chappal Bazar, Tappa Chabutra to Golkonda, 7-Tomb Road, Mehdipatnam road, Raitu Bazar to Nanal Nagar Chowrasta, Asif Nagar main road, Satyam Talkies to Maitrivanam complex and Chintal basti road, etc.

(c) Separate zones are being identified for the petty vendors and hawkers as per the vendors and hawkers policy, in consultation with street vendor associations and traffic police.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly Constituency): Chairman Sir, this is the issue that pertains to the petty vendors and hawkers. Even in the Parliament, the Bill, which came up has been passed by the previous Government. Sir, the major problem in Hyderabad City we understand, is with regard to Traffic. These petty vendors make their livelihood out of the daily income they earn through selling the items and earn bread for their families. Simply removing these vendors is not a solution. Earlier also I had come up with a proposal and we had identified certain places. I would like to request the Government through you Sir, whether separate zones, which the Minister had mentioned have been identified. The Government can come up with details of zones so identified and at the same time, we have the place and there is a big chunk of area which falls under the old city. As the Hon'ble Minister has mentioned, most of the places lie in the part of old city. Although there is a crunch of Government land, we could identify the place, where the earlier Municipal Office was situated. There was a land admeasuring about A. 4-00, where we had proposed the Shopping mall, commercial Complex to be established. There is lot of parking problem too, which multiplies the traffic problem.

I would request the Minister through you Sir, if the Municipal Corporation can come up with parking lots, parking complex, which we see in all the developed cities all over the world. This parking complex can be easily created so that we can have place, where the vehicles could be accommodated and it can even create lot of space for movement of the traffic. We find that on the main road, there is parking and there are street vendors too and thus, obviously, there will be traffic jam. We have therefore, identified an extent of Ac. 4-00. Also,

there was a proposal near Nayapool bridge to come up with big platform from Moosi riverbed, where we can accommodate lot of petty vendors and hawkers by constructing small shops etc. These proposal have already been given. If there is anything specific, the Minister can come up and we would like to know from the Hon'ble Ministers as to what are the separate zones that have been identified for these people?

SRI TUMMALA NAGESWARA RAO: Sir, as part of implementing the policy for rehabilitation of Street Vendors and Hawkers, separate Hawking Zones were identified in the erstwhile Municipal areas and the same are being followed. Similarly, after formation of Greater Hyderabad Municipal Corporation, the Asst City Planners of Circles I to XVIII have been asked to prepare the Hawkers' Zone, which is under process.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, హైద్రాబాదు మహానగరంలో ఫుట్‌పాతులను ఆక్రమించుకుని పార్కింగు ప్రాంతాలుగా మార్చిన విషయం వాస్తవమా? నేను హిమాయత్‌నగర్ నుంచి అసెంబ్లీకి నడుచుకుంటూ వస్తున్నపుడు గమనించాను, ఒక్క చోట కూడా నడవడానికి వీలు లేకుండా పోయింది ఆ ప్రాంతం. అక్కడ రోడ్లన్నీ వాహనాలతో నిండి ఉంటాయి, ఫుట్‌పాతుల మీద మోటారు సైకిళ్లు పార్క్ చేసి ఉన్నాయి. అసలు మనుష్యులు ఎక్కడ నడవాలి? ఫుట్‌పాతులను ఆక్రమించి ఆవిధంగా ప్రైవేటు వారికి పార్కింగ్ స్లాట్స్ క్రింద ఇవ్వడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటి? పాదచారులకు సౌకర్యాలు ఏమీ ఉండకూడదా? ఫుట్‌పాతుల ఆక్రమణలను తొలగించడానికి ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలేమిటో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు): అధ్యక్షా, భారత ప్రభుత్వం కూడా హాకర్స్ అండ్ వెండర్స్ యాక్టుని ఇంప్లిమెంటు చేయమని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించడం జరిగింది. దాన్ని దృష్టిలో పెట్టుకుని వాళ్ల జీవన స్థితిగతులను మెరుగుపరచడం, భృతిని కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత. దానికి అనుగుణంగా కొన్ని జోన్లను గుర్తించి, ట్రాఫిక్‌కి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటూనే, ఇల్లీగల్ ఆక్యుపేషన్స్‌ని ఖాళీ చేయిస్తూనే ఆ వెండర్స్ జీవన భృతిని కొనసాగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రోజువారీ ఆదాయంతో బతికే వారికి ఇబ్బందులు లేకుండా జిహెచ్‌యంసి చర్యలు తీసుకుంటోంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: నేను వెండర్స్ గురించి అడగడం లేదు. వెండర్స్ ఫుట్‌పాతులను ఖాళీ చేస్తున్నారు కానీ ఆ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్‌కి ఇస్తున్నారు, వాళ్లు మోటార్ సైకిళ్ల పార్కింగ్ పెట్టి వాహనానికి పది రూపాయల వసూలు చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. చిన్న చిన్న అమ్మకందారులను ఖాళీ చేయించి మీ మున్సిపల్ యాజమాన్యం సదరు స్థలాన్ని మోటారు సైకిళ్లు, కారు పార్కింగు కోసం ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పిన మాట వ్వాసవమా కాదా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: పార్కింగ్ ప్లేస్‌ని ఐడెంటిఫై చేయడం జరుగుతోంది. Unauthorised parking, encroachments ఉంటే in a phased manner, we are removing them. Regular basis లో ట్రాఫిక్ పోలీసులు ఆ చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం .

### కౌలు రైతులకు పంట ఋణాలు

*నెం.486(43) శ్రీ పోట్ల నాగేశ్వర రావు, అరికెల నర్సారెడ్డి, ఎం.ఎల్.సి.లు: గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో కౌలు రైతులకు పంట రుణాలను బ్యాంకులు పంపిణీ చేయలేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) 2012-13 ఖరీఫ్ కాలంలో కౌలు రైతులకు మంజూరు చేసిన పంట రుణాలు జిల్లా వారీ వివరాలేమిటి ;

(ఇ) కౌలు రైతులందరికి పంట ఋణాలను మంజూరు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ, పశు సంవర్ధన, మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమాభివృద్ధి, విత్తనాల సంస్థ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి): (అ) లేదండీ.

(ఆ) 2012-13లో పంట రుణాలు మంజూరయిన లైసెన్సు గల సాగుదారులు జిల్లావారీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా | సంఖ్య | మొత్తం రూ. కోట్లలో |
|---|---|---|---|
| 1. | నిజామాబాద్ | 101 | 0.06 |
| 2. | మెదక్ | 1030 | 3.87 |
| 3. | వరంగల్ | 829 | 2.36 |
| 4. | కరీంనగర్ | 3459 | 7.26 |
| 5. | ఆదిలాబాద్ | 168 | 0.35 |
| 6. | రంగారెడ్డి | 557 | 2.10 |
| 7. | మహబూబ్ నగర్ | 222 | 1.05 |
| 8. | నల్గొండ | 944 | 2.69 |
| 9. | ఖమ్మం | 4363 | 9.29 |
| | మొత్తం | 11673 | 29.03 |

(ఇ) భూమి లైసెన్సు గల సాగుదారులకు, ఋణ, ఇతర ప్రయోజనాల అర్హత కార్డులు (ఎల్ఈసిలు) సమకూర్చడానికి 23-12-2011 తేదీగల 2011లోని నెం.18వ చట్టం అంటే 2011, ఎపి భూమి లైసెన్సు గల సాగుదారుల చట్టంను ప్రభుత్వం చేసింది.

శ్రీ అరికెల నర్సారెడ్డి (స్థానికసంస్థలు - నిజామాబాద్): అధ్యక్షా, కౌలు రైతులకు పంట రుణాలను బ్యాంకులు పంపిణీ చేయలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడిగితే - లేదండీ అని మంత్రి గారు సమాధానం చెప్పారు. రైతులతోబాటు కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని మేము సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పటి నుం। డిమాండు చేస్తూనే వచ్చాం. అది కొలిక్కి రావడం లేదు. యజమాని రాసి ఇవ్వాలి, ఆయన రాసిచ్చే పరిస్థితుల్లో లేడు. అలా రాసివ్వకుంటే బ్యాంకులు రుణాలు ఇవ్వవు. దీనికి ప్రభుత్వం ఏదైనా ఆలోచించిందా?

ఇక్కడ మాకు లిస్టు ఇచ్చారు. కౌలు రైతులకు రుణం ఇవ్వని పరిస్థితి ఉన్నపుడు ఇక రుణ మాఫీ వారికి వర్తించదు. వీళ్ల బ్యాంకుల్లో గోల్డ్ లోన్లు తీసుకోవడం జరిగింది. కనీసం ఆ గోల్డ్ లోన్సునైనా ఈ రుణ మాఫీ క్రింద కన్సిడర్ చేసే ప్రయత్నం చేయండి. రుణ మాఫీ క్రింద పట్టేదారు పాసుపుస్తకాలు తీసుకునే అవకాశం లేదు. రైతులు గోల్డ్‌లోన్లు తీసుకున్నారు, అది మీదృష్టికి వచ్చిందా? తీసుకున్న గోల్డ్ లోన్లను కూడా పంట రుణాల క్రిందే పరిగణించి మాఫీ చేయాలని ఆశిస్తున్నాం. పేద కౌలు రైతులకు రుణాలు ఇచ్చే ఏర్పాటు చేయండి. యజమానికి ఇబ్బంది కలగకుండా వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకి న్యాయం జరగాలి. వారికి ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, రుణ మాఫీ వర్తించదు. కష్టాలు కౌలు రైతులకి, లాభాలేమో యజమానులకు పోతున్నాయి. మందులు వేసి నష్టపోయినా, కరువు వచ్చినా, పంటలు ఎండిపోయినా కౌలు రైతులకు ప్రభుత్వం తరపున ఎటువంటి పరిహారం అందడం లేదు. వ్యవసాయం చేసే కౌలు రైతులకు ఇవన్నీ చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ఇన్‌పుట్ సబ్సిడీ, రుణ మాఫీ కౌలు రైతులకు కూడా చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి (వ్యవసాయ శాఖామాత్యులు): అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్న 2012-13లో కౌలుదారుల రుణాల గురించి. ఆ సమాధానం ఇచ్చాం. 2012-13లో ఏపి జిల్లాలలో ఎంత మంది కౌలుదారులకి ఈ అప్పులు ఇచ్చామో జిల్లాల వారీగా సమాచారం ఇచ్చాం. మొత్తం 11673 మంది రైతులకు వివిధ జిల్లాలలో ఇచ్చాం . నిజామాబాదు జిల్లాలో 101 మందికి, మెదక్ జిలాలో 1130 మందికి, వరంగల్ జిల్లాలో 829మందికి, కరీంనగర్ జిల్లాలో 3459మందికి, ఆదిలాబాదు జిల్లాలో 168మందికి, రంగారెడ్డి జిల్లాలో 557మందికి, మహబూబ్‌నగర్ జిల్లాలో 2222 మందికి, నల్గొండ జిల్లాలో 944మందికి, ఖమ్మం జిల్లాలో 4367మందికి మొత్తం 11673మంది కౌలుదారులకి రూ.29.03కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. కౌలుదారుడు పట్టేదారు నుంచి భూమి తీసుకున్నపుడు అధికారికంగా ఏమీ ఇవ్వడం లేదు. వాళ్ల నష్టపోకుండా, వాళ్ల వేసిన పంటకి నష్టం జరిగినపుడు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ క్లెయిమ్ వంటివి కోల్పోకుండా కోనేరు రంగారావు కమిటీ సిఫారసు మేరకు 2011లో ఒక యాక్టు చేశారు. రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి ఈ రైతులకు లైసెన్స్ ఇస్తారు, అదే లోన్ ఎలిబిబిలిటీ కార్డు. ఆ చట్టం ప్రకారం ఆ లైసెన్స్ ఉన్న రైతులందరికీ, కౌలుదారుడు అయినప్పటికీ ఏ అర్హత అయితే వారందరికీ ఉందో, ఈ లోను మాఫీ చేయడంలో గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్ గానీ వారికి కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అర్హత గల కౌలుదారులకి ఎక్కడైనా ఇబ్బంది వస్తే, దాన్ని మాదృష్టికి తీసుకొస్తే తప్పకుండా ప్రభుత్వం స్పందిస్తుంది.

ఈ క్వశ్చన్‌కి సంబంధం లేని విషయాన్ని కూడా గౌరవ సభ్యులు అడిగారు. బంగారు తాకట్టుపెట్టి తీసుకున్న లోన్లను కూడా మాఫీ

చేస్తున్నారా అని అడిగారు. ఇంతకు ముందే చెప్పాం. Total agricultural gold loans 101692 మందికి రూ.475.97కోట్ల అప్పు ఇస్తే, అందులో eligible gold loans 96309 మందికి రూ.465కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఈ లోన్లలో కొంత తిరకాసుంది. గోల్డ్ లోను తీసుకున్నపుడు 7శాతం వడ్డీతో తీసుకున్న వాటిని క్రాప్ లోన్ల క్రింద భావిస్తారు. బంగారుని తాకట్టుపెట్టి 13శాతం, 14శాతానికి క్రాప్ లోను తీసుకుంటే అది 7శాతం కంటె ఎక్కువ ఉంది కాబట్టి అది క్రాప్ లోను క్రింద పరిగణించబడదు. లోను పత్రంలో 7శాతం వడ్డీ మెన్షన్ చేసి ఉన్నట్లయితే వారికి ఈ క్రాప్ లోన్ waiver వర్తిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ బోడకుంటి వేంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, హార్టికల్చర్ క్రింద వేసిన పంటలకి ఇన్‌పుట్ సబ్సిడీ రిలీజ్ కాలేదు. మిగతా వాటికి అయ్యాయి గానీ హార్టికల్చర్ క్రాప్స్‌కి రిలీజ్ కాలేదు. తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, లక్ష రూపాయల వరకు రుణం మాఫీ చేశాం. అందులో 25శాతం ఈసంవత్సరం చెల్లించడం జరిగింది. ఇంతకు ముందు ప్రభుత్వం ఇంట్రస్ట్ ఫ్రీ లోన్లు ఇచ్చారు. చాలా మంది రైతులు టైములో రెన్యూవల్స్ చేసుకోలేక పోవడంతో ఆ ఇంట్రెస్టు వారి మీద పడింది. బాంకులు చాలా సతాయిస్తున్నాయి. ఈ రైతులను కూడా ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ప్రశ్న డెవియేట్ అయిపోయింది. కౌలుదారుల నుంచి అప్పుల మాఫీ దాకా పోయింది. గౌరవ సభ్యులు అడిగిన విషయం గురించి ఇంతకు ముందు చాలాసార్లు చెప్పాం. రూ.16273కోట్లు 365236 మందికి loan waiver క్రింద వచ్చింది. దాంట్లో 25శాతం అంటే రూ.4229కోట్లను రిలీజ్ చేశాం. Number of accounts credited - 3556678 అంటే రూ.4096కోట్లు వారి వారి ఖాతాలలో 25శాతం క్రింద జమ చేశాం. అయితే 3124475 మంది మాత్రమే రెన్యూ చేసుకున్నారు. లక్ష రూపాయల వరకు ప్రభుత్వం మాఫీ చేసింది. ఉదాహరణకి రూ.80వేలకి పైగా అప్పు ఉండి, ఇంట్రెస్టుతో కలుపుకుని లక్ష రూపాయలతైతే ఆ లక్ష రూపాయల వరకు మాఫీ అయింది. అసలు లక్ష రూపాయలు అప్పు తీసుకుంటే, దానికి వడ్డీ కలుపుకుంటే అది లక్షకి పైగా అవుతుంది. ఆ వడ్డీ మొత్తాన్ని కట్టుకున్న రైతులకి విడుదలైంది, లక్ష కంటె ఎక్కువ ఉండి, ఇంట్రెస్టు కట్టనటువంటి రైతులకు రెన్యూ కాలేదు. ఇప్పటికైనా వాళ్లు లక్షకి పైగా ఉన్న దాని కట్టుకుంటే, ఏ ఏ జిల్లాలలో వారికి ఏ సదుపాయం కల్పించాలో రాష్ట్ర ప్రభుత్వం తరపున, యస్‌యల్‌బిసి తరపున ఆదేశాలు ఇచ్చి రుణమాఫీ వర్తింపజేయడం, లోన్లను రెన్యూ చేయడం వర్తింపజేయడం జరుగుతుంది.

## భాషా పండిట్ కళాశాలల్లో ఎల్.పి.సెట్ ద్వారా సీట్లు

*నెం. 381 (44) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి గారు (విద్యా శాఖ మంత్రి): దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాల క్రింద తెలుగు పండిట్ శిక్షణ కళాశాలల సంఖ్య ఎంత;

(ఆ) 2014-15లో ఎల్‌పి సెట్ ద్వారా తెలుగు పండిట్ శిక్షణ కళాశాలలో కనీసం 30 సీట్లు కూడా భర్తీ కాలేదన్న విషయం వాస్తవ మేనా;

(ఇ)తెలుగు పండిట్ శిక్షణ కళాశాలలను పటిష్టపరచడానికి తీసు కున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యాశాఖ మంత్రి) (శ్రీ కడియం శ్రీహరి): (అ) ప్రభుత్వ తెలుగు పండిట్ శిక్షణ కళాశాలల సంఖ్య 2.

ప్రయివేటు తెలుగు పండిట్ శిక్షణ కళాశాలల సంఖ్య 22.

(ఆ) అవునండీ.

(ఇ) విద్యార్థుల నుండి తెలుగు పండిట్ శిక్షణ కళాశాలల కోసం ఎటువంటి డిమాండ్ లేదు. తదుపరి, టీచర్ పదవుల కోసం తెలుగు విధాన పాఠ్యక్రమంతో బిఎడ్‌కి ప్రస్తుతం అర్హత ఉన్నందున, తెలుగు పండిట్ కోర్సులకు బదులుగా విద్యార్థులు బిఎడ్‌ని ఎంచుకుంటున్నారు.

10.20 ఉ. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో తెలుగు పండిట్ శిక్షణా కళాశాలలు రెండున్నమాట, గౌరవ మంత్రివర్యులు వాస్తవమే తెలియజేశారు. ఒకటి ప్రభుత్వ యాజమాన్యంలో ఉండేటువంటి కళాశాల అది 1950 నుండి నడుస్తోంది. అప్పుడు కేవలం ఎంట్రెన్స్ ప్రాతిపదిక గానే శిక్షణా కోర్సుల్లో అడ్మిషన్ పొందేటువంటి అర్హత ఉంటుండేది. ఆ రోజుల్లో ఎంట్రెన్స్‌తో వచ్చినా, ఇంకా దేనితో వచ్చినా ఈ పండిట్ శిక్షణా తీసుకొని వచ్చిన వారితో మంచిగా బోధనా సాగే రోజులవి. పండిట్ ఒక పాఠం చెప్పిండు అంటే, ఒక పద్యం పాడిండంటే తదనుగుణంగా శిక్షణా పొందిండు కాబట్టి విశేషంగా బోధనా చేసేటువంటి శక్తియుక్తులు ఉండేవి.

గౌరవ మంత్రి వర్యులు అన్నట్లుగా బి.ఈడి. ఆప్షన్ ఎందుకు తీసుకుంటున్నారంటే, భాష మీద పటుత్వం లేకపోవడం వల్ల, భాష కాంటెంట్ మీద పటుత్వం లేకపోవడం వల్ల ఏదోరకంగా సర్టిఫికెట్ పొందాలనే ఉద్దేశ్యంతోటి బి.ఈడి. సర్టిఫికెట్ తీసుకొని తెలుగు పండిట్ అవుతున్నాడు. కాబట్టి మన ఉద్దేశ్యం ప్రమాణాలు లేనటువంటి వారిని తెలుగు పండిట్‌గా నియామకం చేయాలనేటువంటి ఉద్దేశ్యంతోటి ఈ బి.ఈడి. అర్హత ఉన్నటువంటి వారిని అర్హత కలిగిన వారిగా గుర్తిస్తున్నాము. అసలు పండిట్ శిక్షణలో ఉన్నటువంటి భావం బి.ఈడి.లో కేవలం మెథడాలజీ కాకుండా కంటెంట్‌తో కూడుకున్న శిక్షణా తరగతి ఉంటుంది అందుకొరకే పండిట్ శిక్షణా తీసుకున్నట్లయితేనే ఆ అభ్యర్థులు మనకు ఎంతో ఉపయుక్తంగా ఉండేటువంటి అవకాశం ఉంటుంది.

కాబట్టి తెలుగు పండిట్‌గా నియామకం అయ్యేటువంటి వారికి విద్యార్హతలలో తప్పనిసరిగా పండిట్ శిక్షణా పూర్తి చేయాలనే నిబంధన ఉంటే తప్ప, దీనికి సార్థకత అయ్యేటువంటి అవకాశం లేదు. భాష మీద సరైనటువంటి రీతిగా పటుత్వం ఉండాలంటే మాత్రం దానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది.

అందుకని, గౌరవ మంత్రి వర్యులు కొద్దిగా లోతుగా ఆలోచన చేసి మనది తెలుగు రాష్ట్రం కాబట్టి, తెలుగు రాష్ట్రంలో మాతృ భాషకు ప్రాధాన్యత ఉండాలి కాబట్టి, తెలుగును ప్రోత్సహించాలి కాబట్టి, ఆ రకంగా ఉపాధ్యాయుల నియామకం చేస్తే తప్ప, శిక్షణా కళాశాలలకు ప్రాధాన్యత వచ్చేటువంటి అవకాశం లేదు. ప్రభుత్వ యాజమాన్యంలోనే కాకుండా ప్రైవేటు కళాశాలల్లో కూడా ఎంతో బాగా నిర్వహిస్తున్నటువంటి యాజమాన్యం ఉంది. ఆంగ్లబోధనను దృష్టిలో పెట్టుకొని మాతృ భాషను చిన్న చూపు చూసే ఆలోచన చేయవద్దు. దయచేసి, వాటి నియమ నిబంధనలో కొంత మార్పు తీసుకువస్తే తప్ప, ఆ కళాశాలలు మనుగడ సాధించే అవకాశం లేదు. మీ(గౌరవ మంత్రి వర్యులు) ఆధ్వర్యంలో, మీరు ఉపాధ్యాయ వృత్తిలో రాణించినటువంటి వారు కాబట్టి, మీ సారథ్యంలోనైనా కొంత మార్పు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకునేటువంటి ఆలోచన ఉన్నదా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి వర్యులకు విజ్ఞప్తి చేసేదేమంటే, ఇక్కడ పాలసీలో మార్పు అనేది అనివార్యం. ఒకటి, బి.ఈడి. తెలుగు మెథడాలజీతో చేసినప్పుడు మనం వారికి అవకాశం ఇవ్వడం ఒక కారణం. రెండవది, గతంలో అవసరానికి మించి కళాశాలలకు అనుమతులివ్వడం జరిగింది. ఈ రెండు అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.

మరొకటేమంటే, విద్యార్థులకు తెలుగు భాషలో బోధన జరిగినప్పుడు అదే తెలుగు పండిట్ శిక్షణా తీసుకున్న వ్యక్తి అయితేనేమో రాగయుక్తంగా వ్యాకరణాలను సబ్జెక్ట్‌ను విశ్లేషించి చెప్పేటువంటి అనుభవం ఉంటుంది.

పాఠశాల విద్యలో తెలుగు మీడియం చదివినటువంటి విద్యార్థులు ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బిసి బీద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. ఆ పాఠశాలల్లో తెలుగు మీడియం చదివిన పిల్లలకు గనుక మనం ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో కానివ్వండి, ఉన్నత విద్యలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాల్లో ప్రాముఖ్యత ఇచ్చినట్లయితే ఖచ్చితంగా తెలుగు భాషను, మాతృ భాషను సంరక్షించుకునే అవకాశం ఉంటుంది.

శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి - విద్యాశాఖ): అధ్యక్షా, National Council for Teacher Education, Bangalore వారు ఈ కోర్సులని recognize చేయడం జరుగుతోంది. తెలుగు పండిట్‌ను 2001వ సంవత్సరంలో గుర్తించి ఈ కోర్సులని మొదలు పెట్టడం జరిగింది. దానిలో భాగంగానే నవంబరు 2014లో Common Entrance Test నిర్వహించి ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించిన అడ్మిషన్లు చేశాము. ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి రెండు ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాల్లో సీట్లన్నీ కూడా భర్తీ చేయబడ్డాయి. కాకపోతే మన దగ్గర అదనంగా 22 ప్రైవేటు శిక్షణా

కళాశాలలున్నాయి. దానిలో మాత్రం సీట్లు పూర్తిగా భర్తీ కాలేదు. దీనికి ప్రధానమైన కారణాలు రెండున్నాయి. ఒకటి, భాషా పండిట్ శిక్షణా తీసుకోడానికి విద్యార్థులు ఎక్కువగా సుముఖత చూపించడం లేదు. కారణం ఏమంటే, భాషా పండిట్ సెలెక్ట్ కావాలంటే పండిట్ శిక్షణా తీసుకున్నా, తెలుగు మెథడాలజీతో ఉన్నటువంటి బి.ఈడి. చేసినా సరిపోతుందనే నియమం పెట్టడం జరిగింది. దాంతో పండిట్ శిక్షణా తీసుకున్న వారికంటే తెలుగు మెథడాలజీ కలిగి ఉన్నటువంటి బి.ఈడి. చేసిన వారికి భవిష్యత్తులో త్వరగా ప్రమోషన్లు వస్తాయనే నమ్మకంతో పండిట్ శిక్షణా తీసుకోకుండా చాలామంది తెలుగు మెథడాలజీతో ఉన్నటువంటి బి.ఈడి. చేస్తున్నారు.

అలాగే ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్ గారు అన్నట్లుగా గతంలో లెక్కకు మించి కళాశాలలకు అనుమతులిచ్చారు. మామూలుగా ఇంత అవసరం లేకుండే. కాబట్టి వీటిని కొంచెం రెగ్యులేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఒక్క విషయంలో గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి మరియు శ్రీ పూల రవీందర్ గారితో ఏకీభవిస్తున్నాను. భాషా పండిట్ శిక్షణా తీసుకున్న వారికి భాషమీద ఉన్న పట్టు తెలుగు మెథడాలజీతో ఉన్నటువంటి బి.ఈడి. చేసిన వారికి అంత పట్టు ఉండదన్న విషయాన్ని కొంతవేరకు నేను అంగీకరిస్తున్నాను. పాలసీలోనే కొంత మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఆంగ్లబోధనను దృష్టిలో పెట్టుకొని మాతృ భాషను చిన్న చూపు చూసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారే తెలంగాణ యాసలో తెలుగు చక్కగా మాట్లాడుతారు. కాబట్టి మాతృ భాషను నిర్లక్ష్యం చేసే ఆలోచనలేదు. కాకపోతే పండిట్ శిక్షణా పొందిన వారికి మాత్రమే ఈ పండిట్ పోస్టులకు అర్హతా పొందే విధంగా పాలసీలో మార్పు చేసే అవకాశం ఏమైనా ఉంటే తప్పకుండా పరిశీలిస్తావని చెప్పి తవురి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.639 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమయింది.

## మెట్రోరైలు ప్రాజెక్టు విస్తరణ

*ప్రశ్న నెం. 517 (46) శ్రీ కర్నె ప్రభాకర్ ఎం.ఎల్.సి.: గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) జంటనగరాలలోని ఇతర సబర్బన్ ప్రాంతాలకు హైదరాబాదు మెట్రోరైలు ప్రాజెక్టును విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ విషయంలో ఖర్చు చేసే అదనపు వ్యయం వివరాలేమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరుపున (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు): (అ) ప్రభుత్వం మెట్రోరైల్ కవరేజ్‌ని విస్తరించాలని ఉద్దేశిస్తున్నది. అయినప్పటికీ ప్రాథమిక ప్రతిపాదనను ఇంకా రూపొందించాల్సి ఉంది.

(ఆ)-(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. ఆ వైపుగా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చాలా సందర్భాలల్లో తాను అటువంటి స్టేట్‌మెంట్స్ కూడా ఈ మధ్య కాలంలో ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, నేను మీద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరేదేమంటే, హైదరాబాద్ నగరం ఒక కాంక్రీట్ జంగిల్‌గా మారింది. గత పాలకులు స్థలమే లేనట్లుగా హైదరాబాద్ నగరంలో పదంతస్థులు, పదిహేను అంతస్థులు మేడలు కట్టి ఒక కారుకు, ఒక కారు తగులుకునే పద్ధతిలో ఉన్నది. నిజానికి నేను నాగోలులో ఉంటాను. అక్కడినుండి, ఇక్కడికి రావడానికి గంటా పదిహేను నిమిషాలు పట్టింది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ చాలా ఇబ్బందుల్లో ఉన్నటువంటి పరిస్థితులున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ నగరం చాలా విస్తరించి ఉన్నది. దీనిలో మెట్రో రైలు పనులు కూడా జరుగుతున్నాయి. కానీ, ఇప్పుడు ఎక్కడైతే ట్రాఫిక్‌తో మనం ఇబ్బందులు పడుతున్నామో అక్కడే మెట్రో రైలు పనులు కొనసాగుతున్నాయి.

అందుకని, L.B. Nagar వరకు ఉన్నటువంటి మెట్రో రైలు మార్గాన్ని హయత్ నగర్ వరకు పెంచినట్లయితే కొంత ఉపయోగం ఉండేటువంటి అవకాశం ఉన్నది. అలాగే జెఎన్‌టియు వరకు ఉన్నటువంటి మెట్రో రైలు ప్రాజెక్టును పటాన్‌చెరువు వరకు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే పటాన్‌చెరువు వద్ద అవుటర్ రింగ్‌రోడ్డు లింకు ఉంది. అలాగే, శిల్పారామం వరకు ఉన్నటువంటి మెట్రో రైలు ప్రాజెక్టును ఫైనాన్షియల్ సిటీ వరకు విస్తరించినట్లయితే అదీ కూడా బాగుంటుంది. అందుకని హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందాలంటే ప్రజా రవాణా సౌకర్యం చాలా ముఖ్యమైనది. ఈ

ప్రతిపాదనలు ప్రభుత్వానికి ఏమైనా వచ్చాయా, వచ్చినట్లయితే మీరేమన్నా వాటిని విస్తరించేటువంటి అవకాశం ఏమైనా ఉన్నదా అటువంటి ఆలోచనలు ప్రభుత్వం వద్ద ఏమైనా ఉంటే దయచేసి సంబంధిత వివరాలు తెలపాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ట్రాఫిక్ మరియు కాలుష్య నియంత్రణ కోసం మెట్రో రైలు ప్రాజెక్టులు టేకప్ చేశాం. దానికి సంబంధించి ఇప్పటికే అభ్యర్థనలు ఉన్నమాట వాస్తవం. మియాపూర్ నుండి పటాన్ చెరువు వరకు 12.6కిలోమీటర్లు, ఎల్.బి. నగర్ నుండి హయత్ నగర్ వరకు 7.5కిలోమీటర్లు, జెబిఎస్ నుండి అల్వాల్ వరకు 6.6కిలోమీటర్లు, ఫలక్‌నామా నుండి శంశాబాద్ వరకు 13.5కిలోమీటర్లు, తార్నాకా నుండి ఈసీఐఎల్ 7కిలోమీటర్లు, నాగోల్, ఎల్‌బి నగర్ ఫలక్ నామా - 13.5కిలోమీటర్లు. చేయాలనే అభ్యర్థనలు ఉన్నమాట వాస్తవమే. వీటి నిర్మాణ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టికి అప్పగించడం జరిగింది. ఆ నివేదికలు వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, కొన్ని మెట్రోరైలు రూట్లని మళ్లించే ప్రతిపాదనలు ప్రభుత్వం వారు ఎల్ అండ్ టి సంస్థకి అప్పగించినట్లుగా అఖిలపక్షంలో చర్చకు వచ్చింది. ఆ మళ్లింపులకు ఎల్ అండ్ టి వారు ఒప్పుకోవడం లేదన్నట్లుగా వార్తల్లో చూస్తున్నాము. నిజంగా ప్రభుత్వం పెట్టినటువంటి ప్రతిపాదనలకి ఎల్ అండ్ టి వారు ఒప్పుకున్నారా, ఒప్పుకుంటలేరా? దానివల్లనే ఈ మెట్రోరైలు ప్రక్రియ కొంత ఆలస్యం అవుతున్నట్లుగా తెలిసింది. దానికి గౌరవ మంత్రి వర్యులు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, మెట్రోరైలు మళ్లింపులను ప్రతిపాదించిన మాట వాస్తవం. అది కూడా ఎల్ అండ్ టి పరిశీలనలో ఉన్నాయి. దానిలో భాగంగా అసెంబ్లీ ముందుగా కాకుండా వెనకవైపు నుండి వెళ్లాలనే ప్రతిపాదన ఒకటి. సుల్తాన్ బజార్ ప్రాంతంలో ఒకటి. పాత నగరం అలైన్‌మెంట్ మార్చాలన్న మూడు అభ్యర్థలున్నమాట వాస్తవం. ప్రభుత్వం కూడా కొన్ని ప్రతిపాదించింది. దానిమీద కూడా ఎల్ అండ్ టి వారు అధ్యయనం చేస్తున్నారు. అధ్యయనం చేసిన తరువాత ప్రభుత్వం తప్పకుండా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వీటివల్ల మాత్రం మెట్రోరైలు ప్రాజెక్టులకు ఏరకమైనటువంటి ఆటంకాలు గానీ, ఆలస్యం గానీ జరగడం లేదని గౌరవ సభ్యులకి మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశ ట్రయల్ రౌండు అయింది. తొందరలో ప్రారంభించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రారంభించలేదు. దాని ఆలస్యానికి కారణాలు ఏమిటి? గతంలో శాసనసభలో చర్చించడం జరిగింది. మా సభ్యుల సౌకర్యార్థం. ల్యాండ్ అలొకేషన్‌పై అనేక ఆరోపణలు వచ్చిన తరువాత సుదీర్ఘంగా వివరణ ఇవ్వడం జరిగింది. ఈ లావాదేవీల్లో ప్రైవేటు సంస్థకి ల్యాండు ఇచ్చినారని ఆరోపనలు వచ్చిన నేపథ్యంలో, మెట్రోరైలు ప్రాజెక్టు ఆరోపనలో అవాస్తవం ఉందని ప్రభుత్వం అనేక రకాలుగా తెలియజేయడం జరిగింది. దానికి సంబంధించినటువంటి status report మా సౌకర్యార్థం, ప్రజల సౌకర్యార్థం ఈ సభకు కూడా ఇస్తారా, ఇచ్చే ఆలోచన ఉన్నదా.

మెట్రోరైలు పనులు ఆలస్యం కావడానికి కారణాలేమిటి? అలాగే అసెంబ్లీ ముందు నుండి వెళుతున్న మెట్రోరైలు ప్రాజెక్టు అలైన్‌మెంట్ మార్పు వివరాలు తెలపండి. మెట్రోరైలు ప్రాజెక్టుమీద కేంద్ర ప్రభుత్వం యొక్క అజమాయిషీ ఎంతవరకు ఉంది. ఎందుకంటే నాకున్న సమాచారం ప్రకారం ఈ మెట్రోరైలు ప్రాజెక్టు పనుల అజమాయిషి మొత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకొని మానిటర్ చేస్తుందనే వార్తలున్నాయి. ఈ నాలుగు అంశాలకు మీద్వారా గౌరవ మంత్రి వర్యులు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, Concession Agreementలో లేనప్పటికీ, రాయితీగా నిర్మాణ సౌలభ్యం కొరకు ఈ ప్రాజెక్టును ఆరు భాగాలుగా విభజించారు. మొదటి భాగం నాగోల్ నుండి మెట్టుగూడ వరకు దీనిని ఈ సంవత్సరం ఉగాదికి ప్రారంభించాలని ప్రణాళిక వేశారు. కానీ, ఆ తరువాత జరిగిన కొన్ని పరిణామాలు మరియు అధ్యయనాలు నాగోల్ నుండి మెట్టుగూడ వరకు 8కిలోమీటర్లుగా ప్రారంభిస్తే, దానితో ప్రయాణికులకు అంతగా ఉపయోగం ఉండదని తేల్చడం జరిగింది. పైగా గత రెండు సంవత్సరాలుగా భారతీయ రైల్వే వారు Train detention వంటి చెల్లింపులు చెల్లించాలని ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈమధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర రైల్వే మంత్రి గారితో సంప్రదించి అటువంటి ఫీజుల చెల్లింపులు చెల్లించడానికి అవసరం లేదని ఒప్పించడం జరిగింది. దాని తరువాత నాగోల్-మెట్టుగూడ మెట్రోరైలు ప్రాజెక్టును సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు పొడగించిన తరువాతనే ప్రారంభించాలని ఎల్ అండ్ టి వారు ప్రణాళిక వేసుకుంటున్నారు.

ఏదేమైనప్పటికీ, దీనిలో ఆటంకాలు గానీ, ఆలస్యం గానీ జరగడం లేదు. 2017వరకు ఏదెతై ఒప్పంద సమయం ఉందో, ఆ ఒప్పంద సమయం కల్లా, అనుకున్న సమయానికి ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోకెల్లా అత్యంత స్పీడ్‌గా జరుగుతున్నటువంటి ఏకైక ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రోరెల్లు ప్రాజెక్టు. ఈ మెట్రోరెల్లు పనులు ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక Special Task Forceను కూడా వేశాము. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు దానిని పరిశీలిస్తుంది. ఎక్కడా కూడా ఆలస్యం జరగడం లేదు. తప్పకుండా అనుకున్న సమయానికి 2017లో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి హైదరాబాద్ ప్రజలకి అందించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకి మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధక్షా, ఒకవేళ మీరు దానిమీద చర్చకు అనుమతిస్తే సుధీర్ఘంగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తాము, short notice ఇవ్వడానికైనా సిద్ధం. నాకు రెండు విషయాల్లో క్లారిటీ రాలేదు. ఒకటి ల్యాండ్ లావాదేవీల్లో ఒక ప్రైవేటు బిల్డర్‌తో వచ్చినటువంటి ఆరోపణల మీద క్లారిటీ రాలేదు. శాసనసభలో సుధీర్ఘ వివరణ ఇచ్చారు. ఇక్కడ కూడా ఆ రూపకంగా ఇస్తారా, లేకపోతే మీదగ్గర ఏమైనా సమాచారం ఉందా. ఆరోపణలో అర్థం లేదని కొట్టేశారు. అర్థం లేకపోతే ఎందుకు అర్థం లేదు?

అలాగే రెండవది ఆలస్యానికి కారణం ఏమిటి? ఎందుకంటే, ట్రాఫిక్ విపరీతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ లీగల్‌గా ఎంతవరకు కరెక్ట్. ఈ ప్రాజెక్టు మొత్తం కేంద్ర ప్రభుత్వం అజమాయిషీలో ఉందా, లేదా నామ్‌కేవాస్తే మానిటరింగా అనేది గౌరవ మంత్రి వర్యులు స్పష్టంగా సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, స్టేటస్ రిపోర్టు గౌరవ సభ్యులకు అందజేయమంటే అందజేస్తాను. ప్రతి అంశం మీద ప్రతి నిమిషానికి ఏ రోజుకి, ఏం జరుగుతుందనే అంశాలు మా దగ్గర స్టేటస్ రిపోర్టు ఉంది. చదవమంటే చదువుతాను. కానీ, ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి గౌరవ సభ్యుడికి రిపోర్టు అందజేస్తానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

## పంట రుణాల రీ-షెడ్యూల్

*ప్రశ్న నెం.431(47) సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎస్. ప్రభాకర్ రావు,టి.సంతోష్ కుమార్ : గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ఈ-పహానీలు లేనందున రైతుల పంట ఋణాలను రీ.షెడ్యూల్డు చేయలేదన్న విషయం ఫలితంగా రాష్ట్రంలోని రైతులు తమ అర్హతను కోల్పోతున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

(ఆ) చేతితో రాసిన పహానీలు వున్న రైతుల ఋణాలను రీ-షెడ్యూలు చేసి, వారికి అదనపు ఋణాలను మంజూరు చేసే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి; అర్హులైన రైతులందరికి ఈ-పహానీలు జారీ చేయడం కోసం తీసుకుంటున్న చర్య లేమిటి?

గౌరవ వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమలు, పాడి పరిశ్రమాభివృద్ధి, విత్తన కార్పొరేషన్ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారు) : (అ) లేదండి.

పంట ఋణాల రీ-షెడ్యూలు కోసం ఈ-పహానీలు లేదా చేతితో రాసిన పహానీలు అవసరం లేదు.

(ఆ) అవునండి.

ఆదిలాబాదు, మెదక్, రంగారెడ్డి జిల్లాలలోని రైతుల రుణాల రీ-షెడ్యూలును అనుమతించి, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారికి అదనపు ఋణాలను మంజూరు చేయవలసిందిగా ఎస్ఎల్‌బిసి 23-08-2014 తేదీ గల తమ లేఖలో అన్ని బ్యాంకుల కంట్రోలింగ్ అధికార వర్గాలను, ఎల్‌డిఎంలకు ఆదేశించింది.

(ఇ) 26-02-2015 తేదీ నాటికి రీ-షెడ్యూలు చేసిన ఖాతాలు, ఋణాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా | ఖాతాల సంఖ్య | మొత్తం (కోట్లలో) |
|---|---|---|---|
| 1. | ఆదిలాబాదు | 580 | 2.92 |
| 2. | మెదక్ | 31067 | 197.23 |
| 3. | రంగారెడ్డి | 14442 | 58.45 |
| | మొత్తం | 46089 | 258.60 |

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గతంలో చెప్పినట్లుగా, జవాబు పత్రాలు సభ్యులకు అందజేయడం జరిగిందని గౌరవ మంత్రి వర్యులు చెప్పారు. నా దగ్గరైతే కాగితాలు కనిపించడం లేదు. దయచేసి మంత్రులు రిప్లై ఇచ్చేటప్పుడు ఆ పర్టికులర్ ప్రశ్న వేసినటువంటి సభ్యుడి

సౌకర్యార్థం కనీసం సర్క్యులేషన్ జరగాలి. గత సభలో జరిగింది. అది ఎప్పుడూ కూడా ఆనవాయితీ. వారిచ్చిన సమాధానంలో గౌరవ సభ్యుడికి ఈ ఫిగర్స్ అందజేశామని చెప్పారు. నా దగ్గర మాత్రం ఎలాంటి ఫిగర్స్ లేవు, స్టేట్‌మెంట్ లేదు. గతంలో కూడా ఇలానే జరిగింది. దయచేసి, మీ శాఖా కార్యదర్శులకు సమాచారం సరైన సమయంలో అందజేయమనండి. గౌరవ మంత్రి వర్యులు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. వారి దగ్గర నుండి ఇంత పాక్షికంగా సమాధానం వస్తుందని ఊహించలేదు. సమాధాన పత్రాలు ఇప్పుడు ఇస్తున్నారు. ఇప్పుడు ఇది చదువుకోవాలా (సమాధాన పత్రాలు చూపిస్తూ), ఇక్కడ మాట్లాడాలా. పంట ఋణాల మాఫీ క్రింద రూ.4,250కోట్లు రైతుల ఖాతాలో వేశారు.

10.40 ఉ. అధ్యక్షా, నేను తల్లాడలో బ్యాంకుకి పోవడం జరిగింది. ఎమ్మార్వో కార్యాలయానికి కూడా వెళ్లడం జరిగింది. అలాగే MDO కార్యాలయానికి వెళ్లాను. సత్తుపల్లి కార్యాలయానికి కూడా వెళ్లాను. ground reality ఏమిటంటే ఇది ఋణ మాఫీ పథకం కాదు, ఋణ వడ్డీ మాఫీ పథకం అధ్యక్షా. లక్షరూపాయల ఋణంలో వాళ్లిచ్చే ఇరవైఐదు వేలు వడ్డీకి కూడా సరిపోలేదు. మేమనేది పంట re-schedule గురించి. E-forms, పహాణీలలో MRO, తల్లాడ, official గా admit చేసారు. ఈ పహాణి ల లింకు వలన ఇది ఆలస్యమయినటువంటి మాట వాస్తవం. ఈ రోజు మీరిచ్చిన లెక్కల ప్రకారం 34 లక్షల మంది రైతుల ఋణ ఖాతాలలో రూ. 4250 కోట్లు జమ చేసారు. కాని కొత్తగా ఋణం తీసుకున్న వారికి మాత్రమే రెండవ విడత ఋణ మాఫీ పథకం వర్తిస్తుంది. అది guideline. మరి ఋణం తీసుకోని, అంటే re-schedule కాని ఏడు లక్షల మంది రైతుల యొక్క భవిష్యత్తు ఏమిటి? మంత్రిగారు మంత్రిగా కాకుండా, shadow teamగా వస్తే, నేను prove చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను. ఆర్భాటం లేకుండా రండి. లంచాలు ఎలా జరుగుతున్నాయో తెలుస్తుంది. VRO దగ్గర నుంచి, రెవిన్యూ సెక్రటరీ దగ్గరనుంచి మండల స్థాయి వరకు తిప్పి, తిప్పి ఇ.పహాని కొరకు మూడు వేలు, నాలుగు వేలు వారిని నానా ఇబ్బందులు పెట్టి, రికార్డులు తారుమారు చేసి, మాన్యువల్ యాక్సెప్ట్ చేయకుండా, మేము రిప్రజెంట్ చేసిన మీదట, ఖమ్మం కలెక్టరు గారు మాన్యువల్ యాక్సెప్ట్ చెయ్యమని ఆదేశాలు ఇచ్చారు. అయినా రైతుల వివరాలు కూడా ఉన్నాయి అధ్యక్షా. కల్లూరు మండంలం. నేను నిన్న ఖమ్మంలో ఉన్నప్పుడు, రైతులు వచ్చి నాకు రిప్రజెంట్ చేసారు. తల్లాడ కల్లూరు మండలం రైతులు. ఇదొక example మాత్రమే అధ్యక్షా. వారి వివరాలు చదవాలంటే సభ సమయం సరిపోదు. నేను మంత్రిగారికి అందచేస్తాను. ఋణ మాఫీకి eligibility ఉండి, కొన్ని technicalities వలన, అంటే సిబ్బంది లేరు, మీకు మండల ఆఫీసుల్లో కంప్యూటర్లు పనిచెయ్యవు. లోడ్ ఎక్కువ. సిబ్బంది లేరు. రైతు ఋణ మాఫీకి రూ. 17,000 కోట్లు ఇచ్చారు. పథకం బ్రహ్మాండంగా వుంది. సంతోషం. We welcome it.

గతంలో UPA ప్రభుత్వం కూడా చేసింది కాని, అమలులో ఈ లోపాలని మీరు ఎందుకు సరిదిద్దడం లేదు? కౌలు రైతుల సమస్యలు కూడా చెప్పారు. కొంత సమాచారం వచ్చింది. వాస్తవానికి SBH గాని, నాగార్జున గ్రామీణ బ్యాంకు, మీరు తీసుకున్న స్కీం బడ్జెట్‌లో పెట్టారు. రెండవ దఫా ఋణాల re-schedule కాకపోతే వారి బతుకులు ఏమిటి? చనిపోయినటువంటి రైతు, వారి యొక్క Legal heirని తీసుకునే క్రమంలో, వారికి సరి అయిన knowledge లేక, మీ శాఖ, అక్కడున్న JD లు, కింది స్థాయి అధికారులు సమాచారం ఇవ్వక, ఇంత మంచి Scheme అధ్యక్షా, చేసుకోలేని పరిస్థితి ఉంది. ఏడు లక్షల మందికి ఈ వేళ ఋణాలు re-schedule అయ్యే పరిస్థితి లేదు. మీరు నాతో రండి. I am putting on record. MRO, Tallada, తో నేను మాట్లాడినప్పుడు, ఈ పహానీలు డిలే అవుతున్న మాట వాస్తవమే అని MDO చెప్పాడు. MRO చెప్పాడు, కలెక్టరు కూడా అదే మాట చెప్పాడు. గౌరవ మంత్రిగారంటే మాకు గౌరవమే. కాని చట్టసభలో official గా చెబుతూ, ఏమీ లేదంటే మేము question ఎందుకు వేసాము అధ్యక్షా? ఆకస్మిక తనిఖీలు చెయ్యండి. మీకు నేను లంచాలు తీసికున్నవారిని, రైతులను ఇబ్బందులు పెట్టిన వారిని పట్టిస్తా, కంప్యూటర్ వ్యవస్థలో ఉన్న ఇబ్బందులు కూడా కళ్లారా చూపిస్తా అధ్యక్షా. ఇది చాలా important. మీ ద్వారా సమాధానం వస్తే, ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. మీ చిత్తశుద్ధిని నేను శంకించడం లేదు. కాని అమలులో చాలా ఇబ్బందులున్నాయి. ఆదుకోండి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, సుధాకరరెడ్డిగారు అన్నలాంటి వారు. అయితే వారు అడుగుతున్నదేమో renewals గురించి, ప్రశ్న అడిగిందేమో re-schedule గురించి. రెండూ వేరువేరు అంశాలు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే, గవర్నమెంటు నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత, ఆ నోటిఫికేషన్ ఆధారంగా, RBI instructions ఎలా ఉన్నాయంటే, ఎక్కడైతే

re-schedule జరిగిందో, అక్కడ direct గా రైతు వెళ్లి, Bankని approach అయితే, ఎవరి అనుమతి లేకుండా, దరఖాస్తు పెట్టుకున్నటువంటి ప్రతి రైతుకు loan re-schedule చెయ్యడానికి అవకాశం కల్పించబడుతుంది. వారు అడిగిన ప్రశ్న re-schedule. నేను పాక్షికంగా సమాధానం చెప్పలేదు. సమాధానం పూర్తిగా చెప్పడం జరిగింది. వారు అడుగుతున్నది renewals గురించి. Loan waiver అయినటువంటి రైతులకి renewal అడుగుతున్నారు. Re-schedule అంటే... ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగిన ప్రాంతాలలో రైతులకు ఇచ్చే దానిని re-schedule అంటాం. మీరు అడిగిన ప్రశ్న అది. దానికి supplement వేరే అడుగుతున్నారు.

నోటిఫికేషన్ వచ్చిన తరువాత, దరఖాస్తుదారులు direct గా వెళ్లి, బ్యాంకులో re-schedule సౌకర్యం పొందవచ్చు. ఇందులో ఎటువంటి అనుమానం అక్కరలేదు. Re-schedule జరిగిన మూడు జిల్లాలు ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డిలో **46,000** మందికి ఇచ్చాము. వారి ఋణాలు renewal చేసాం. ఇంకా ఎవరన్నా దరఖాస్తు పెట్టుకోక పోయినట్లయితే, బ్యాంకు మేనేజర్‌కి ఇప్పుడైనా పెట్టుకోవచ్చు. అన్ని బ్యాంకులకు SLBC, RBI ఆదేశాలు ఉన్నాయి. ఏ రైతు దరఖాస్తు పెట్టుకున్న లోన్ reschedule చేసి, తిరిగి ఋణాలు ఇవ్వాలి. ఆ ఋణాన్ని మూడు వాయిదాలకు మార్చాలి. వారు అంటున్నారు. మా హయాంలో లోన్‌మాఫీ చేసామని. చేసారు అధ్యక్షా. చేసారు. కాని మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు ఆ నాడు మీరిచ్చినటువంటి ఋణ మాఫీ ఆ నాడు గౌరవ రాజశేఖర రెడ్డి గారు రూ.**3318** కోట్లు మాత్రమే. కాని మేము అధికారంలోకి వచ్చిన తరువాత రూ.**17,000** కోట్లు ఋణ మాఫీ చేసాము అధ్యక్షా. ఈ సందర్భంలో వారు అడిగిన దానికి, ఈ ప్రశ్నకి సంబంధం లేదు. అయినా పెద్దలు అడిగారు కాబట్టి, వారు renewals విషయం అడిగారు. నిన్నటి వరకు, అంటే **4.3.2015** వరకు **36,05,236** మంది రైతులలో **31,99, 230** మందికి రూ.**16,601** కోట్ల అప్పులు renewal చేసాము. ఇంకా ఆ ప్రయత్నాలు చేస్తున్నాం. SLBC మీటింగులు పెడుతూ, తగు సూచనలు చేస్తున్నాం. జిల్లాల వారీగా review చేస్తున్నాము. ఇంకా ఎక్కడైనా, ఒక మూలకు ఒక చిన్న బ్యాంకు implement చెయ్యకపోతే, ఆ సమాచారం మాకు ఇవ్వండి. తప్పనిసరిగా రాష్ట్ర స్థాయి నుంచి వారికి ఆదేశాలు ఇస్తాం. మిగిలిపోయిన రైతులు ఎవరైనా ఉన్నట్లయితే వారికి కూడా ఋణాలు renew చేయిస్తాం. అందులో ఎలాంటి ఇబ్బంది లేదు. మేము రైతు కుటుంబం నుంచి వచ్చాం. రైతు బాధలు తెలుసు. రైతు కష్టాలు తెలుసు. అంతే కాకుండా, ఋణ విముక్తి కొరకు మేమయితే ¼ కట్టాం, మరి ఈ సంవత్సరం మరొక ¼ కడుతున్నాం. తహసీల్దారు సంతకంతో ఋణ మాఫీ పత్రాన్ని ప్రతి రైతుకి అందచేస్తున్నాము.

ప్రభుత్వం మీ ఖాతాలో ఇంత జమ చేసింది, మిగిలిన డబ్బుని వడ్డీతో సహా బ్యాంకుకి ప్రభుత్వమే చెల్లిస్తుందని ఈ పత్రాన్ని already అందచేసాము. ఈ పత్రం ఇప్పటికి కూడా జిల్లాల వారీగా చూసినట్లయితే ఆదిలాబాద్‌లో నూటికి నూరు శాతం అయింది, కరీంనగర్, ఖమ్మంలో కూడా పూర్తయింది. మెదక్‌లో **81** శాతం, మహబూబ్ నగర్‌లో కాలేదు, నల్గొండ **89%**, నిజామాబాద్ **100%**, రంగారెడ్డి **31%**, వరంగల్ **40%**. ఇంకా ఇరవై నాలుగు లక్షల మందికి ఈ ఋణ మాఫీ పత్రం అందచేయవలసి ఉంది. త్వరలోనే అది పూర్తి చేస్తాం. దాని వల్ల రైతుకు స్వేచ్ఛ వస్తుంది. మిగతా ఋణం ప్రభుత్వమే వడ్డీతో సహా బ్యాంకుకి చెల్లిస్తుందని ఆ పత్రంలో రాసాం అధ్యక్షా. తప్పనిసరిగా ఋణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అయినప్పటికి కూడా, ఇంత పెద్ద వ్యవస్థలో ఏదో ఒక మూలన ఉన్న బ్యాంకు ఒకరిద్దరు రైతులని ఇబ్బంది పెట్టే పరిస్థితి వస్తే, మా దృష్టికి కూడా కొన్ని వచ్చాయి, తక్షణమే JD గారితోనో, కలెక్టరు గారితోనో మాట్లాడి, బ్యాంకుకు పంపించి, rectify చేయడం జరిగింది. అటువంటి విషయం ఉంటే, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పకుండా పరిష్కరిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

**శ్రీ డి. శ్రీనివాస్ (శాసనసభ నియోజకవర్గం) :** అధ్యక్షా, దయచేసి మీ ఋణమాఫీ, మా ఋణమాఫీ అని పోల్చకండి. యావత్ దేశం మొత్తం మీద ఋణ మాఫీ చేసాము. ఎంత ఉంటే అంత చేసాము. Installments లో చెయ్యలేదు. At one stretch చేసాము. దేశం మొత్తం మీద ఎనభై లక్షల కోట్లకి పైగా ఋణ మాఫీ చేసాము. కనుక మీరు చేసారు సంతోషం. Let them be happy. ఎప్పుడు ఎంత ఋణం ఉంటుందో, అంత మాఫీ చేసాం. ఒక లక్ష రూపాయలు అంటూ లిమిట్ పెట్టలే. కనుక మీ లెవెల్‌లో మీరు చేస్తున్నారు. సంతోషం. చెయ్యండి. దాని గురించి చెప్పుకోండి గాని, ఊరికే అనవసరమైన comparison correct కాదు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, వారు ప్రస్తావన తేకుంటే, నేను అనేవాణ్ణి కాను. అయితే గౌరవ LOP గారు చెప్పినట్లు మీరు చేసారు. Only over dues వరకు చేసారు. ఎవరెతై కట్టుకుంటూ పోతున్నారో వారికి ఇవ్వలేదు. కాని మా ప్రభుత్వం అందరికి ఇచ్చాం. పాత, కొత్త భేదం లేకుండా అందరికి మాఫీ చేసాం అధ్యక్షా.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: అధ్యక్షా, మా Prestige and Privilege కి సంబంధించనటువంటి అంశం. వారు సమాధానంలో పంట ఋణాల re-schedule అని చెప్పారు. అయ్యా ఎవరైనా భోజనం పెట్టమని అడుగుతారే కాని, ఉప్పెయ్యి, పప్పెయ్యి , కూరెయ్యి, ఇలా మెనూ ఎవరూ అడుగరు. వారు వ్యవసాయ శాఖ మంత్రి. ఇక్కడ రెండో దాంట్లో అదనపు ఋణాలు మంజూరు. మీరు ఏ ఫామ్‌లో ప్రశ్న అడగాలో మాకు కొద్దిగా training ఇస్తే, రాబోయే రోజులలో వారి దగ్గరే coaching తీసుకుంటాను. నేను ఈ సభలో చెప్పేది రైతులకి ఇబ్బందులు ఉన్నయి అని. ఇపహానీ ముచ్చటే చెప్పలేదు. గౌరవ మంత్రిగారు నా వెంట వస్తే నేను prove చెయ్యడానికి సిద్దం అని చెబుతున్నాను. దానికి సమాధానం చెప్పలేదు. తల్లాడ, సత్తుపల్లి ఏరియాలో, ఒక్క నిముషం అధ్యక్షా, మీరు అన్నీ మాట్లాడారు. నేను విన్నా. మీరు నేనేదో అడగరాని question అడిగినట్లు , ఇదేదో నాకు knowledge లేక అడిగినట్లు, I am objecting అధ్యక్షా. మేము గతంలో UPA చేసింది చెబుతుంటే వినే ఓపిక లేదు మీకు. 60 సంవత్సరాల దరిద్రం కడిగేస్తున్నాము అనే common dialogue మీ mindలో ఉంది. UPA ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేంతవరకు అనేక మంచి కార్యక్రమాలు చేసింది. బరాబర్ కాంగ్రెస్ పార్టీ చేసిందని చెబుతున్నాను. మా LOP గారు కూడా చెప్పారు. వివరాల్లోకి పోకుండా, ఇప్పుడున్న పరిస్థితి చెప్పండని. ఇబ్బందులు ఉన్నాయి, రైతాంగం ఉన్న పరిస్థితి మా దృష్టికి వచ్చింది సరే ఇ.ఫామ్ లోనో లేక మీరు అనుకున్న ఫామ్‌లోనో మీ అధికారులు రాసిచ్చే ఫామ్‌లోనో మేము ఉండకపోవచ్చు. The spirit of question must be understood. ఒక రైతుగా నేను ఆ ప్రాంతంలో తిరిగినప్పుడు, ఈ పథకాల వ్యవహారం రీ షెడ్యూలా? రీ ఎసెస్‌మెంటా? whatever it may be. కాని మీరు దయచేసి ఇప్పుడు జరుగుతున్నది చెప్పండి. All Party Meeting కి మమ్మల్ని పిలవండి. మేము ఇస్తాం మీకు inputs. ఒక వెప్పు మీతో కలిసి ప్రయాణం చెస్తా, మీరిచే సూచనలు తీసుకుంటాం అనిచెబుతూ, అవమానకరంగా మాట్లాడకండి. నేను పద్ధతిగానే మాట్లాడాను. నేను తిరిగిన చోట్ల నా దృష్టికి వచ్చిన అంశం పైనే మాట్లాడాను. ఒకవేళ questionలో లేకపోయినా, మీరు మొత్తం Agriculture Departmentకి మంత్రిగారండి మీరు. సమాచారం ఆ రకంగా ఇవ్వాలి. రైతుకి మేలు చెయ్యమని చెబుతున్నాం తప్పితే, మా గొప్పలు, మీ గొప్పలు Certificate ల కొరకు కాదు. ఇప్పుడు జరుగుతున్న ground reality అది. అది చెప్పమని చెబుతుంటే, ఈ.పహానీలు మాన్యువల్ వ్యవహారం, ఓపెన్‌గా లంచాలు జరుగుతున్నాయి. దానికి రిప్లై లేదు. దయచేసి చెప్పండి.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, సీనియర్ సభ్యులు వారు కూడా. అడిగిన ప్రశ్న Re-schedule అధ్యక్షా. Re-Schedule దేనిని అంటారు అధ్యక్షా? కరువుకాటకాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల, అప్పులను వాయిదా వేసినప్పుడు దానిని Re-schedule అంటారు. మీరు అడిగిన ప్రశ్న అది. నేను పాక్షికంగా సమాధానం చెప్పలేదు. పూర్తి సమాధానమే చెప్పాను. మీరు అడుగుతున్నది renewals గురించి. అప్పు మాఫీ కొరకు చేసే renewals. ఇక్కడ renewals కు re-schedule కి తేడా ఉంది. కాబట్టి renewals విషయంలో పెద్దలకు ఎక్కడైనా, ఏ జిల్లాలోనైనా, వారి జిల్లాలోనైనా renewal చేయడంలో ఏ Bank గాని, లేక అధికారులు ఇబ్బంది పెడితే, ఆ ప్రస్తావన మా దృష్టికి తీసుకురమ్మని ఇదివరకు కూడా చెప్పాను. మరల చెబుతున్నాను. ఖమ్మం జిల్లా గాని, ఏ జిల్లా అయినా సరే, తప్పనిసరిగా వాటికి ప్రభుత్వం స్పందిస్తుంది. పరిష్కారం చేస్తుంది.

మిస్టర్ ఛైర్మెన్: ప్రశ్న నెం. 494 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రంలో అంధుల పాఠశాలలు

*ప్రశ్న నెం.450 (49): శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : గౌరవనీయ లైన మహిళా, శిశు సంక్షేమ, వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో దృష్టిలోపం గల విద్యార్థుల కోసం ఉన్న పాఠశా లల వివరాలు ఏమిటి, సదరు పాఠశాలల నుండి 10వ తరగతి పూర్తి చేస్తున్న విదాయర్థుల సంఖ్య ఎంత ;

(ఆ) రాష్ట్రంలో వీరి కోసం లభ్యంగా ఉన్న జూనియర్ కళాశాలల సంఖ్య ఎంత;

(ఇ) 2015-16, ఈ విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాలగా కరీంనగర్‌లోని అంధ పాఠశాల స్థాయిని పెంచేందుకు ఏదేని ప్రతిపాదన వుందా;

(ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ, వికలాంగుల - సీనియర్ సిటిజన్స్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: (అ) తెలంగాణ రాష్ట్రంలో దృష్టిలోపం గల విద్యార్థుల కోసం రెండు ప్రభుత్వ నివాసిక పాఠశాలలు ఈ క్రింది ప్రదేశాలలో నిర్వహించబడుతున్నాయి.

కరీంనగర్ జిల్లా, మల్కాపూర్ పోస్ట్, రేకుర్తి గ్రామం, విజయపురి కాలనీలో దృష్టిలోపం గల విద్యార్థుల కోసం ప్రభుత్వ నివాసిక పాఠశాల.

మహబూబ్‌నగర్ జిల్లా, పిల్లల మర్రి రోడ్డులో దృష్టిలోపం గల విద్యార్థుల కోసం ప్రభుత్వ నివాసిక పాఠశాల.

10వ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థుల సంఖ్య వివరాలు.

కరీంనగర్‌లోని దృష్టిలోపం గల విద్యార్థుల కోసం ప్రభుత్వ నివాసిక పాఠశాల నుండి 2015, మార్చిలో నిర్వహించబడుతున్న 10వ తరగతి పరీక్షల కోసం 14 మంది విద్యార్థులు హాజరవుతారు.

మహబూబ్‌నగర్‌లోని దృష్టిలోపం గల విద్యార్థుల కోసం ప్రభుత్వ నివాసిక పాఠశాల నుండి 2015, మార్చిలో నిర్వహించబడుతున్న 10వ తరగతి పరీక్షల కోసం 7 మంది విద్యార్థులు హాజరవుతారు.

(ఆ) మహబూబ్‌నగర్‌లో దృష్టిలోపం గల విద్యార్థుల కోసం ఒక జూనియర్ కళాశాల నిర్వహించబడుతున్నది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి: అధ్యక్షా, మా మంత్రిగారు చాలా అనుభవం కలిగినటువంటి వారు. ఎందుకంటే ప్రత్యేకంగా inclusive education అధ్యక్షా. దృష్టిలోపం ఉన్నటువంటి విద్యార్థులను గుర్తించి, వారికి తగు రీతిగా, వారి సంక్షేమం కొరకు పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాలల నిర్వహణలో మీ శాఖ తరపున రెండు పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. ఒకటి కరీంనగర్, రెండు మహబూబ్ నగర్‌లో. ఇంకా ప్రైవేట్ యాజమాన్యంలో కూడా పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. విద్యాశాఖ పరంగా కూడా పాఠశాలలు నిర్వహించబడతాయి అధ్యక్షా. హైదరాబాద్‌లోని దారుల్‌షిఫాలో ఒక పాఠశాల, అదే విధంగా మలక్‌పేటలో బాలికల కొరకు ఒక పాఠశాల, ఇవే కాకుండా ప్రైవేట్ ద్వారా కూడా పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. నల్గొండ పట్టణంలో మనం నిర్వహించనటువంటి రీతిగా, మన పాఠశాలల్లో కేవలం పదుల సంఖ్యలో ఉన్న విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయసహకారాలతోటి నిర్వహించే ఆ పాఠశాలలో దృష్టిలోపం ఉన్న వందమంది విద్యార్థులు అక్కడ చదువుకుంటున్నారు. మా నియోజకవర్గం మంచిర్యాలలో కూడా NGOల ద్వారా ఒక పాఠశాల నిర్వహించబడుతున్నది. కాబట్టి inclusive education ద్వారా మన కేంద్ర ప్రభుత్వం యొక్క Centrally Sponsored Schemes ద్వారా ప్రతి మండలంలో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి, వారికి విద్యాబోధన సాగించడానికి, ప్రతి మండలానికి ఇద్దరు, ముగ్గురు MRP లను అంటే Mandal Resource Persons ని ఏర్పాటు చేస్తున్నాము అధ్యక్షా.

11.00 ఉ.

మండల రిసోర్స్ పర్సన్స్‌ని ఏర్పాటు చేస్తున్నాం, వాళ్లు కూడా బోధన చేస్తారు. ఏ తరగతిలో ఎవవరిని చేర్చాలో ఆ తరగతిలో చేరుస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఐదున్నర ఎకరాల క్యాంపస్‌తో బ్రహ్మాండంగా ఒక కళాశాల నిర్వహించబడుతోంది. పదో తరగతి పాసైన దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు సంబంధించి ఇక్కడ ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరాం. మహబూబ్‌నగర్‌లో సరైన వసతి లేకపోవడం వల్ల ఆరోజు అది గుంటూరు జిల్లా, బాపట్లకి తీసుకెళ్లారు. రాష్ట్ర విభజన జరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేకంగా ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్ ప్రాంతాలలో ఉండే అంధ విద్యార్థులకు ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అక్కడ టీచర్స్ ఉన్నారు, విద్యార్థుల సంఖ్య ఉంది, అకామడేషన్ ఉంది. మహబూబ్‌నగర్‌లో వసతి లేదు కానీ కరీంనగర్‌లో మంచి అకామడేషన్ ఉంది. పదో తరగతి పాసైన అంధ విద్యార్థుల సౌకర్యార్థం కరీంనగర్‌లో ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరితే, లేదని అన్నారు మంత్రిగారు. మంత్రిగారు కరుణించాలి. వాళ్లు అంధులు, వారికి చదువుకునే అవకాశం లేదు, మీకు తెలుసు, అంధ విద్యార్థులకు బ్రెయిలీ లిపిలో బోధన సాగుతుంది. పదో తరగతి పాసైన అంధ

విద్యార్థులకు కరీంనగర్‌లో ప్రత్యేకమైన జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనని పరిశీలన చేసే అవకాశం ఉందా లేదా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, చాలా గ్రామాలలో ఈ అంధులతోబాటు మేనరికపు పెళ్లిళ్లు, ఇతరత్రా కారణాల వల్ల వచ్చిన అంగవైకల్యంతో చాలా మంది పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పిల్లల విషయంలో ఏమీ తోచక తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారు. నేను నిన్న నిజామాబాదు జిల్లాలోని సిరికొండ ప్రాంతంలో పర్యటించినపుడు - ఒక తల్లికి ఇద్దరు పిల్లలు అంగవైకల్యంతో ఉన్న విషయాన్ని గమనించాను, అది చూసి అందరూ కన్నీరు పెట్టుకున్నారు. ఇటువంటి పిల్లల కోసం సికింద్రాబాదులో ఉపకార్-స్పీకార్ అనే ఒక ప్రైవేటు సంస్థ నిర్వహించబడుతోంది. మాటలు రాని వాళ్లకోసం స్పీచ్ థెరపీ ఇవ్వడం, ఇతర అంగవైకల్యం గల వారికి తోడ్పాటు అందించడం వంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఆ పిల్లలకి అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. అంధులు, అంగవైకల్యం ఎక్కువగా ఉన్న నిజామాబాదు జిల్లాలో ఉపకార్-స్పీకార్ లాంటి సంస్థ ఒక దానిని ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నేను పిటిషన్స్ కమిటీవారి పర్యటనలో వెళ్లినపుడు, టిటిడి వాళ్లు కూడా అటువంటి స్కూల్స్ రన్ చేస్తున్న విషయాన్ని గమనించాను. అటువంటివి శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పరంగా నిజామాబాదులో ఏర్పాటు చేస్తారా? దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్ (పట్టభద్రుల నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, నేను చాలా పాఠశాలలు తిరిగాను. గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు చెప్పింది నిజమే. ఈ అంశం ఏ మంత్రిత్వ శాఖకు చెందుతుందన్నది కాదు. ఆ పాఠశాలలకి సొంత భవనాలు లేవు. కూలిపోయే దశలో ఉన్నాయి, మురికికూపాల్లా ఉన్నాయి. నాగరిక సమాజం సిగ్గుతో తలవంచుకోవాలి. Constituency Development Programme క్రింద ఆ బిల్డింగులకు డబ్బులు సమకూర్చడానికి రికమెండ్ చేద్దామని స్టడీ చేస్తే అది ప్రైవేటు బిల్డింగు, సమకూర్చలేమన్నారు. మీకు ఆశ్చర్యం వేస్తుంది, రోడ్డు ప్రక్కనే ఉంది ఒక స్కూలు . దృష్టి లోపం ఉన్న, visually challenged పిల్లలకి మెయిన్ రోడ్డు ప్రక్కనే స్కూలు పెడతారా? అది కూడా ఒక ప్రైవేటు బిల్డింగులో. కూలిపోయే పరిస్థితి ఉంది, వర్షాకాలం వస్తే పూర్తిగా లీకవుతుంది. అఖరికి టాయిలెట్స్ కూడా ఉండవు. మహబూబ్‌నగర్ జిల్లాలో పాఠశాలలకి నేను నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేశాను. టాయిలెట్స్ కూడా కట్టించలేమా? మన నాగరికత ఎక్కడికి పోతోంది? దృష్టి లోపం ఉన్న వారికే కాదు వికలాంగులకు సంబంధించిన అన్ని రకాల పాఠశాలలు, కళాశాలలు ఇదే పరిస్థితుల్లో ఉన్నాయి. అఖరికి visually challenged girlsకి కూడా కనీసం సెక్యూరిటీ ఉండదు. చాలా హృదయ విదారకమైన అంశం. అది వాళ్ల ఆత్మాభిమానానికి, హక్కులకు సంబంధించిన విషయం. దయ, కరుణా కటాక్షాలు అవసరం లేదు, ఇది హక్కులకు సంబంధించిన విషయం. దీనిపై ఒక సభాసంఘాన్ని వేయాలి. ఇది ప్రాథమిక హక్కు, విద్యా హక్కు చట్టంలో కూడా ఉంది. ప్రభుత్వం భేషజాలకు పోనవసరం లేదు. రాజకీయంగా ఈ ప్రభుత్వ తప్పు కాదు, ఈ ప్రభుత్వం మొన్ననే వచ్చింది. అందరి సభ్యులతో ఒక సభాసంఘం వేయండి. ఈ పాఠశాలలు, కళాశాలలు తిరిగి వద్దాం, వాటి మీద నివేదిక ఇద్దాం, ఈ బడ్జెటులో తక్షణమే ప్రభుత్వం దానికి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తుందా? అని అడుగుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, ఇంతకు ముందు సుధాకర్ రెడ్డి గారు అడిగిన దానికి ఇది కొనసాగింపు. నల్గొండ జిల్లాలో ఒక అంధుల పాఠశాలని నిర్వహిస్తున్నారు, అక్కడ వంద మంది విద్యార్థులున్నారు. వాళ్లు చాలా కాలంగా ఒక డిమాండు చేస్తున్నారు. వాళ్లు అంటున్నదేమంటే- మేము నిర్వహిస్తున్నాం కానీ ఈ పాఠశాలని ప్రభుత్వానికి హ్యాండోవర్ చేయాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. కాబట్టి దాన్ని టేకోవర్ చేసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, ఇవి గత 40, 50 సంవత్సరాల క్రింద రూపొందించబడిన విధివిధానాల ప్రకారం నడుస్తున్నాయి. ఆ బూజు పట్టిన విధానాలను మార్చవలసిన అవసరం ఉంది. ఒకటి ప్రైవేటు ఆర్గనైజేషన్‌లో ఉంటే, ఇంకొకటి ఆర్ అండ్ బి ఆధీనంలో, మరొకటి యన్‌జీఓ నిర్వహణలో ఇలా అవసరం లేదు. ఫస్ట్ క్లాసు నుంచి పి.జి. వరకు మన ప్రభుత్వ పాఠశాలలే, కళాశాలలే ఉండాలి, ప్రతి జిల్లాకి ఒకటి ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తే అప్పుడు ఆ జిల్లాలో inclusive education ఇవ్వవచ్చు. మండలానికి ఒకరు చొప్పున ఏర్పాటు చేసిన ఐఆర్‌టి లకు గతంలో అందీ అందని జీతాలున్నాయి. ఇప్పుడు స్పెషల్ ఎడ్యుకేషన్ చేసిన టీచర్స్ రెడీగా ఉన్నారు, వాళ్లను

తీసుకుని జిల్లాకి ఒక పాఠశాల, కళాశాల ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇది ఎడ్యుకేషన్ వింగ్‌లోనే ఉండాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు, గౌడు గారు, సుధాకర్ రెడ్డిగారు మాట్లాడారు. వాళ్ల ప్రతిపాదనని తప్పకుండా పరిశీలిస్తాం. కరీంనగర్‌లో అకామొడేషన్‌కి అవకాశాలున్నాయి. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడానికి కరీంనగర్ అనువైన స్థలం కాబట్టి దాన్ని పరిశీలించి తప్పకుండా ప్రారంభించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నల్గొండకి సంబంధించి చెప్పారు, అది యన్‌జీఓ ఆర్గనైజేషన్. సెంట్రల్ గవర్నమెంటు ఎయిడ్‌తో దాన్ని నడుపుతున్నారు. మహబూబ్‌నగర్, కరీంనగర్‌లలో ఉన్నవి సొంత భవనాలే. అవి ప్రభుత్వ భవనాలే. అక్కడ కూడా సౌకర్యాలు లేకపోతే వెంటనే ఈ బడ్జెటులోనే గవర్నమెంటుకి సంబంధించిన ఈ రెండు స్కూల్స్‌కి టాయిలెట్స్, సెక్యూరిటీ పూర్తి స్థాయిలో కేటాయింపులు చేసి తగిన రీతిలో అభివృద్ధి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రవీందర్ గారు, గౌడు గారు ఇతర జిల్లాల గురించి అడిగారు, వాటిని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ కె. నాగేశ్వర్: ప్రభుత్వమున్నది collective responsibility. ఏ మంత్రిత్వ శాఖకి సంబంధించినది కాదు. మీరు సంబంధిత మంత్రితో మాట్లాడండి. ఈ పెద్దల సభలో ఉన్న సభ్యులతో ఒక కమిటీ వేయండి. ఇది విచారణ కమిటీ కాదు. మనం టేకప్ చేస్తే అవుతుంది. బ్రెయిలీ లిపిలో ఉన్న పాఠ్యపుస్తకాలు వారికి సరైన టైములో అందవు. మీరొక బ్రెయిలీ ప్రింటింగు ప్రెస్ పెట్టండి. నేను వెళ్లిపోయే ముందు నాదగ్గర సిడిపి క్రింద ఉన్న మిగతా రూ.20 లక్షలు, రూ.30లక్షలను మొత్తం ఇచ్చేస్తాను, మీరు పెట్టండి. అసలు సమస్య ఏమిటి సార్? అధ్యక్షా, ప్రభుత్వం కమిటీ వేయకపోతే మీరైనా ఇక్కడి సభ్యులతో వేయండి. ఒక అనధికార కమిటీ వేయండి. అందరమూ వెళ్లి చూసి వద్దాం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో. వాళ్లకి ప్రభుత్వం బిల్డింగులు కట్టించలేదా? వీళ్లే కాదు, అన్ని రకాల వికలాంగుల పరిస్థితి కూడా ఇదే. దయచేసి రొటీన్ ఆన్సర్‌గా కాకుండా let the Government take it in a serious manner. బడ్జెట్ సెషన్ కనుక మీరు ఇమ్మీడియేట్‌గా కమిటీ వేస్తే ఒక మూడు రోజులు పోయి వస్తారు. వచ్చిన తర్వాత ఈ బడ్జెటులోనే ప్రతిపాదనలు పెట్టడానికి అవకాశం ఉంటుంది అధ్యక్షా !

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, నేను అడిగిన సప్లిమెంటరీకి - అదొక యన్‌జీఓ ఆర్గనైజేషన్ అని చెప్పి వదలేశారు. వాళ్లు ఆ పాఠశాలని ప్రభుత్వానికి అప్పజెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. దాన్ని ప్రభుత్వం టేకోవర్ చేసే ఆలోచన ఏదైనా ఉందా? కనీసం పరిశీలిస్తామనైనా చెప్పండి.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్(పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): అధ్యక్షా, నల్గొండలో యన్‌జీఓని రన్ చేస్తున్న ఆర్గనైజర్స్ గతంలో చంద్రశేఖర్ రావు గారు లేబర్ మినిస్టర్‌గా ఉన్నపుడు వచ్చి రెప్రజెంట్ చేశారు. దాన్ని గవర్నమెంట్ టేకోవర్ చేయాలని కోరారు. నాగేశ్వర్ గారు చెప్పినట్లు గవర్నమెంటుకి ఇదొక పెద్ద సమస్య కాదు. చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి గవర్నమెంటు పాజిటివ్‌గా తీసుకుని ఒక సభాసంఘాన్ని వేయమనండి. ఇమ్మీడియేట్‌గా సజెషన్స్ వస్తాయి, వాటికి ప్రభుత్వం పాజిటివ్‌గా రెస్పాండ్ కావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే సభాసంఘాన్ని వేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, సభాసంఘాన్ని వేయడం ఎంత వరకు అవసరమో తెలియదు కానీ కరీంనగర్, నిజామాబాదు జిల్లాలే గాకుండా అన్ని జిల్లాలలో టేకప్ చేసి, ఫస్ట్ క్లాసు నుంచి పి.జి. వరకు ప్రభుత్వపరంగా ఒక ఇనిస్టిట్యూషన్‌ని ఏర్పాటు చేయాలి. ప్రైవేటులో ఉండే వాటిని టేకోవర్ చేస్తూ, ప్రతి జిల్లాలో ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా సలహా.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: సభ్యుల చిత్తశుద్ధిని శంకించడానికి అవకాశం లేదు. ఇది చాలా అవసరమైన సబ్జెక్టు. మీ ఆధ్వర్యంలో three member committee ని వేయండి. ఈ సమావేశాలు ముగియడానికి ముందే రిపోర్టును ఇవ్వమనండి. రిపోర్టుని పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ్యుల కోరిక మేరకు ప్రశ్న నెం. 516ని వాయిదా వేయడమైంది. క్వశ్చన్ అవర్ పూర్తయింది. గౌరవ సభ్యులు దిలీప్ కుమార్ గారు అడిగిన స్పెషల్ మెన్షన్ చేయడానికి అనుమతినిస్తున్నాను. దయచేసి మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా, మీద్వారా ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆయుష్ అన్‌ఎంప్లాయిడ్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు. మన దగ్గర గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి సంబంధించిన నేషనల్ హెల్త్ మిషన్ అనే ప్రోగ్రాము అమలు జరుగుతోంది. దాని క్రింద మనకి రకరకాల పోస్టులు, ఫండ్స్ వస్తున్నాయి, రకరకాల యాక్టివిటీస్ ఉన్నాయి. Unfortunately, ఈ మెడికల్ ఆఫీసర్స్ ఎవరినైతే రిక్రూట్ చేస్తున్నారో, వారిని పూర్తిగా రిక్రూట్ చేయలేదు. అందులో బడ్జెట్‌ని సంపూర్ణంగా వాడుకోలేదు. 2011-12లో వాడుకోలేదు, 2012-13లో వాడుకోలేదు, 2013-14లో వాడుకోలేదు, 2014-15లో వాడుకోలేదు. దాదాపు 620 వేకన్సీలు ఇప్పటికీ ఉన్నాయి. సెకండ్ ఫేజులో వెయిటింగ్ లిస్టులో ఉన్న 120 మందిని ఫేజు-3లో పెట్టుకోవడానికి అవకాశం ఉంది. వాళ్లిచ్చిన డీటెయిల్డ్ రెప్రజెంటేషన్ మీకు ఇచ్చాను. అయితే ఇంకొక కాగితం అదనంగా మీకు పంపిస్తున్నాను. దయచేసి దాన్ని మీరు గవర్నమెంటుకి పంపించండి. ఇవి కేంద్ర ప్రభుత్వ నిధులు. మనకి ఒక్క రూపాయి కూడా నష్టం లేదు. గతంలో నిధులు వాడుకోకుండా ఉండి పోయాయి, మెడికల్ ఆఫీసర్స్‌కి లాభం చేకూరుతుంది కాబట్టి దయతో పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ - తన దగ్గర ఉన్న కాగితాన్ని గౌరవ ఛైర్మన్‌కి సమర్పించారు.)

మిస్టర్ ఛైర్మన్: టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాల పాటు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.13 a.m. for tea break for 15minutes)

11.20 ఉ.

(After tea break, the House reassembled at 11.34 a.m. with the Hon'ble Chairman in the Chair)

Mr. CHAIRMAN: I have an announcement to make.

**ANNOUNCEMENT**

I am to announce to the House that working lunch has been arranged at 1.30 p.m. today for the Honourable Ministers and Honourable Members in the Dining Hall. All the Members are requested to participate in the working Lunch. The Press persons are also invited for the lunch.

**2015-16 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ (కొనసాగింపు)**

మిస్టర్ ఛైర్మన్: మూడవ రోజు బడ్జెట్‌పై సాధారణ చర్చ.

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి, శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు ఆనాడు ఉద్యమ నాయకుడిగా ఈ తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను ఏక తాటి మీదకు తీసుకువచ్చి రాష్ట్ర విభజన చేయించడంలో సఫలీకృతమయ్యారు. ఆ తరువాత కొట్లాడి తెచ్చింది శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారే కాబట్టి ఈరోజు రాష్ట్రం వారి చేతిలోనే పెడితే బాగుంటుందని ప్రజలు ఏ ఆలోచనైతే చేశారో అదే ఆలోచనతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా గత ఉమ్మడి రాష్ట్రంలో అన్ని వార్గాలకు, తెలంగాణ ప్రాంతానికి ఏవిధంగా నష్టం జరిగిందో ఆ నష్టాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఆనాటి మరో ఉద్యమ నాయకులైనటువంటి శ్రీ ఈటల రాజేందర్ గారి ద్వారా ఒక మంచి బడ్జెట్, అన్ని వర్గాలకు లాభం చేకూర్చేటువంటి బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. దీనితో రాష్ట్ర విభజనే కాదు, బంగారు తెలంగాణ నిర్మాణంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క పనితనం చూసిన తరువాత ఈ తెలంగాణ ప్రజానీకం తెలంగాణ జాతిపితగా మన గౌరవ ముఖ్యమంత్రి, శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారిని ఈరోజు పిలుచుకుంటున్నారంటే, మనం ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్ ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో అర్థం అవుతుంది. దీనికి మొట్టమొదటగా ఈ రాష్ట్ర విభజన కొరకు తెలంగాణ ప్రజల కొరకు తమ జీవితాలనే అంకితం చేసినటువంటి విద్యార్థి నాయకులకు జోహార్లు అర్పిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం)(మైకు లేకుండా): జాతిపిత అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ ఒక్కరే ఉన్నారు. దాని తరువాత రాష్ట్రపిత అని చెప్పుకోండి. గానీ.......

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, గౌరవ సీనియర్ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు తెలంగాణ జాతిపితగా అని నేను స్పష్టంగా చెప్పాను. తెలంగాణ ప్రజలు పిలుచుకుంటున్నారని కూడా చెప్పాను. ఆనాడు మహాత్మాగాంధీ గారు భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. కాబట్టి భారత జాతిపితగా పిలుచుకున్నాం. తెలంగాణాకు నిజంగా స్వాతంత్ర్యం తెచ్చింది, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది శ్రీ చంద్రశేఖర్ రావు గారే కాబట్టి అందులో ఎలాంటి భేదాభిప్రాయాలు అవసరం లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అమరవీరులెవ్వ 481మంది విద్యార్థులను గుర్తించి వారు ఏమాట అయితే చెప్పారో ప్రతి కుటుంబానికి పది లక్షల చొప్పున గౌరవంగా వారికి అందజేస్తూ ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, ఒకవేళ ఉద్యోగం చేసేటటువంటి వ్యక్తులు లేని సందర్భంలో ఆ కుటుంబానికి ఆల్టర్‌నేట్‌గా ఎలా ప్రయోజనం చేయలనేటువంటి ఒక చక్కటి ఆలోచన మన ముఖ్యమంత్రి గారు చేశారు. ఆ విధంగా ప్రారంభమైనటువంటి మొట్టమొదటి క్యాబినెట్‌లోనే 43 అంశాలను చర్చకు తీసుకువచ్చి తీర్మాణం చేసినటువంటి ఒక ప్రత్యేకమైనటువంటి క్యాబినెట్ సమావేశం భారతదేశంలోనే ఏ రాష్ట్రం చేపట్టనటువంటి క్యాబినెట్ తీర్మానాలు మన తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరిగింది.

ఈ బడ్జెట్‌లో చూస్తే, పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ మన తెలంగాణ ప్రాంతంలో ఎస్సీ/ఎస్టీ, బిసి, మైనారిటీలు పూర్తిగా వెనుకబడి ఉండడం వల్ల ఆ కుటుంబాలను ఆర్థికంగా పరిపుష్టిగా తయారు చేయాలనేటువంటి ఒక సమాలోచనతో రూ.5,547కోట్లు కేటాయించి ఆ వర్గాల్ని మొత్తం అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచనతో చేయడం జరిగింది. తెలంగాణ గిరిజన బిడ్డలను ఆదుకునే విధంగా వారికి రూ.2,878కోట్లను కేటాయించడం జరిగింది.

11.40 ఉ. అధ్యక్షా, ఎస్సీ ఉప-ప్రణాళికలో సుమారు రూ.8,089 కోట్లతో ఆ వర్గాలకు ఏదయితే కేటాయించారో, ఆ డబ్బుని ఎస్సీ ఉప-ప్రణాళిక కోసమే ఖర్చు చేసే విధంగా, వారి అభివృద్ధి కోసమే నిధులు వెచ్చించేలా, ఎస్సీ ఉప-ప్రణాళిక కోసం రూ.5,036 కోట్ల రూపాయలు కేటాయించి, ఈ రెండు వర్గాల ప్రజలను ఎప్పుడైతే మనం అభివృద్ధిలోకి తీసుకువస్తామో, అప్పుడే ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అనేటటువంటి ఒక మంచి ఆలోచనతో మన గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ ఆర్థికమంత్రిగారు చక్కటి బడ్జెట్‌కి రూపకల్పన చేయడం జరిగింది. ముస్లిం మైనారిటీలను తీసుకున్నప్పుడు, ఈ మైనారిటి ప్రజలకు రూ.1,105 కోట్లతో వారి సంక్షేమానికి నిధులు సమకూర్చడం జరిగింది. వారు ఎక్కడా ఇబ్బంది పడకూడదు, తక్కువ శాతంగా ఉన్నటువంటి వీరిని తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని ఒక మంచి నిదర్శనంగా చూపించారు. రాష్ట్ర జనాభాలో యాభై శాతం ఉన్న బి.సి. లకు ఈ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలలో గాని, ఆర్థికపరమైన అభివృద్ధి కార్యక్రమాలలో గానివ్వండి, అభివృద్ధి ఫలాలు అందేవిధంగా, మంచి ప్రయోజనాలు కలిగే విధంగా చేయడం జరిగింది. రూ.2,172 కోట్లతో ఈ వర్గాలకు ఇంకా లాభం చేసే విధంగా, ప్రయోజనం చేకూరే విధంగా ఈ బడ్జెట్ తయారుచేయడం జరిగిందని మీకు తెలియచేస్తున్నాను.

ఆసరా పింఛన్ల పథకం పల్లెలు, గ్రామాలలో ఉన్నటువంటి వృద్ధులు, వితంతువుల పాలిటి వరంగా పేర్కొనాలి. ప్రభుత్వం వారికి ఇచ్చే వెయ్యి రూపాయల పింఛను ద్వారా కుటుంబంలో వారికి విలువ, గౌరవం పెరిగినట్లు చాలామంది చెప్పడం జరిగింది. కొడుకులు, కోడళ్లు వారిని బాగా చూసుకుంటున్నట్లు అనేకమంది తెలిపారు. అలాగే ఏ పనీ చేయలేని వికలాంగులు. వారు ఎవరికీ భారం కాకూడదు. ప్రభుత్వమే వారిని ఆదుకోవాలి అనే ఆలోచనతోటి ఆసరా పథకం ప్రారంభించడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ బీద కుటుంబాల పాలిట అన్న లాగా, పెద్దదిక్కులాగా, రెండువందలు ఉన్నటువంటి పెన్షన్, వెయ్యిరూపాయలకు పెంచడం జరిగింది. వికలాంగులకు రూ.1,500 పెన్షన్‌తో, మొత్తం బడ్జెట్‌లో రూ.4,000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇది మామూలు విషయం కాదు. గతంలో ఉన్నటువంటి పెన్షన్‌దారుల కంటే ఇంకా వారి సంఖ్య పెరిగిపోయినప్పటికి, ఈ రాష్ట్రప్రభుత్వం వెనకడుగు వేయకుండా, వారందరినీ ఆదుకుంటుంటే, చెక్కుల పంపిణీ సభలో వారి కళ్లలో ఆనందభాష్పాలు మేము కళ్లారా చూసాము.

వ్యవసాయం గురించి చెప్పాలంటే తెలంగాణాలో గ్రామాలు అత్యధిక శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నాయి. బడ్జెట్‌లో రూ.8,400 కోట్లు కేటాయించి, రైతాంగం అభివృద్ధి చెందితే, ఖచ్చితంగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందినట్లే అనే ఒక చక్కటి ఆలోచన ఇందులో కనిపిస్తుంది. అలాగే గ్రీన్‌హౌస్ కల్టివేషన్. ఏ బెంగుళూరు నుండో, పూనా నుండో కూరగాయలు తీసుకురావలసిన పని లేదు. మన హైదరాబాద్ చుట్టూ, వంద కిలోమీటర్ల పరిధిలో రైతులకు అది సూక్ష్మ సేద్యం అయినా, బిందు సేద్యం అయినా ఈ రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహించి, 100% పంట పెరిగేటటువంటి విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది మన రాష్ట్ర ప్రభుత్వం. అట్లాగే పరిశ్రమలు చూస్తే, నూతన పారిశ్రామిక విధానం ప్రకటించారు మన ముఖ్యమంత్రిగారు. అదే విధంగా మన పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె.తారకరామారావు గారు సింగిల్ విండో విధానం ద్వారా, చిన్న తరహా పరిశ్రమలకు 15 రోజులలో, ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా, అనుమతులు వచ్చే విధంగా కొత్త విధానం ప్రకటించారు. అలాగే భారీ పరిశ్రమలకు నెల రోజులు సమయం పెట్టి, ఒకవేళ అప్పటిలోగా పర్మిషన్

ఇవ్వకపోయినట్లయితే, ఆటోమేటిగ్గా పర్మిషన్ ఇచ్చినట్లే అని భావించి, ఉత్తర్వులు ఇవ్వాలి అనే రీతిలో విధానాలు రూపొందిస్తే, మన గౌరవ ప్రధాని శ్రీ మోడీ గారు మన ముఖ్యమంత్రి గారి విజన్‌ని గుర్తించి, ఈ పారిశ్రామిక విధానం అక్కడ కూడా అమలు చేయాలని చెప్పడం జరిగింది అధ్యక్షా. ఆ పద్ధతిలో మన తెలంగాణ పిల్లలకు, నిరుద్యోగులైన యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉన్నాయని తెలియచేస్తున్నాను అధ్యక్షా.

విద్యుత్తు విషయం తీసుకుంటే ఆ నాడు ఉమ్మడి రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టుల విషయంలో పూర్తి స్థాయిలో వారు దృష్టి పెట్టలేదు. ఇక్కడి రైతాంగం పూర్తిగా భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకోవడం జరుగుతున్నది. భూగర్భ జలాలు రావాలంటే పవర్ కావాలి. ఖర్చుతో కూడినదైనా, కష్టపడి చేసుకుందామంటే కరెంటు లేదు. ఆ పరిస్థితులలో రైతులను ఆదుకోడానికి, పరిశ్రమలను ఆదుకోడానికి, అధికారంలోకి వచ్చిరాగానే, తొమ్మిది నెలల్లో మన ముఖ్యమంత్రిగారు, మన పవర్ మినిస్టర్ గారు శ్రీ జగదీశ్వర రెడ్డి గారికి బాధ్యతలను అప్పగించి, నల్గొండ జిల్లాలో రూ. 54,000 కోట్లతో, ఒక బ్రహ్మాండమయిన పవర్ ప్రాజెక్టు కోసం, ఈ రోజు భూ సేకరణ కూడా అయిపోయింది. దానికి సంబంధించిన పర్యావరణ అనుమతులు కూడా త్వరలో తీసుకోబోతున్నాము. మరి ఈ పద్ధతిలో 7,400 మెగావాట్ల విద్యుత్తును తెలంగాణ రైతాంగానికి అందించబోతున్నాము. తెలంగాణ పిల్లలు ఒకప్పుడు రాత్రివేళ కరెంటు లేక చదువుకోడానికి ఇబ్బంది పడేవారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు పవర్ మీద ఎక్కువ దృష్టి పెట్టారు. అధికారంలోకి వస్తూనే, జైపూర్ పవర్ ప్లాంట్‌ని త్వరితగతిన పూర్తి చేసే ఆలోచన, మరి అట్లాగే ఈ పవర్‌ను ఏ ప్రైవేట్ సెక్టార్‌కో అప్పచెబితే వాళ్ల లాభాల కొరకే ఆలోచన చేస్తారని, ఇటు బిహెచ్ఇఎల్, అదే విధంగా సింగరేణి కాలరీస్ అట్లాగే ఎన్టీపిసి ద్వారా వచ్చే ఏర్పాటు చేసారు. 6000 MW BHEL ద్వారాను, 4000 MW NTPC నుంచి వచ్చే విధంగా, సింగరేణి నుండి మరో 2000 MW. ఈ విధంగా ప్రభుత్వ రంగ సంస్థల నుండే, జెన్‌కో లాంటి సంస్థల నుండే మనం ఎప్పుడైతే తయారుచేసుకుంటామో, తక్కువ ఖర్చుతో కరెంటు మనకు దొరుకుతుంది. మనం అనుకున్న సమయంలో దానిని పూర్తిచేసుకోగలుగుతామని చెప్పి మనవి చేసుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి గారు బ్రహాండమయిన ఆలోచనతో ముందుకు వెళుతున్నారని చెప్పడానికి నిదర్శనం గత సంవత్సరం ఇదే రోజులలో ఎంత పవర్ కట్ ఉండేది, ఈ సంవత్సరం అంత పవర్ కొరత లేదు అని చెప్పడానికి ఇదే నిదర్శనం అధ్యక్షా.

అదే విధంగా ఇరిగేషన్ విషయానికి వస్తే, బడ్జెట్‌లో రూ.8,500 కోట్లు కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వంలో మైనర్, మేజర్ ఇరిగేషన్ల కోసం ఎంత ఖర్చు పెట్టారో ఆలోచన చెయ్యాలి. ఆ తరువాత ఇక్కడున్నటువంటి కాకతీయుల కాలం నాటి చెరువులు 265 TMC ల నీటిని నిలువచేయగలిగినటువంటి చెరువులు. కాని ఏ నాడు వాటిలో తట్టెడు మన్ను తియ్యలేదు. ఎందుకు తియ్యలేదంటే వర్షాలు పడితే నీళ్లన్నీ నదులలోకి పోవాలి. ఆ నదుల నీళ్లన్నీ చివరికి ఎక్కడికి పోతాయి అధ్యక్షా? ఆంధ్రా ప్రాంతానికి పోతాయి. ఆ విధంగా కూడా మనకు తెలియకుండా నష్టానికి, దోపిడికి గురైనాము. వచ్చి,రాగానే మన ముఖ్యమంత్రిగారు ఒక ముఖ్యమైన శాఖను శ్రీ హరీష్‌రావు గారికి అప్పచెబితే, తొమ్మిది వేల చెరువులు ఈ సంవత్సరం, అలా ఐదు సంవత్సరాలలో 46,000 చెరువులను, మరి ఈ సంవత్సరం రూ.2,083 కోట్లు మైనర్ ఇరిగేషన్ అయితేనేమి, అదే విధంగా మిషన్ కాకతీయకు కేటాయించాము.ఈ వేసవిలో తొమ్మిదివేల చెరువులు పూడిక తీస్తే, వచ్చే జూన్, జూలైనాటికి, వర్షాకాలంలో పూర్తిగా చెరువులు నిండితే ఆ గ్రామం సస్యశ్యామలమవుతుంది. జల కళతో ఉంటుంది. అన్ని వర్గాల ప్రజలకు ఆ చెరువుల వల్ల లాభం జరుగుతుంది. వ్యవసాయానికి, వ్యవసాయ కూలీలకు, అన్ని కులాలకు, కుల వృత్తుల వారికి కూడా లాభం జరుగుతుంది. ఇలాంటి అద్భుతమయిన ఆలోచనతో మన ప్రభుత్వం ముందుకు వెళుతున్నందుకు నేను అభినందిస్తున్నాను. అలాగే రహదారులను తీసుకుంటే, రూ.4,980 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు, రూ.2,421 కోట్లతో పంచాయతి రాజ్ రోడ్లు గుర్తించి, మరికొంత మంది ఇప్పుడు కాదు, ఎన్నికలప్పుడు అంటే, ఏం ఎలక్షన్లు? ఇప్పుడే చెయ్యాలి. గ్రామాలలో ఉన్న కంకర రోడ్లన్నీ, డాంబర్ రోడ్లు కావాలి, ఆర్ అండ్ బి, మండల్ హెడ్ క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి డబుల్ రోడ్లు, జిల్లా హెడ్‌క్వార్టర్స్ నుంచి హైదరాబాద్‌కి ఫోర్‌లేన్ చేయడానికి ప్రణాళికలు తయారు చేసి, వాటిని అమలు చేయుటకు ప్రయత్నం జరుగుతుంది.

12.00 మ. శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఈ బడ్జెట్ ప్రసంగం మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదట మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన సభలో బడ్జెటు ప్రవేశపెట్టిన కడియం శ్రీహరి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక శాఖా మంత్రి రాజేందర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పోయినసారి నామమాత్రంగా బడ్జెట్ పెట్టుకున్నప్పటికీ, పూర్తి స్థాయిలో పెట్టుకున్న మొట్టమొదటి బడ్జెట్ ఇది. సమైక్య రాష్ట్రంలో ఎంత బడ్జెట్ అయితే ఉండేదో, ఈరోజు ప్రత్యేక రాష్ట్రం అయిన తర్వాత, తెలంగాణ రాష్ట్రానికి కూడా అంత బడ్జెట్ పెట్టుకోవడమన్నది ప్రజల అదృష్టమని నేను భావిస్తున్నాను. మొత్తం బడ్జెట్ రూ.115689 కోట్లయితే ప్లాన్ క్రింద రూ.52383కోట్లు, నాన్ ప్లాన్ క్రింద రూ.63306కోట్లు పెట్టారు. రూ.16900కోట్ల పెచ్చిలుకు డెఫిసిట్ బడ్జెట్ పెట్టుకున్నాం. 2014-15లో ఆర్థిక వృద్ధి రేటు 5.3శాతంగా ఉంటుందని అంచనా వేశారు. పారిశ్రామిక రంగంలో 4.1శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మన భారతదేశ వృద్ధి రేటు 7.2శాతమైతే, తెలంగాణ రాష్ట్ర వృద్ధి రేటు 5.3శాతంగా ఉంది. అంటే భారతదేశ వృద్ధి రేటు కన్నా తెలంగాణ రాష్ట్ర వృద్ధి రేటు తక్కువగా ఉందని ఈ అంకెలు చెబుతున్నాయి.

అదే విధంగా తలసరి ఆదాయం విషయానికి వస్తే - 2013-14లో దేశ తలసరి ఆదాయం రూ.73వేలుంటే, మన రాష్ట్రంలో రూ.95361 ఉంది. 2014-15లో మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.103889 ఉంటే, దేశ తలసరి ఆదాయం రూ.88553 గా ఉంది. అంటే దేశం కన్నా మన రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నదని ఈ అంకెలు చెబుతున్నాయి. ఎవరు మాట్లాడినా మన రాష్ట్రం ధనిక రాష్ట్రమైపోయింది దేశంలో, ఒకటో స్థానంలో, రెండో స్థానంలో ఉందని ముఖ్యమంత్రిగారు మాట్లాడినా, మంత్రులు మాట్లాడినా అదే చెబుతున్నారు. రాష్ట్రం ధనిక రాష్ట్రమైతే ఫర్వాలేదు కానీ ప్రజలందరూ కూడా ధనికులైపోయారని చెబుతున్నాం. కానీ గ్రామాలలో ప్రజలు ఏమనుకుంటున్నారో నేను మొన్న మా ఊరికి వెళ్లినపుడు తెలిసింది. మన దేశంలో మన రాష్ట్రం ధనిక రాష్ట్రమైందిరా ఎల్లన్నా అని అంటే - అవునురా మల్లన్నా, రాష్ట్రమే కాదు మనం కూడా ధనికులం అయ్యామని మన ముఖ్యమంత్రిగారు, మంత్రులు చెబుతున్నారట, మరి నాగో। నాకే ఉంది, నా చెప్పు నాకే ఉంది, కొత్తగా గో। రాలేదు, కొత్తగా చెప్పు రాలేదు, ఏమిటి సంగతని - ఎల్లన్న మల్లన్నలు మాట్లాడుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని ధనికం చేస్తున్నారు, మరొకవైపు మనల్ని ధనికులను చేస్తున్నారు, మనమేమో ఎక్కడ ఉన్న వాళ్లం అక్కడే ఉన్నాం అని అనుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే ఈ రాష్ట్ర ప్రజలు పేదవాళ్లే అనే విషయం అర్థమవుతోంది.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, భారతదేశంలో మిగులు బడ్జెటు కలిగి ఉండి, ఆర్థిక పరిపుష్టి ఉన్న రెండే రెండు రాష్ట్రాలు గుజరాతు మరియు తెలంగాణ అని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. తెలంగాణ ఆర్థిక పరిపుష్టి కలిగివున్నా, ఆదాయ వనరులు కలిగివున్నా, గత ప్రభుత్వాలు తెలంగాణాలో వచ్చిన ఆదాయ వనరులను తెలంగాణాలో ఖర్చు చేయకుండా వాటిని దారి మళ్లించడం వల్ల మనం వెనకవేయబడ్డాం అని మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పుడు చెబుతున్నదేమంటే - తెలంగాణాలో వనరులున్నాయి, ఆదాయం గణనీయంగా ఉంది కానీ తెలంగాణాలో ఉన్న వనరులను, ఆదాయాన్ని తెలంగాణాలో ఖర్చు చేయడంలేదు, అందుకే వెనకబడి ఉంది , దాని మూలంగా ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమాలు చేశారు. ఉద్యమ సందర్భంగా ఏవిషయాలైతే చెబుతూ వచ్చామో, కేంద్ర ప్రభుత్వం తన బడ్జెటులో పొందుపరిచిన విధంగా, 14వ ఆర్థిక సంఘం చెప్పిన విధంగా అది వాస్తవ రూపం దాల్చిందని చెప్పడానికి మాత్రమే బడ్జెటులో ఆ అంశాన్ని పెట్టడం జరిగింది. యస్, తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఆర్థిక పరిపుష్టి గల రాష్ట్రం. ఈ వనరులను మనం సద్వినియోగం చేసుకుంటే రాబోయే రోజుల్లో తప్పకుండా ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

తలసరి ఆదాయం రూ.1.03లక్షలు చూపించామంటే మొత్తం పది జిల్లాలలో ఉన్న ప్రజల తలసరి ఆదాయం ఆరకంగా ఉందని కాదు. జిల్లాల వారీగా మళ్లీ తలసరి ఆదాయం మారుతుంది. హైదరాబాదులో ఒక రకంగా, రంగారెడ్డి జిల్లాలో ఒక రకంగా, నిజామాబాదు జిల్లాలో మరొక రకంగా, వరంగల్‌లో ఇంకొక రకంగా, గ్రామీణ ప్రాంతాలలో ఒక రకంగా రకంగా, పట్టణ ప్రాంతాలలో ఒక రకంగా ఉంటుంది. అన్ని జిల్లాలను కలిపినపుడు మాత్రం సగటు తలసరి ఆదాయం రూ.1.03లక్షలు చూపించాం. తెలంగాణాలో పేదరికం లేదని కానీ, బ్రహ్మాండంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని మేము చెప్పడం లేదు. చెప్పదలుచుకున్న విషయం ఏమంటే - తెలంగాణ వెనుకబడిన రాష్ట్రం కాదు, వెనకవేయబడ్డ రాష్ట్రమని మాత్రమే చెప్పదలుచుకున్నాం. తెలంగాణాలో వనరులున్నాయి, తెలంగాణాలో నిధులు, నీళ్లున్నాయి. కానీ అవి గతంలో దారి మళ్లించబడ్డాయి. ఇప్పుడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. మా నీళ్లను, మా వనరులను, మా నిధులను మేమే ఉపయోగించుకుంటామని చెప్పడమే దాని

సారాంశమని పెద్దలు నర్సారెడ్డిగారు గుర్తించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: ధన్యవాదాలు అధ్యక్షా, దీంట్లో కూడా చిన్న contradiction ఉంది. మన రాష్ట్రంలో కూడా పేదవాళ్లున్నారు, వారిని గుర్తించినందుకు సంతోషం. వారు అనుభవజ్ఞులు . సంవత్సరం నుం। మేము మాట్లాడితే - ఈ ప్రభుత్వం నిన్న మొన్న వచ్చింది కదా, ఏమయ్యా పెళ్లి కాగానే పిల్లలు పుడతారా? కనీసం తొమ్మిది నెలలైనా నిండాయా, తొమ్మిది నెలలు నిండిన తర్వాతే కదా పిల్లలు పుడతారు అని ముఖ్యమంత్రిగారు, మంత్రులూ అన్నారు. మేము కూడా దాంతో ఏకీభవించాం . కానీ ఎక్కువ తలసరి ఆదాయాన్ని మేము సాధించామని వీళ్లు చెప్పుకుంటున్నారు. అంటే దీన్ని బట్టి అర్థమవుతున్నదేమిటి? తొమ్మిది నెలలు నిండకముందే పుట్టిన పిల్లకు మేము వారసులం అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదెక్కడి పరిస్థితి? తొమ్మిది నెలల తర్వాత జరిగిన అభివృద్ధి గురించి మీరు చెప్పుకుని ఉంటే అది బాగుండేది. కానీ తొమ్మిది నెలల ముందే పుట్టిన పిల్లకి మేము వారసులం అని మీరు చెప్పుకుంటే అది వేరే రకంగా అర్థం వస్తుంది. దాని గురించి చర్చ అవసరం లేదు.

(అంతరాయం)

మేము గతంలో చేసిన అభివృద్ధి గురించి చెబుతున్నాం. అందులో భాగస్వాములైన పెద్దలు నేడు సభలో అటువెపున్నారు. వాళ్లు కాదని అంటే మేము ఏమీ చేయలేం .

శ్రీ కడియం శ్రీహరి: నర్సారెడ్డి గారూ, మీరు మీ పార్టీ కోణం నుంచి మాట్లాడండి, దానికి అధికారపక్షంగా మేము సమాధానం చెబుతాం. మీరు మీ పార్టీ కోణం నుంచి మాత్రమే మాట్లాడండి కానీ ఆంధ్రా కోణం నుంచి మాత్రం మాట్లాడకండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: ముగ్గురు సీనియర్ మంత్రులు, అందరికీ ఆదర్శంగా ఉన్న వ్యక్తులు, గతంలో వాళ్లు చేసిన ప్రసంగాలను గుర్తు పెట్టుకునే వాటిని నేను ఇప్పుడు చెప్పాలని అనుకుంటున్నాను. వాళ్లు కాదనంటే మేము చేయగలిగిందేమీ లేదు. తెలంగాణ రాష్ట్ర సాధన 60 సంవత్సరాల పోరాటం. ఆ పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్రం వస్తే, తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఖచ్చితంగా ఇవన్నీ సాధించుకోవచ్చని ఉద్యమ సమయంలో గానీ, మేనిఫెస్టోలో గానీ పెద్దలు చెప్పిన విషయం నాకు జ్ఞాపకం ఉంది. సమైక్య రాష్ట్రంలో ఉద్యోగాలను దోచుకుంటున్నారు, సమైక్య రాష్ట్రం ఉండడం వల్ల మనకి ఉద్యోగాలు రావడం లేదు, అన్యాయం జరుగుతోంది, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతోంది, ప్రత్యేక రాష్ట్రం వస్తేనే వీటన్నింటినీ సాధించుకోవచ్చని చెప్పడం జరిగింది. కాంట్రాక్టు ఉద్యోగుల నుద్దేశించి మాట్లాడుతూ - రెండు, మూడు వేల రూపాయలకు ఎలా కడుపు నిండుతుంది, మన రాష్ట్రం మనకి వస్తే మిమ్మల్నందరినీ రెగ్యులరైజ్ చేస్తామని వీళ్లు చెప్పడం జరిగింది. కెజి టు పిజి ని ఏవిధంగా సమర్థించుకుంటారో ఎక్కడా కనబడడం లేదు. తెలంగాణా రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీలున్నాయి, పేపర్ మిల్లు ఉంది. సమైక్య రాష్ట్రంలో ఉండడం వల్ల ఆంధ్రా పాలకులు మన ఫ్యాక్టరీల మీద శ్రద్ధ చూపడం లేదు, మూసేస్తున్నారు, కోఆరేటివ్ యాక్టు క్రింద తీసుకొచ్చి తర్వాత మూసేస్తున్నారు, లేదా ప్రైవేటైజ్ చేస్తున్నారని చెప్పడం జరిగింది. మన రాష్ట్రం మనకి వస్తే ఇవి ప్రభుత్వ ఆధీనంలో నడుస్తాయని చెప్పిన సందర్భాలున్నాయి. పేదలకు డబుల్ బెడ్ రూము ఇళ్లు కట్టిస్తామన్నారు. ఉద్యమంలో పాల్గొని రెండు వేల మంది ఆత్మ బలిదానాలు చేశారు. వీళ్లందరికీ తక్షణమే ఆర్థిక సహాయం చేయాలని చెప్పారు. ఎలక్షన్స్ ఎజెండాలో ఇవన్నీ పెట్టుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేసిన సందర్భం లేదు. ఆ వివరాల్లోకి నేను పోను. రెండు వేల మంది అమరులైతే మీదగ్గర 480 మంది వివరాలు మాత్రమే ఉన్నాయి. ఎజెండాలో ఉన్న అంశాలను మీరు ప్రక్కదారి పట్టిస్తున్నారని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

రైతుల రుణ మాఫీ అన్నారు. తెలంగాణ రైతులు అప్పుల్లో ఉన్నారు, చాలా మంది రైతులు తెలంగాణాలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వీళ్లని ఆదుకోవాలని ప్రభుత్వం రైతు రుణ మాఫీ పథకాన్ని చేపట్టినపుడు మేము చాలా సంతోషించాం. తెలంగాణ రాష్ట్ర రాగానే ఫలితాలు ఈవిధంగా అందుతున్నాయని సంతోషించాం. దేశంలో 52శాతం రైతులు అప్పుఊ ఊబిలో కూరుకపోతే, మన రాష్ట్రంలో 89శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకపోతున్నారు. కాబట్టి మన రాష్ట్రంలోఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం ఈ రుణాలని మనం భావించాం. ఇప్పటికీ జరుగుతున్నాయి. దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఈరాష్ట్రంలో రైతు రుణ మాఫీ చేసి తీరుతామని ప్రకటించారు. దానికి గత బడ్జెటులో రూ.4250కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పుడు 25శాతం ఇస్తున్నాం, దానికి 30శాతం ఎక్సెస్ చేసి 55శాతం రుణాలు రీషెడ్యూల్ చేసి మళ్లీ రుణాలు ఇస్తామని వ్యవసాయ

శాఖామంత్రి చెప్పారు, ఉన్నది కాకుండా అదనంగా లోన్లు ఇస్తామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఎక్కడా కూడా రుణాలు పొందిన పరిస్థితులు లేవు. 3024375 మంది రైతులకు రూ.16కోట్లు రుణం ఇచ్చామని చూపిస్తున్నారు. కానీ వాస్తవంలో పరిస్థితులు ఆవిధంగా లేవు. ఇచ్చిన 25శాతంలో బ్యాంకర్స్ పది నుంచి పదిహేను శాతం ఇంట్రెస్టు క్రింద కట్ చేసుకుంటున్నారు. ఆ తర్వాత మిగిలిన పది శాతం రైతు రుణం క్రింద జమ చేశారు. ఉదాహరణకి ఒక రైతుకి లక్ష రూపాయల రుణం ఉంటే, ఒక పదివేలు మాత్రమే తీసేశారు, ఇంకా రూ.90వేల రుణం రైతు పేరు మీదే ఉంది. మొత్తం రూ.1.35లక్షలకి రైతు దగ్గర బ్లాంక్ సంతకాలు తీసుకున్న పరిస్థితి ఉంది. రైతులు మొత్తుకుంటున్నారు. రైతు రుణ మాఫీ కాలేదు, కొత్తగా రుణాలు రాలేదని చెప్పదలుచుకున్నాను.

ఈ సంవత్సరం బడ్జెటులో కూడా రూ.4250కోట్లు కేటాయించడం జరిగింది. ఇందుకో కూడా గందరగోళ పరిస్థితి ఉంది. రైతు రుణాలను క్లియర్ చేయలేక చాలా ఇబ్బందులు పడుతున్నాడు. రైతు రుణ మాఫీని సమర్థవంతంగా అమలు చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని నేను భావిస్తున్నాను. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఆరు వందల మంది రైతులు చనిపోయారు. దానికి అనేక కారణాలున్నాయి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, వాస్తవాలు కూడా మాట్లాడుకోవాలి. మా ఇద్దరిదీ నిజామాబాదు జిల్లానే. గౌరవ సభ్యులు నర్సారెడ్డి గారు మాట్లాడుతూ అసలు రెన్యూవల్స్ కావడం లేదని అంటున్నారు. నిజామాబాదు జిల్లాలో 378791 మందికి రూ.1605కోట్ల రుణ మాఫీ అయింది. అందులో 359436 మందికి రూ.1749కోట్లు రెన్యూవల్స్ ఇచ్చేశాం. మాఫీ అయిన దాని కంటే ఎక్కువ ఎమౌంటు రెన్యూవల్ అయింది. అయితే సభ్యుల సంఖ్యలో కొంత తేడా ఉంది. ఇది వరకే అనేకసార్లు చెప్పాం. లక్ష రూపాయల కన్నా ఎక్కువ తీసుకున్న వాళ్లు వడ్డీ కట్టలేదు కాబట్టి, వాళ్లు బ్యాంకులకు వెళ్లలేకపోయారు కాబట్టి గ్యాప్ వుంది. మిగతా వారందరికీ మాఫీ అయిన లోను కంటె ఎక్కుగా రెన్యూవల్స్ అయ్యాయి. రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటే మార్చి వరకు రూ.16738కోట్లు మాఫీ చేస్తే, రూ.16600కోట్లు రెన్యూవల్ అయ్యాయి. సహృదయంతో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం మేరకు, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే అమలు చేశాం. లక్షలాది మంది రైతులలో ఎవరైనా బ్యాంకులకు వెళ్లలేక ఇబ్బంది ఉంటే, ఏ గ్రామంలోనైనా, ఏ మండలంలోనైనా రెన్యూవల్ కావడం లేదు అని తెలిస్తే, రైతు పేరు, బ్యాంకు పేరుతో పూర్తి సమాచారం ఇస్తే ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుంది, చర్యలు తీసుకుంటుంది.

శ్రీ అరికెల నర్సారెడ్డి: మీరు ఇచ్చిన సంఖ్య మీదే మాట్లాడుతున్నాం, మేము కొత్తగా సృష్టించిందేమీ కాదు. చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ కొత్త లోన్లు రావడం లేదని అంటున్నారు. 25శాతం జమ చేశాం, మళ్లీ మీకు 55శాతం ఇస్తామంటున్నారు. అక్కడే తిరకాసు ఉంది. ఒక రైతు లక్ష రూపాయలు లోను తీసుకుంటే, మీరు రూ.25వేలు జమ చేశారు. అందులో రూ.15వేలు వడ్డీకి పోతున్నాయి, మిగతా పది వేల రూపాయలు ప్లస్ నాబార్డు రూల్స్ ప్రకారం లోనులో 30శాతం ఎక్సెస్ చేసి రూ.55వేలు అదనంగా రైతుకి ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారు, కానీ ఇవ్వడం లేదు. మొత్తం రూ.45వేలు మాత్రమే రైతుకి ఇస్తున్నారు.

12.20 మ. రైతు రూ.45వేలు తీసుకున్నాడు. రూ.45వేలకే సంతకం తీసుకోండి నేను సంతోషించి ప్రభుత్వాన్ని అభినందిస్తాను. కానీ, ఇక్కడ లక్షా ముప్పది ఐదు వేలకు సంతకం తీసుకుంటున్నారు. దీనికి ప్రభుత్వం వారు క్లారిఫై ఇవ్వాలి. ఒకవేళ నేను చెప్పేది తప్పు అనుకుంటే నేను వెనుకకు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు లక్షా ముప్పది ఐదు వేలకు సంతకం తీసుకోవడం తప్పు అంటున్నాను. మీరు రూ.45వేలకే సంతకం తీసుకోండి.

వ్యవసాయానికి బడ్జెట్ గురించి మాట్లాడితే, మన రాష్ట్రంలో 50 నుండి 60 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడినటువంటి విషయం. వ్యవసాయానికి కేవలం 7శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. రైతులకు గిట్టుబాటు ధర వంటి అనేక సమస్యలున్నాయి కాబట్టి, 15 నుండి 20వేల కోట్ల వరకు కేటాయిస్తారని ఊహించాను. డ్రిప్స్ గాని, స్ప్రింకలర్స్ లాంటి వాటికి కొంత ప్రాధాన్యత ఇచ్చినట్లుగా కనబడుతోంది.

మన రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు పారుతున్నా, అవి మన కాళ్లక్రింద నుండి పారుతున్నాయి. కానీ, వాటిని మనం మన తలమీద నుండి పారే విధంగా తీసుకురావాలి. మనకు గ్రావిటీ ద్వారా వచ్చే పరిస్థితి లేదు, మనం కేవలం లిఫ్టులమీద ఆధారపడినటువంటి రాష్ట్రం. మా ప్రభుత్వం ఉన్నప్పుడు దాదాపుగా చాలా స్కీమ్స్ అందజేయడం జరిగింది. నీరు లేని పరిస్థితుల్లో ప్రపంచంలోనే మొట్టమొదటిగా మాధవ రెడ్డి లిఫ్టు మరియు గుప్తా అలీసాగర్ లిఫ్టు తీసుకురావడం జరిగింది. ఈమధ్య చూసినట్లైతే నాగార్జున సాగర్, గోదావరి లిఫ్టులు

గాని, ఎస్ఆర్ఎస్పి మొదటి స్టేజీ గాని ఉన్నాయి కానీ, కొత్తగా నక్కలగండి ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనబడుతోంది.

రాష్ట్రంలో ముఖ్యంగా మనకు ప్రాణహిత-చేవెళ్ల గుండెకాయ లాంటిది, ఈ ప్రాజెక్టు లేకుంటే మనం బ్రతకలేమని మాట్లాడుకున్నాము. కానీ నక్కలగండి ప్రాజెక్టుకు ఇచ్చినటువంటి ప్రాధాన్యత ప్రాణహిత-చేవెళ్లకు ఇచ్చినట్లుగా కనిపించడం లేదు. ప్రాణహిత-చేవెళ్ల దాదాపుగా రూ.45వేల కోట్లతో పదహారు లక్షల యాభైవేల ఎకరాలకు సాగునీరందించేందుకు తీసుకున్నటువంటి ప్రాజెక్టు. దానిమీద చాలా లిఫ్టులు డిజైన్ చేశాం. కానీ, ఈరోజు చూసినట్లయితే ప్రాణహిత-చేవెళ్లను తీసేసినట్లు కనబడుతోంది. పోయినసారి బడ్జెట్‌లో రూ.1800కోట్లు కేటాయించడం జరిగింది. దానిలో ఎన్నివేలు ఖర్చు అయ్యాయో తెలియదు. కేంద్రంతో మాట్లాడి ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించే ప్రయత్నం చేస్తూ, పెద్దఎత్తున నిధులు కేటాయిస్తారని మేము ఊహించాము. కానీ బడ్జెట్‌లో చూసినట్లయితే వాటికి ఎక్కడా కూడా ప్రాధాన్యత ఇచ్చినట్లుగా కనబడడం లేదు. ఈరోజు కేవలం రూ.1503కోట్లు కేటాయించినట్లు, క్రితం సారి రూ.1800కోట్లు కేటాయించడం జరిగింది. కానీ, ఇక్కడ రూ.1503కోట్లు సరిపోదనేదే నా వాదన. ముఖ్యంగా 20, 21, 22 మరియు కరీంనగర్‌లోని 7వ ప్యాకేజీలు ఉన్నాయి. ఈ నాలుగు ప్యాకేజీలు తీసుకుంటే, ప్రాణహిత నుండి 37టిఎంసీలు తీసుకువచ్చి కాకతీయలో పడేస్తే దానిని నుండి 30టిఎంసీలు డ్రా చేస్తే దాదాపుగా మూడు లక్షలు యాభైవేల ఎకరాలకు మొదటి దశలోనే పారే అవకాశం ఉంటుంది. కాబట్టి, దానికి ప్రాధాన్యత ఇస్తారని భావించాను. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో ప్రాణహిత-చేవెళ్ల డిజైన్ బాగా లేదన్న సందర్భాలు మరియు బడ్జెట్‌లో కేటాయించిన నిధులు చూస్తే ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చినట్లుగా కనబడడం లేదు. కానీ ఖచ్చితంగా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు ప్రాధాన్యతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ మంత్రివర్యులు కూడా ఈ ప్రాజెక్టు ప్రాధాన్యత విషయాలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తారని ఆశిస్తున్నాను.

కాకతీయ మిషన్‌కు ఎక్కువ ప్రచారం చేసుకుంటున్నట్లు కనిపించడం లేదు. చేసుకోనివ్వండి ఎందుకంటే వంద సంవత్సరాల క్రితం కాకతీయులు చెరువులు కట్టిస్తే ఈరోజు మనం గుర్తు చేసుకున్నటువంటి పరిస్థితులున్నాయి. కానీ మన దురదృష్టం ఏమంటే చిటికెడు మట్టి తీయకముందే మత్తడిమీద నీరు పొంగిపోతుంది, పచ్చగా అయిపోయిందన్నట్లుగా పాటలు పాడుతున్నాము. ఇది కరెక్ట్ కాదు. పూర్తిగా మంచిగా అయిన తరువాత ఖచ్చితంగా అభినందిస్తాము. అది కాకుముందే ఈ ప్రభుత్వం ఎక్కువ ప్రచారం చేస్తుందన్నదే నా వాదన. తక్కువ ప్రచారం చేసి ఎక్కువ పనులు చేయాలన్నదే నా ఉద్దేశం. సాగునీటి రంగంలో నిజామాబాద్ జిల్లాకి అధిక ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నాను.

వాటర్ గ్రిడ్ తీసుకుంటే ఇదేమి తప్పు కాదు. ఇది ప్రజలకు చాలా అవసరం. దీనికి రూ.4వేల కోట్లు కేటాయించడం జరిగింది. గత బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. ఇది అవసరమే, నేను కాదని అనడం లేదు. ప్రతి జిల్లాలో త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయం. వాటర్ గ్రిడ్ అనేది కాలానుగుణంగా రావాల్సిన మార్పు, ఇప్పుడే ప్రచారం చేసినంత మాత్రాన రెండు నెలల్లోనో, యాడాదిలోనో నీరిచ్చే పరిస్థితి లేదు. వారందరికి తెలుసు, కానీ ప్రపంచంలో ఎక్కడా లేనిది వాటర్ గ్రిడ్ తీసుకువచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు చెలమలల్లో, బావులలోని నీరు త్రాగే పరిస్థితి ఉండేది. గ్రామాల్లో బోర్లు వేస్తే గాని గ్రామీణ ప్రజలు నీరు త్రాగే పరిస్థితి లేదని ఆరోజు ఉన్నటువంటి కీ.శే. శ్రీ నందమూరి తారక రామారావు గ్రామీణ క్రాంతి పథకం తీసుకురావడం జరిగింది. ఒకటెనుక ఒకటిగా Mini Water Tanks, OHRs, Fluoride Water Scheme తేవడం జరిగింది. ఎలాగూ కాలానుగుణంగా మార్పులు వస్తాయి. అదేవిధంగా కాలానుగుణంగా మీరు వాటర్ గ్రిడ్ అంటున్నారు. ఈరోజు కొత్తగా బ్రహ్మపదార్థం లాగా, ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా ప్రచారం చేస్తున్నారు. చేయండి, నేనేమి కాదనడం లేదు. కానీ, ఇంతకుముందు ఉన్నటువంటి బోర్లు ఏమయ్యాయి, వాటర్ స్కీములు ఏమయ్యాయి, సెప్టు లెన్లు ఏమయ్యాయి, ఫ్లోరైడ్ వాటర్ స్కీమ్‌లు ఏమయ్యాయి, ఆ నీరు ఎందుకు రావడం లేదు అనేది నేను అడుగుతున్నాను. ఇప్పుడు చూసినట్లయితే, మూడు, నాలుగు సంవత్సరాల తరువాత నీరందించకుంటే ప్రజల్లోకి రామని అంటున్నారు. ఇది వాస్తవం కాదు, సాధ్యమయ్యేది కాదు. ఒక రాజకీయ నాయకుడు ప్రజాస్వామ్య వ్యవస్థలో నేను ఈ పని చేయకుంటే నిలబడను అనేది పార్టీలకు ఎక్కడ సాధ్యం అవుతుంది. రాజకీయ నాయకులు చాలా వాగ్దానాలు చేస్తారు. అవన్నీ అవుతాయా? అది సాధ్యం కాదు. ప్రజలతోని ముఖ్యమంత్రిగా వీరు ఉంటేనే బాగుపడుతుందని చెప్పించుకుంటున్నారు. నీరివ్వకుంటే ముఖ్యమంత్రిగా నిలబడనంటే, ఇక్కడ ఉన్నటువంటి సభ్యులు

అన్నగారు మీరు నిలబడకుంటే రాష్ట్రం అధ్వాన్నం అయిపోతుంది, మీరే నిలబడాలి, మీరే ముఖ్యమంత్రి కావాలని చెప్పేవాళ్లు ఉంటారు. కాబట్టి ఇది కొలమానం కాదు.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, సభ్యులు శ్రీ అరికెల నర్సారెడ్డి గారు ఏం చెప్పదలచుకున్నారో కొంచెం అర్థం కావడం లేదు. మిషన్ కాకతీయ పూర్తి కాకముందే, చెరువుల్లో నీరు నిండినట్లుగా, వాటర్ గ్రిడ్ పూర్తి కాకముందే గ్రామాల్లోకి నీరు వచ్చినట్లుగా ప్రచారం ఎక్కువ చేసుకుంటున్నారని అంటున్నారు. మేము ప్రచారం చేసుకున్నదానికి బాధపడుతున్నారా? లేకుంటే ఈ ప్రణాళికలు చేయలేమని బాధపడుతున్నారా? మీరు దేనిని ఉద్దేశించి మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఒకవేళ వాటర్ గ్రిడ్ పూర్తి చేయలేకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది సాధ్యమయ్యే పని కాదు. ఇలా తప్పించుకోవద్దు, పారిపోవద్దు అనే విధంగా చెప్పారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాంతంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు ఇస్తామని ప్రకటించి, దానికి ప్రణాళికలు రూపొందించి, అందుకొరకు నిధులు కేటాయించి నాలుగేళ్లలో ఈ పనులను పూర్తి చేసిన తరువాతనే తిరిగి నేను ప్రజల దగ్గరకు ఓట్లు అడగడానికి వెడతానని అంటే, ఒక రాజకీయ పార్టీ నాయకునిగా ఆహ్వానించవలసింది పోయి సభ్యులు ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. నాలుగేళ్ల తరువాత చెప్పిన పనిని పూర్తి చేయకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రజల ముందుకు వస్తే, ప్రతిపక్షపార్టీవారు దానిని ఆయుధంగా తీసుకుని రాజకీయంగా ఉపయోగించుకోవలసింది పోయి నర్సారెడ్డి గారూ ఎందుకు బాధపడుతున్నారో నాకర్థం కావడం లేదు. యస్, ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగా నలభైవేల కోట్ల రూపాయలతో తెలంగాణా ప్రాంతంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వచ్చే నాలుగేళ్లలో కుళాయిల ద్వారా మంచినీరు త్రాగించే పథకానికే అత్యధిక ప్రాధాన్యత ఈ తెలంగాణా ప్రభుత్వం ఇస్తున్నది. దానిని పూర్తి చేస్తాము. చేసిన తరువాతనే ప్రజల దగ్గరకు వెడతాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి : మీరు మాట తప్పాల్సిన పరిస్థితి వస్తుంది. మీరు ఆ మాట నిలబెట్టుకోరు. ఇది అయ్యేది కాదు, పొయ్యేది కాదని చెప్పదల్చుకున్నాను. గతంలో ముఖ్యమంత్రిగారు అనేక విషయాల మీద క్లారిటీ ఇవ్వడం జరిగింది. మరి ఆ మాట మీద నిలబడతారా?

శ్రీ కడియం శ్రీహరి : రేపు మీకు అది రాజకీయ అంశంగా ఉపయోగపడవచ్చు. ఒకవేళ మేము పూర్తి చేయనప్పుడు, మేము ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేనప్పుడు అది మీకు రాజకీయ అంశంగా ఉపయోగపడవచ్చు. ఒకవేళ మేము పూర్తి చేస్తే, రాజకీయంగా మీ పునాదులే కదిలిపోవచ్చు కూడా. ఇప్పటికే కదిలిపోయాయి. ఇంకా కదిలిపోవచ్చు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నర్సారెడ్డి గారూ! మీరు దయచేసి త్వరగా పూర్తి చేయాలి. మాట్లాడేవాళ్లు చాలామంది ఉన్నారు.

శ్రీ అరికెల నర్సారెడ్డి : తెలిసిన విషయమే చెబుతున్నాను. నేను అనవసరంగా మాట్లాడడం లేదు అధ్యక్షా. ప్రభుత్వం ఇచ్చిన మాట మీద నిలబడతారో, నిలబడరో అనే అనుమానం తప్ప వేరే ఏమీ లేదు. నేను కూడా వాళ్లు మాట తప్పే అవకాశం రావాలనే ప్రతిపక్ష పార్టీ కోరుకుంటుంది. ఫ్లోరైడ్ వాటర్ స్కీము గురించి నాకు తెలుసు. గత పది సంవత్సరాల నుండి చూస్తున్నాము. మా జిల్లాలో ఆ స్కీములు 20 ఉన్నాయి. కానీ, ఒక్కళ్లకు కూడా నీళ్లు తాగించే పరిస్థితిలో లేము. కారణాలు ఏమైనా కావచ్చు. నీళ్లు అవసరమే. ఇక్కడున్నటువంటి పరిస్థితులలో ఉన్నటువంటి స్కీములను మీరు నిర్లక్ష్యం చేస్తున్నారని మాత్రం నేను చెప్పదల్చుకున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: జిల్లాలో గానీ, రాష్ట్రంలో గానీ, కాంప్రహెన్సివ్ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్స్, సిపిడబ్ల్యు స్కీమ్స్ కొన్ని ఫంక్షన్ అవుతున్నాయి. కానీ, డిజైన్ లోపాలున్నాయి. నా నియోజకవర్గంలోనూ, మిగతాచోట్ల కూడా ఉన్నాయి. ఇప్పుడున్న ప్రాజెక్టులలో డిజైన్ లోపముంది. ఫిల్టర్ అయిన నీటిని మన ఏరియా ఎంతెత్తైతే ఉందో ఆ లెవల్స్ కంటే తక్కువ చోట పెట్టి వాటిని గ్రామాలకు పంపింగ్ చేస్తున్నాము. (వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన పాకెట్ బుక్ చూపించి మాట్లాడసాగారు) మండలాల వారీగా ఏ మండలం సముద్రమట్టంపైన ఏ లెవల్లో ఉంది అనేది ఈ పుస్తకంలో చూపించారు. దీని ప్రకారంగా గతంలో జరిగిన డిజైన్ లోపాలను అధిగమించి ఫిల్టర్ అయిన నీటిని ఏ గ్రామానికి, ఏ మండలానికి ఇస్తున్నామో, ఆ ఓవర్ హెడ్ ట్యాంకు కంటే ఎత్తైన ప్రదేశంలో OHR కట్టడం జరుగుతున్నది. అది గ్రామాలలో ఉండే అన్ని OHRల కంటే ఎత్తైన లెవల్లో బ్యాలెన్స్‌డ్ రిజర్వాయర్ కడతారు. డిఫెక్ట్ ఉన్న డిజైన్ వల్ల అక్కడక్కడ తక్కువ లెవల్లో కట్టడం జరిగింది. దానివల్ల పంపింగ్ సరిగా జరగడం లేదు. ఎత్తైన ప్రదేశంలో కట్టడం వల్ల గ్రావిటీ ద్వారా గ్రామాలలో ఉండే OHRకి డైరెక్ట్‌గా నీళ్లు ఎక్కుతాయి. అలా ఎక్కడం వల్ల డిఫెక్ట్ ఉండదు. ఇంటింటికీ నీళ్లిచ్చే హామీ గురించి మేము సిద్దిపేటలో చూశాము. ఇది

అమలవడానికి పెద్ద ఇబ్బందేమీ కాదు. మనసుంటే మార్గముంది. చిత్తశుద్ధి ఉంటే అమలవుతుంది. ఖచ్చితంగా డిజైన్ డిఫెక్ట్స్‌ని అధిగమించి వాటిని తీసేసి మంచి డిజైన్స్ చేస్తున్నారు కాబట్టి నూరు శాతం విజయం సాధించగలుగుతాము. ఇప్పుడున్న దాంట్లో డిజైన్ లోపం ఉన్నది.

12.40 మ. శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని, టెక్నాలజీలో మార్పులని ఉపయోగించుకుంటూ, సకాలంలో మీరు వీటిని పూర్తి చేయాలని నేను కోరుకుంటున్నాను. అయితే నా ఉద్దేశంలో ongoing ప్రాజెక్టులకి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టులకి మీరు ప్రాధాన్యత ఎందుకు ఇవ్వడం లేదు అనే బాధ తప్ప, మరొకటి కాదు. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఉన్న ప్రాజెక్టులను ఉపయోగించుకొని, బోర్లని ఉపయోగించుకొని, దానికి ప్రాధాన్యం ఇవ్వమంటున్నానే కాని, నీటిని నిర్లక్ష్యం చేయమనడం లేదు. టెక్నాలజీ మారుతున్నది. మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ రాకముందు సాధ్యం కాదు అనుకున్నాం, కాని సాధ్యం అయింది. ఇప్పుడు కూడా ఇది సాధ్యం అవుతుందని నేను భావిస్తున్నాను. ప్రస్తుతం ఉన్నటువంటి ప్రాజెక్టులను మీరు నిర్ల క్ష్యం చేస్తున్న భావన కలుగుతున్నది. వాటర్‌గ్రిడ్‌కి వీటిని లింక్ చేయండి. ఆ రకమైన చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

ఈ రోజు వాటర్ గ్రిడ్ అనే దానిని మీరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అది పూర్తి చేయగలిగితే సంతోషం. కాని ఉన్నటువంటి ప్రాజెక్టులను పూర్తి చేసి, నీరు అందించాలి. వాటికి ప్రాధాన్యత తగ్గిస్తున్నారని మా బాధ. ఈ రోజు విద్య, ఆరోగ్యం అందరికి అవసరం. ఆరోగ్య రంగాన్ని మీరు నిర్లక్ష్యం చేసినట్లుగా బడ్జెట్‌లో కనబడుతున్నది. నిజామాబాద్ మెడికల్ కాలేజీకి కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. ప్రతి మండలానికి ఒక 30 పడకల ఆసుపత్రి, ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రిని కల్పించినట్లయితే, ప్రజలకు సదుపాయంగా ఉంటుంది. గతంలో PHCలు ఉండేవి. అక్కడ డాక్టర్లు ఉండరు, నర్సులుగాని, వైద్య పరికరాలుగాని ఉండవు. వాటిని ఎందుకు బలోపేతం చెయ్యరు? డెంగ్యూ లాంటి అనేక జబ్బులు వ్యాపిస్తున్నాయి. వైద్య పరీక్షలు చేయడానికి పరికరాలు ఉండవు. దానివల్ల, పదిరూపాయలతో పోయేదానికి లక్ష రూపాయలు అయ్యే పరిస్థితి ఉంది. మంచి విద్య, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే ఈ రాష్ట్రంగాని, దేశం గాని బాగుపడే అవకాశం ఉంటుంది.

విద్యుత్ రంగంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏడుగంటలు ఇచ్చే పరిస్థితి లేదు. కేవలం మూడు గంటలే ఇస్తున్నారు. ఒకటే స్పెల్‌లో ఐదు గంటలు కూడా ఇస్తున్నారు. గతంలో ఏడు గంటలు ఇచ్చారు. మేము ఎనిమిది గంటలు, తొమ్మిది గంటలు ఇస్తామని చెప్పే పరిస్థితి లేదు. మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా తొమ్మిది గంటలు ఇస్తామని చెప్పారు. సంతోషం అధ్యక్షా. మన రాష్ట్ర రైతాంగం కరెంటు మీదా, లిఫ్ట్ ఇరిగేషన్ మీదా ఆధారపడి ఉన్నారు. కరెంటు లేకపోతే బతకలేని పరిస్థితి. 2018 నాటికి 23,000 MW విద్యుత్ ఉత్పాదన చెయ్యాలనే ఆలోచన ఈ రాష్ట్రప్రభుత్వానికి ఉన్నట్లు కనబడుతుంది. BHEL వారిని సంప్రదిస్తున్నాం, తక్షణమే కరెంటు వస్తుందని పోయిన బడ్జెట్ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ ప్రస్తుత బడ్జెట్‌లో ఆ విషయమే చెప్పడం జరిగిందే తప్ప, కొత్త విషయం ఏదీ చెప్పలేదు. అలాగే సోలార్ విద్యుత్ గురించి గొప్పగా చెప్పారు. టెండర్లు పిలిచాం, ఫైనల్ చేసాం అన్నారు. కాని ఈ బడ్జెట్‌లో చూసినట్లయితే ఎక్కడా దాని ప్రస్తావనే కనిపించదు. సోలార్ పంప్ సెట్ల విషయంలో వెనక్కు పోయారా అనిపిస్తుంది. రూ.7,400 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.6000 కోట్లు ఖర్చులకి పోను, వెయ్యి కోట్లు మిగులుతాయి. ఈ వెయ్యి కోట్లతో ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారు, ఎన్ని వేల మెగావాట్ల విద్యుత్ తయారు చేసి, తొమ్మిదిగంటల కరెంటు ఎప్పటికి ఇస్తాము, ఇది ఎలా సాధ్యమవుతుందో తెలియదు. ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. కరెంటు ఉత్పత్తికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి, రైతులకు ఎనిమిది గంటల కరెంటు ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. నేను మాట్లాడిన విషయాలు బడ్జెట్‌లో మీరు చెప్పిన అంశాలే తప్ప, నా సొంత నాలెడ్జి కాదు. ప్రస్తుతం 4,300MW ఉన్నది. సింగరేణి నుంచి 2,300MW చేస్తాము, NTPC నుంచి 4000MW చేస్తాము ఇటువంటి లెక్కలు చెప్పి, 2018 వరకు 23,000MW చేస్తామంటున్నారు. ప్రభుత్వం మాటలు చెప్పినంత వేగంగా పనులు జరగడం లేదు. ఇది వాస్తవం. మనసు ఉరికినంత స్పీడ్‌లో ఈ ప్రభుత్వం పోవడం లేదు. అప్పోసప్పో చేసి, ఎక్కడ నుంచి కొనుక్కొస్తారో, ఏమి చేస్తారోగాని, రైతులకు ఎనిమిది గంటల కరెంటు ఇచ్చి తీరాలి అధ్యక్షా. ఈ ప్రభుత్వం ముందుకి వెళ్లాలని, తన వాగ్దానాలు నెరవేర్చాలని కోరుకుంటున్నాను. అలాగే 2018 నాటికి 23,000MW విద్యుత్ ఉత్పత్తి చెయ్యాలని కోరుకుంటున్నాను. విద్య గురించి మాట్లాడుకోవలసి వస్తే, గత ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణకి అన్యాయం జరిగిపోయింది, నిధులు కేటాయించడం లేదు అని చెబుతూ వచ్చారు.

కెజీ నుండి పిజీ అన్నారు, కానీ దానికి ఇంతవరకు రూపకల్పన లేదు. ఈ బడ్జెట్‌లో ఎక్కడా విధివిధానాల గురించి చెప్పలేదు. తెలంగాణ యూనివర్సిటీకి అన్యాయం చేస్తున్నారని ఉద్యమ సమయంలో చెబుతూ, వంద కోట్లు పెడితే తప్ప, తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ యూనివర్సిటీకి న్యాయం జరగదని చెప్పిన సందర్భం ఉంది. ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీకి ఎంత కేటాయించారు? మహాత్మాగాంధీ యూనివర్సిటీకి ఎంత కేటాయించారు? కేవలం రూ.24 కోట్లు కేటాయించారు. ఇది ఎక్కడి అన్యాయం? తెలంగాణ యూనివర్సిటీకి రూ.28కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. వంద కోట్లు ఎందుకు పెట్టలేదు? ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా? రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేసారు. అంటే మీరు విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఈ బడ్జెట్‌ని చూస్తే అర్థమవుతుంది. ఖచ్చితంగా విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

పారిశ్రామిక రంగం అధ్యక్షా. ముప్పై రోజులలో అనుమతులు ఇస్తామన్నారు. దళిత పారిశ్రామిక వాడలు నెలకొల్పుతామన్నారు. బడ్జెట్‌లో రూ.973 కోట్లు పెట్టారు. కొత్త జి.ఓ.లు 28,29,30ల ద్వారా కొత్త పారిశ్రమిక విధానం ప్రకటించారు. ఇంతవరకు నాలుగు నెలలు గడిచినా పురోగతి లేదు. ఈ కొత్త విధానంలో ప్రభుత్వం ముందుకి వెళుతున్నట్లు కనిపించడం లేదు. కాబట్టి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

బలహీన వర్గాలవారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. 125 గజాలలో ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. ఎన్నో మాటలు చెప్పారు. గత బడ్జెట్‌లో వెయ్యి కోట్లు పెట్టారు. మరి ఈ బడ్జెట్‌లో ఎందుకు నిర్లక్ష్యం చేసారు? దీనిని ఎత్తి వేస్తున్నారా? గృహనిర్మాణం మీద ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా కనబడుతున్నది. అలాగే ఎస్సీలకి మూడు ఎకరాల భూమి కొనిస్తామన్నారు. పోయిన బడ్జెట్‌లో కూడా ఇదే చెప్పారు. కేవలం 579 మంది లబ్దిదారులకు మాత్రమే ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది. రెండువేల మంది ఎస్సీలకు ఇచ్చేసి, మేము ఇచ్చామని చేతులు దులుపుకుంటారా? ఈ రోజు లక్షలాది మంది ఎస్సీలు ఆశగా ఎదురుచూస్తున్నారు. దీనిని కూడా మీరు నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లుగా కనబడుతున్నది. ఇది వాస్తవం అధ్యక్షా. ప్రజలకు ఇచ్చిన మాటనుంచి తప్పుకుంటున్నట్లుగా తెలుస్తున్నాది. ఈ రోజున కట్టినటువంటి ఇళ్లకు కూడా బిల్లులు వచ్చే పరిస్థితి లేదు. ఏ నియోజక వర్గంలో ఎన్ని ఇళ్లు కట్టించారో చెబితే, నేను మిమ్మల్ని అభినందిస్తాను అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజక వర్గంలో అయిదువేల ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించారు. ఒక్క ఇంటికైనా పునాది వేసారా? అసలు లబ్దిదారులనైనా సెలక్ట్ చేసారా? ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలమయిందని చెప్పడానికి ఇంతకంటే వేరే సాక్ష్యం అవసరం లేదని నేను తెలియచేస్తున్నాను. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఇవన్నీ పూర్తి చేయాలి. మీరు ఆ ప్రయత్నం చెయ్యాలన్నదే నేను కోరుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, నేను శ్రీ నర్సారెడ్డి గారు ఇద్దరం ఒక జిల్లాకు సంబంధించిన వాళ్లమే. అలీ సాగర్, గుప్తా ఎత్తిపోతల పథకం ఎవరు ప్రారంభించారో అది ఆయన క్లెయిమ్ చేసుకుంటే న్యాయం కాదు. దాని గురించి నేను వివరాల్లోకి పోదలచుకోలేదు. గత ప్రభుత్వాన్ని నేను విమర్శించ దలచుకోలేదు. కాని ఆ రెండు పథకాలు మా ప్రభుత్వం చేసింది. నర్సారెడ్డి, నువ్వు మాట్లాడుతుంటే నిన్ను నేను ప్రొటెక్ట్ చేసాను. ఇప్పుడు నేను చెప్పేది, పదేళ్ల క్రితం మీరు ప్రభుత్వంలో ఉన్నారు. మీరు చేసిన పని మీరు క్లెయిమ్ చేసుకోండి. తప్పులేదు. ఈ వేళ ప్రాణహిత-చేవెళ్ల ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది Continuous process అండి. ఈ వేళ on-going Projects ని కంటిన్యూ చెయ్యమని ఎందుకు అంటున్నాం? చేసినవి claim చేసుకుంటే బాగుంటుంది కాని, లేనివి claim చేసుకుంటే ఎట్లా? కనుక దయచేసి ఆ records ని సరిచేయాలని భావనతో చెబుతున్నాను. I wanted to clarify it.

(అంతరాయం)

1.00 మ. శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్: అధ్యక్షా, బహుశా చివరిసారిగా ఈ శాసన మండలిలో బడ్జెటుపై మాట్లాడే అవకాశం నాకు లభిస్తోంది. నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Cutting across the party lines, రెండుసార్లు నన్ను గెలిపించిన తెలంగాణ ఓటర్లకి ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారే నాకు రెండుసార్లు 'బి' ఫారం ఇచ్చారు. వారు సభలో లేకున్నా ధన్యవాదాలు చెబుతున్నాను. అలాగే మా మిత్రులందరికీ కూడా నా ధన్యవాదాలు. మొదటి ఎలక్షన్‌లో కాంగ్రెస్ క్రాస్ ఓటింగ్ చేసి నన్ను గెలిపించారు. మాధవరెడ్డిగారి మీద అభిమానంతో ఒకసారి టిడిపి వాళ్లు కూడా క్రాస్

ఓటింగ్ చేశారు. గ్రాడ్యుయేట్ ఓటింగులో సింబల్స్ ఉండవు, అభిమానంతో చాలా మంది ఓట్లు వేస్తుంటారు. ఆరకంగా వేయడం వల్లనే 91శాతం ఓట్లు వచ్చాయి. పార్టీపరంగా వేసినా నాకు వచ్చేవి కాదు. చివరిసారిగా ఈరోజు సభలో మాట్లాడుతున్నాను. ఈసభలో మిత్రులందరికీ,అదేవిధంగా గత ఛైర్మన్ కానీ, మీరు కానీ మీరందరూ ఇచ్చిన ఆశీర్వాదాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు బడ్జెటు మీద మాట్లాడుతున్నాను.

సార్, తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు మనం అందరమూ గర్వపడుతున్నాం. మీకు కూడా జ్ఞాపకం ఉండే ఉంటుంది. మిమ్ములను కూడా అభినందిస్తున్నాను. గతంలో ఈ సభ జూబ్లీహాల్‌గా ఉన్నపుడు ఇక్కడ ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. 42రోజుల సుదీర్ఘ సమ్మె, సకల జనుల పోరాటం సందర్భంగా ఉద్యోగులందరూ మన ఛైర్మన్ గారి నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొన్నపుడు మేము ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఇక్కడ నిర్వహించాం. ఆయన సభలో కన్నీరు పెట్టుకున్నారు. దసరా పండగకి మేము పిల్లలకు బట్టలు కొనిపెట్టే పరిస్థితుల్లో లేకపోయినా సరే మేము తెలంగాణ రాష్ట్ర సాధనకై కమిట్‌మెంటుతో ఉన్నామని మీరు ఆరోజు అంటే అది పత్రికలలో పతాక శీర్షికన వచ్చింది. నిజంగా నేను గర్వపడుతున్నాను సార్. ఈరోజు అలాంటి వ్యక్తి కూర్చున్న సీటు వెనకాల బంగారు తెలంగాణని ప్రతిబింబించే విధంగా బ్యాక్‌డ్రాప్ ఉంది. అలాంటి బ్యాక్‌డ్రాప్‌లో ఆ ఛైర్‌లో మీరు కూర్చోవడమంటే అది తెలంగాణ ఉద్యమం యొక్క గొప్పతనం, డెమోక్రసీ యొక్క గొప్పతనం, మీరు కూడా చాలాసార్లు ఆ మాట అన్నారు సార్. నిజానికి మిమ్ములను ఆ సీట్లో చూస్తుంటే చాలా గర్వంగా ఉంది సార్. తెలంగాణ వచ్చినందుకు ఇక్కడ ఉన్న సభ్యులందరూ గర్వపడ్డారు.

సార్, మొదటి బడ్జెట్‌ని ఏడు మాసాల కోసం unpreparedగా పెట్టారు. ఇప్పుడు మొట్టమొదటిసారిగా పూర్తి స్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఎన్నో ఆశలతో ఈ బడ్జెటును పెడుతున్నాం . దీని వల్ల ఖచ్చితంగా తెలంగాణ కలలు సాకారం కావాలని, ఉద్యమ ప్రయత్నం సాకారం కావాలని నేను ఆశిస్తున్నాను. మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ - సోనియాగాంధీ గారే తెలంగాణ ఇచ్చారు, అందులో అనుమానం లేదంటూ, మరి తెలంగాణని తెచ్చిందెవరు అని ప్రశ్నించారు. నిజమే, ఉద్యమ క్రమంలో మనం ఎంతోమందిని గౌరవించుకున్నాం. తెలంగాణ అమరవీరులు నాలుగు వందల మంది అని మీరు ప్రకటించారు. సార్, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఒక పుస్తకాన్ని ప్రచురించింది. అందులో వెయ్యి మంది అమరవీరుల చిరునామాలు, మోబైల్ ఫోనులతో సహా ఉన్నాయి. ముందు ఆ వెయ్యి మంది కుటుంబ సభ్యులకి ఉద్యోగాలు ఇవ్వండి. ముందు మన వాళ్లని అర్జంటుగా గౌరవించుకోవాలి. దానికి ఎక్కువ టైము పట్టదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఒకరోజు సమగ్ర కుటుంబ సర్వే చేయించారు. తర్వాత అది ఏమైందో తెలియదు. ఆ వెయ్యి మంది కుటుంబ సభ్యులకి ఉద్యోగాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు ఒక సంతకం పెడితే సరిపోతుంది. అందులో ఒక ప్రయత్నం చేశాం, నాలుగు వందల మంది అని ప్రకటించి ఒక్కొక్క అమరవీరుని కుటుంబానికి రూ.10లక్షల చొప్పున ఇచ్చారు, yes, we have to appreciate this. అదే విధంగా మిగిలిన వాళ్లకి కూడా ఇస్తే సంతోషపడతాం.

సార్, ఉద్యోగులకి సంబంధించి 43శాతం ఫిట్‌మెంటు ఇచ్చామని మనం గర్వంగా చెప్పుకుంటున్నాం. Yes, it is appreciable. 9వ పిఆర్‌సిలో అది 39శాతం ఉంటే, ఇప్పుడు పదో పిఆర్‌సిలో 43శాతం ఇచ్చారు, తేడా కేవలం 4 శాతం మాత్రమే. ఉద్యోగ నేతగా మీకు కూడా ఆవిషయం తెలుసు. గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

తెలంగాణలో మూడు లక్షల మంది ఉద్యోగులు, 2.6లక్షల మంది పెన్షనర్స్ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు, 3.7లక్షల మంది పెన్షనర్స్ ఉన్నారు. ఆ రాష్ట్రంలో రెవెన్యూ లోటుందని వాళ్లే చెబుతున్నారు. లోటు ఉన్నప్పటికీ వాళ్లు కూడా 43శాతం ఫిట్‌మెంటునే ఇచ్చారు. ఆవిధంగా చూస్తే మనది తక్కువ అవుతుంది. ఒకవేళ సమైక్య రాష్ట్రంగా ఇదే ఫిట్‌మెంటుని మీరు ప్రకటించి ఉంటే తెలంగాణానికి 50శాతం ఫిట్‌మెంటు వచ్చి ఉండేదన్నది నా పాయింట్.

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారిని కొంచెం కంట్రోల్ చేయాలి. ఆయన టీచర్స్ రెప్రజెంటేటివ్‌గా ఉండి ఈవిధంగా వ్యవహరిస్తే ఎలా? దయచేసి మీరు కొంచెం ఆయన్ని కంట్రోల్ చేయండి.

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డిగారూ, మీరు దయచేసి మాట్లాడకండి.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: సార్, మమ్మల్ని కాపాడాలి. తెలంగాణ ఇంక్రిమెంటుని బేసిక్‌తో కలిపి ఇస్తామన్నారు. కానీ మీరు దాన్ని అలవెన్స్ క్రింద ఇవ్వడం వల్ల లాభం లేకుండా పోయింది. తెలంగాణ ఇంక్రిమెంటు పెన్షనర్స్‌కి రావడం లేదు. పిఆర్‌సికి సంబంధించి జూన్, 2014 నుంచి ఫిబ్రవరి, 2015 వరకు ఉద్యోగులకి ఇవ్వవలసిన అరియర్స్‌ని వారి వారి జిపియఫ్ ఖాతాలలో జమ చేస్తామని ముందు చెప్పారు, ఇప్పుడేమో అలా కాదు, బాండ్స్ ఇస్తామంటున్నారు. దీని వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుంది. దయచేసి ఈ పాయింట్స్‌ని ప్రభుత్వం గుర్తించవలసిందిగా కోరుతున్నాను. ఇది మన రాష్ట్రం, మన ప్రభుత్వం, ఈ విషయాలపై ఆలోచన చేయండి.

సార్, కేరళ జియస్‌డిపి గత మూడు సంవత్సరాల నేషనల్ యావరేజ్ కంటె ఎక్కువగా ఉంది. ఆ దిశగా తెలంగాణ రాష్ట్రం అడుగులు వేయాలని కోరుకుంటున్నాను. వ్యవసాయం విషయానికి వస్తే - మొన్న ఖమ్మంలో ఒక రైతు మార్కెట్ యార్డులోనే తను పండించి తెచ్చిన పత్తి మీద పడుకునే ఆత్మహత్య చేసుకున్న ఉదంతాన్ని చూశాం. మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు సరిగా లేవు. వాటికి అదనపు నిధులు కేటాయించండి. అక్కడొక nexus ఏర్పడింది. లోకల్ ట్రేడర్స్ అక్కడ ఉన్న మార్కెటింగ్ శాఖాధికారులు మరియు సిసిఐ అధికారులతో కుమ్మక్కై మార్కెట్‌కి వచ్చిన కాటన్‌ని రైతుల నుంచి తక్కువ ధరకి కొని, తర్వాత సిసిఐ కి మామూలు రేట్లకు అమ్ముతున్నారు. కాబట్టి ఈ nexus బ్రేక్ చేస్తే తప్ప రైతులకు ప్రయోజనం చేకూరదు. మార్కెట్ యార్డులలో రైతులకు సరైన వసతులు లేవు. క్రాప్ ఇన్సూరెన్స్ మన రైతులను కాపాడుతుంది. అన్ని రకాల క్రాప్ ఇన్సూరెన్స్ మీరు ప్రొవైడ్ చేయగలిగితే రైతులు ఆత్మహత్య దిశగా పోకుండా ఉండే అవకాశం ఉంటుంది. కానీ మన బడ్జెటులో క్రాప్ ఇన్సూరెన్స్‌కి రూ.105కోట్లు మాత్రమే కేటాయించారు. మన రాష్ట్రంతో సమానమైన రాష్ట్రమని చెబుతున్న గుజరాతులో క్రాప్ ఇన్సూరెన్స్‌కి రూ.267కోట్లు పెట్టారు. దయచేసి క్రాప్ ఇన్సూరెన్స్ కేటాయింపులు పెంచండి. ఆవిధంగా పెంచితే తప్ప రైతులు ఆదుకోబడరు.

ఇక హెల్త్ సెక్టార్ - ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పోరేటు హాస్పిటల్స్ విపరీతంగా లాభాలు పొంది మన ప్రైమరీ హెల్త్ సెంటర్లు పూర్తిగా పడుకునే పరిస్థితి ఏర్పడింది. మన దగ్గర ఇప్పుడు పిహెచ్‌సిలు లేవు, ఉంటే వాటిల్లో డాక్టర్లు ఉండరు, మెడిసిన్స్ ఉండవు. కామన్ మేన్ కూడా ఈరోజు రిచ్ పర్సన్‌తో సమానంగా కార్పోరేటు హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోవచ్చని మనం గర్వంగా చెప్పుకుంటున్నాం. కార్పోరేటు వాళ్లకి లాభాల ధ్యాస తప్ప మరొకటి ఉండదు. ప్రభుత్వ విధానంలో హెల్త్ సిస్టం పూర్తిగా పాడైపోయింది. కార్పోరేటు విధానానికి స్వస్తి చెప్పే దిశగా, మన పిహెచ్‌సిలను, ప్రభుత్వ ఆసుపత్రులను వాటితో సమాన స్థాయిలో డెవలప్ చేసే విధంగా మన తెలంగాణ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ కామన్ మేన్ గాంధీ ఆసుపత్రికో, లేకపోతే ఉస్మానియా ఆసుపత్రికో వెళతాడు కానీ కార్పోరేటు హాస్పిటల్‌కి పోడు. కాబట్టి నిమ్స్, ఎయిమ్స్ లలో వైద్య ప్రమాణాలను పూర్తి స్థాయిలో పెంచాలి, అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్లలలో మెడికల్ ఫెసిలిటీస్ క్రియేట్ చేస్తే కార్పోరేట్ దిశగా ఎవరూ పోరు. కార్పోరేటు వాళ్లు లాభపడితే మనకొచ్చేదేముంది సార్. మొన్నటి వరకు తెలంగాణాకి చెందిన ఒక వ్యక్తికి మాత్రమే కార్పోరేటు హాస్పిటల్ ఉంది. మిగతావన్నీ బయటి వాళ్లవే. బయటి వాళ్లే మొత్తం డబ్బులను లూటీ చేసుకొని పోయారు. కాబట్టి వైద్య విధానంలో మార్పులు తీసుకరావలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఇక్కడి మిత్రులకు చెబుతున్నాను, మేధావులున్నారు. మొత్తం సిస్టంని మనం బలోపేతం చేసుకోవాలి. మన ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలి. ఇప్పుడున్న కార్పోరేటు విద్యా వ్యవస్థ పోవాలి. కార్పోరేటు విద్యా విధానాన్ని రద్దు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అవసరమైతే కాంపెన్జేషన్ ఇచ్చి ఆ స్కూల్స్‌ను, కాలేజీలను కొనేయండి. ఈరోజు ఆరోపణలు ఎదుర్కొంటున్న 174 ఇంజినీరింగ్ కాలేజీలు on par లేకపోతే, క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వలేకపోతే వాటిని కూడా ప్రభుత్వమే కొనేసి, ప్రభుత్వపరంగా నిర్వహించి నాణ్యమైన విద్యను అందించాలి. కార్పోరేటు విద్యా వ్యవస్థల వాళ్లు లాభపడితే మనకేంటి? ఇక్కడున్న మేమంతా కూడా ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన వాళ్లమే. కార్పోరేటు విద్యా విధానం, కార్పోరేటు వైద్య విధానం - ఈ రెండూ కూడా పోవాలని కోరుకుంటున్నాను.

స్కిల్ డెవలప్‌మెంటుకి తెలంగాణ రాష్ట్ర బడ్జెటులో ఎంత డబ్బు పెట్టారో నాకు తెలియదు. మంత్రిగారు చెబితే నేను తెలుసుకోదలచాను. Ready information వాళ్ల దగ్గర

ఉండకపోవచ్చు. కానీ ఎ.పి. బడ్జెటులో విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులకు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంటు కోసం రూ.360 కోట్లు కేటాయించారు. తెలంగాణాలో అంతకంటె డబుల్ కావాలి. ఎందుకంటే తమరికి తెలుసు, తెలంగాణ ఉద్యమ క్రమంలో దాదాపు పది సంవత్సరాల పాటు మన పిల్లలు కాలేజీకే పోలేదు. ఉద్యమాలలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పోటీ ఉన్న ఉద్యోగాలకు మన వాళ్లు కనీసం పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ వారితో పోటీ పడలేరు, ఎందుకంటే ఆ నైపుణ్యం మన వారికి లేదు. కాబట్టి వీరికి సంబంధించిన స్కిల్ డెవలప్‌మెంటు కోసం పదిహేను రోజుల షార్ట్ టెర్మ్ కోర్సులతో మొదలుపెట్టి, లాంగ్ టెర్మ్ కోర్సుల వరకు టేకప్ చేసి, రూ.1000కోట్లు కేటాయించి ఆ స్కిల్ ఇంపార్ట్ చేస్తే తప్ప జాతీయ స్థాయిలో మన విద్యార్థులు, యువకులు ఉద్యోగావకాశాలు అందుకోలేరు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, దయచేసి స్కిల్ డెవలప్‌మెంటు గురించి ఆలోచించండి. స్కిల్ డెవలప్‌మెంటు కోసం కేంద్ర ప్రభుత్వ శాఖ కేటాయించే నిధులలో మనం 8 శాతం కూడా ట్యాప్ చేయడం లేదు. ఆ డబ్బులను మనం ట్యాప్ చేయవచ్చు, నేను మొన్న కెటిఆర్ గారితో మాట్లాడితే దాని గురించి ఆలోచిస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు కోసం సెపరేటుగా ఒక కార్పోరేషన్ పెట్టి, కేంద్ర ప్రభుత్వ నిధులను ట్యాప్ చేయడంతోబాటు అదనంగా తెలంగాణ ప్రభుత్వం నుంచి నిధులు ఇస్తే తప్ప మన పిల్లలు పది సంవత్సరాల కాలంలో నష్టపోయిన దాన్ని తిరిగి పొందలేరు. వయో పరిమితికి సంబంధించి పది సంవత్సరాలు సడలింపుని ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం. ఆవిధమైన సడలింపు ఇస్తే మన రాష్ట్ర ఉద్యోగాలకు మాత్రమే వాళ్లు అర్హులవుతారు. కానీ బయటి ఉద్యోగాలకు పోవాలంటే స్కిల్ కావాలి. దత్తాత్రేయ గారికి సంబంధించిన లేబర్ అండ్ ఎంప్లాయిమెంటు శాఖలో కూడా స్కిల్ డెవలప్‌మెంటుకి సంబంధించి విపరీతంగా నిధులున్నాయి. వాటిని వాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరైతే మన పిల్లలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారో దాని కోసం అది ఉపయోగపడుతుంది.

ఉమ్మడి రాష్ట్రం ఉన్నపుడు ఇదే సభలో సిసి కెమెరాల గురించి మాట్లాడుకున్నాం. ఒక చట్టం తీసుకొచ్చారు. ఒక బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంటులో వంద మంది కస్టమర్స్ వచ్చి పోయే వాళ్లుంటే సిసి కెమెరాలను ఆ యజమానే పెట్టాలి. ఆ సిసి ఫుటేజీని ప్రతి నెలా పోలీసు స్టేషన్‌కి అప్పజెప్పాలి. చట్టాన్ని అమలు చేస్తే సిసి కెమెరాలు వస్తాయి. లక్ష కెమెరాలను మన డబ్బులతో కొనవలసిన అవసరం లేనేలేదు.

హోంగార్డుల విషయానికి వస్తే - ఆల్‌రెడీ 24వేల మంది హోంగార్డులున్నారు, వాళ్లని 50వేలు చేయండి . ఎందుకంటే అంత Disciplined force మీకు దొరకదు. పోలీసు శాఖే వాళ్లకి శిక్షణ ఇస్తుంది కాబట్టి అలాంటి శిక్షణ ఉన్న వాళ్లు లా అండ్ ఆర్డర్‌లో ఉంటే బాగుంటుంది. వాళ్లకి జీతాలు పెంచండి. రూ.15వేల నుంచి రూ.18వేలు చేయండి. వీళ్ల సంఖ్యని పెంచితే లా అండ్ ఆర్డర్ చాలా ఇంప్రూవ్ అవుతుంది.

పోలీసు వాళ్లు మోడ్రనైజ్ చేసే సిటీలలో మన హైదరాబాదు సిటీ కూడా ఉంది. హైదరాబాదుకి కేంద్రం నుంచి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంది, lot of money గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి వస్తుంది. మనం Utilization Certificate ఇవ్వకపోవడం వల్ల నిధులు వాడుకోలేకపోతున్నాం. ఆ నిధులను మనం వాడుకోవాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల వంటి extremists affected areasకి సంబంధించిన అదనపు నిధులలో ఇప్పటి వరకు మనం కేవలం రూ.80కోట్లు మాత్రమే మనం వాడుకున్నాం . మనకి సరైన ప్రణాళిక లేక, యు.సి.లు ఇవ్వక ఆ పరిస్థితి ఏర్పడింది. ఉన్న వాటిని వాడుకోమని చెబుతున్నాను.

సార్, గుజరాతు సియం నరేంద్రమోడి గారు మాట్లాడుతుంటే నేను విన్నాను. ఇటుప్రక్క ట్రాన్స్‌పోర్టు చెక్‌పోస్టుల కలెక్షన్ రూ.200కోట్లుంటే, అటుప్రక్క మహారాష్ట్ర నుంచి రూ.50కోట్లు వస్తున్నాయని చెప్పారు. మన దగ్గర కూడా చెక్‌పోస్టులలో పారదర్శక విధానాన్ని పాటించండి. మైనింగు విధానంలో లారీలకు పర్మిషన్స్ ఇస్తున్న దాంట్లో దీన్ని అమలు చేయండి. కూరగాయలు కొనుక్కుంటే దానికి లేబుల్ ఉంటుంది. అటువంటి లేబుల్ సిస్టంను పర్మిట్ల విషయంలో ప్రవేశపెడితే డూప్లికేటు చేయరు, ట్యాక్సులు కట్టే అవకాశం ఉంది. ఆ వెహికిల్ పాస్ అవుతుంటే చెక్‌పోస్టు గేటు ఎత్తే అవకాశం ఉంటుంది. అలాంటి ఆధునిక విధానాన్ని అవలంబించి, చెక్‌పోస్టులలో అక్రమ కార్యకలాపాలను ఆపగలిగితే బాగుంటుంది. ఇసుక ద్వారా మన రాష్ట్రానికి రూ.500కోట్లు వస్తోందని మొన్న మంత్రి హరీష్‌రావు గారు చెప్పారు, చాలా సంతోషం. మైనింగులో అక్రమాలను ఆపగలిగితే అదనంగా మనకు రూ.2వేల కోట్లు వస్తుంది.

Centrally Sponsored Schemes తగ్గిపోతున్నాయని, 144 ఉంటే 66 చేస్తున్నారని చెబుతున్నారు, అది కరెక్టు కాదు. సియస్‌యస్ ల సంఖ్యని తగ్గించినా devolution of fundsని

10 to 12% పెంచారు. ఏ స్కీములు కావాలో రాష్ట్రాలనే prioritize చేసుకోమన్నారు, ఇష్టమున్న వాటిని పెట్టుకోండి, ఇష్టం లేని వాటిని వదలేయమన్నారు. ఇంకా 66 స్కీములను కొనసాగించ దలుచుకున్నారు. ఆ వచ్చే నిధులనే వాడుకోలేకపోతున్నాం. వాటిని స్ట్రీమ్‌లైన్ చేసుకోవలసిన అవసరం ఉంది. అవెలైబుల్‌గా ఉన్న అదనపు నిధులను వాడుకోవలసిన అవసరం ఉంది. Just utilization certificate ఇస్తే డబ్బులు వచ్చే పరిస్థితి ఉంది. పోలీసు, హెల్త్, ఈవిధంగా ప్రతిచోటా అవకాశం ఉంది, మీరు ప్రభుత్వపరంగా పరిశీలించి చూడండి, ఎన్ని వేల కోట్లు సకాలంలో వాడుకోలేక పోతుండడం వల్ల మన నష్టపోతున్నామో స్పష్టంగా అర్థమవుతుంది.

పవర్‌కి సంబంధించి రెండు సంవత్సరాల వరకు self-sufficiency రాదు. ఈరోజు మనం ప్రభుత్వాన్ని అభినందించాలి. అటు ప్రభుత్వరంగ సంస్థలతో, ప్రైవేటు ఏజెన్సీలతో టైఅప్ చేసుకుని పవర్‌లో స్వయంసమృద్ధిని తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నారు. గృహావసరాలకు, రైతులకు మీరు సోలార్ సెట్లను ఉచితంగా ఇవ్వండి. లేదా 50శాతం ఉచితంగా ఇస్తూ 40 శాతం లోను ఇప్పిస్తే మిగిలిన పది శాతం ఓనరే పెట్టుకుంటాడు. పది శాతం మొత్తంతో పెట్టుకోవచ్చని ప్రోత్సహించి ఇంటింటి మీద సోలార్ ప్యానల్ పెట్టకపోతే రెండేళ్ల వరకూ ఈ విద్యుత్ సంక్షోభం - సంక్షోభంగానే ఉండిపోతుంది. ఈ సంక్షోభాన్ని అధిగమించాలంటే, ఇలాంటి ఇన్‌సెంటివ్స్ సోలార్ సిస్టంలో ఇవ్వాలి, లేకపోతే అది సాధ్యమయ్యేది కాదు.

సార్, తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఏకవాక్య తీర్మానంలో అజిత్‌సింగ్ గారు ఆరోజు సహకరించారు. మేము ఆయన్ని పట్టుకుని నిజామాబాదు, వరంగల్ కి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమును పంపించి ఎయిర్‌పోర్టులను శాంక్షన్ చేయించుకునే ప్రయత్నం చేశాం . అది కొంత దూరం పోయింది. వరంగల్‌లో 438 ఎకరాలు అదనంగా కావాలని, ఆదిలాబాదులో 941 ఎకరాలు అదనంగా కావాలని, అదే విధంగా నిజామాబాదులో 674ఎకరాలు అదనంగా కావాలని, ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఉన్న స్థలం పనికి రాదు, ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలంగాణా ప్రభుత్వానికి లేఖ రాసింది. కేవలం మీరు one goలో బడ్జెట్ కేటాయించవచ్చు, వచ్చే సంవత్సరానికి ఇక్కడ ఎయిర్‌పోర్టులు వస్తాయి. గవర్నమెంటుని రిక్వెస్టు చేస్తున్నాను, మనం ఇలాంటి అవకాశాలను వాడుకోవాలి. ఒకసంవత్సరకాలంలో ఒకేసారి నాలుగు ఎయిర్‌పోర్టులు ఆపరేషన్‌లోకి వస్తాయి. రిపోర్టు కూడా ఉంది. మంత్రిగారికి ఆ కాపీ ఇస్తాను. దాన్ని పర్యూ చేసిఆ నిధులను one go లో కేటాయిస్తే ఈ నాలుగు ప్రాంతాలలో ఏకకాలంలో నాలుగు ఎయిర్‌పోర్టులు వస్తాయి. Yes, it is a new Government, ఎన్నో కలలు, ఆకాంక్షలతో మనం ఈరాష్ట్రాన్ని సాధించుకున్నాం, అవన్నీ సాకారం కావాలని కోరుకుంటున్నాం .

సార్, ఇది criticism కాదు, బయట జనం టాక్ చెబుతున్నాను. తెలంగాణ రాష్ట్రం రాగానే ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నాం - పత్తాలేని నోటిఫికేషన్లు. ఇందిరాపార్కు దగ్గర ఒక్క ధర్నా జరగకుండా సమస్యలను పరిష్కరిస్తామన్నారు , కానీ ధర్నాలతో ఇందిరాపార్కు దద్దరిల్లుతోంది. దళితుడే మన తొలి ముఖ్యమంత్రి అన్నాం, కానీ మన దళిత ఉపముఖ్యమంత్రి మీద వేటు వేసుకున్నాం. వెయ్యి రూపాయల పెన్షన్ అన్నాం, ఇంట్లో ఒకరికే ఇస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను ఒక్క సంతకంతో రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు, కానీ మొన్ననే కాంట్రాక్టు పద్ధతిలో డాక్టర్ల నియామకం కోసం నోటిఫికేషన్‌ని జారీ చేశారు. తెలంగాణాలో సెప్టెంబర్ 17ని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామని స్వయంగా ముఖ్యమంత్రిగారే చెప్పారు, కానీ ఇప్పుడు అధికారికంగా నిర్వహించడం కుదరదన్నారు. నూతన యూనివర్శిటీల నిర్మాణం అని చెప్పారు, తొమ్మిది యూనివర్శిటీల వి.సి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చట్టసభలలో బిసి లకి 33శాతం రిజర్వేషన్ అన్నారు, కానీ జాడలేని బిసి కార్పొరేషన్. హెరిటేజ్ భవనాలను పరిరక్షిస్తామన్నారు, కానీ చెస్ట్ ఆసుపత్రిని అక్కడి నుంచి తీసేస్తామని అంటున్నాం. స్పోర్ట్స్‌కి కూడా కేటాయింపులు సరిగా లేవు, టూరిజం కి కేటాయింపులు సరిగా లేవు. క్రీడాకారులను గౌరవించుకోవాలి. కళాకారులను గౌరవించుకోవాలి. ఇవన్నీ మనం చేసినప్పుడే మనం అనుకున్నటువంటి బంగారు తెలంగాణ కనబడుతుంది.

**1.20** క్రీడాకారులను, కళాకారులను గౌరవించుకోవాలి.

మ. క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ అన్నాము. అది కూడా కాలేదు. ఇవన్నీ గతంలో ఉద్యమ సందర్భంలో ఇచ్చిన హామీలు కాబట్టి విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు, మహిళలు అందరు ప్రశ్నిస్తారు. దానికి మనం సమాధానం ఇచ్చేటువంటి అవసరం లేకుండా ప్రణాళిక ఉండాలనేది నాయొక్క విజ్ఞప్తి. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. జైహింద్, జై తెలంగాణ.

డా. కె.నాగేశ్వర్: అధ్యక్షా, నేను 2007లో నేను శాసన మండలిలో ప్రవేశించాను. బడ్జెట్‌పై మాట్లాడడం ఇది తొమ్మిదోసారి. అందువల్ల

నేను ద్రవ్యవినిమయ బిల్లు మీద మాట్లాడి ధన్యవాదాలు తెలియజేస్తానని అనుకున్నాను. కానీ గౌరవ సభ్యుల శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ గారు ఇప్పుడే చెప్పారు గనుక అప్పుడు అవకాశం ఉంటుందో లేదో అని ఇప్పుడే ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఎనిమిదేళ్లపాటు శక్తి సామర్థ్యాలు పూర్తిగా ఉపయోగించి రాష్ట్ర సమస్యలు లేవనెత్తే ప్రయత్నం చేశాను.

నా అనుభవంలో కొన్ని అంశాలు చెప్పదలచుకున్నాను. లక్షా పదిహేనువేల కోట్లు ఈ చట్టసభలు ఆమోదించుతున్నాయి. ఆశ్చర్యం ఏమిటంటే ఒక నర్సుకి, డాక్టరుకు శిక్షణ ఉంటుంది, కానిస్టేబుల్‌కి శిక్షణ ఉంటుంది. కానీ ఇక్కడ ఒక ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మాత్రం శిక్షణ ఉండదు. మొత్తం సమాజాన్ని మనమే నడిపిస్తాం. అందువల్ల ఈ బడ్జెట్‌లోనైనా Legislative Knowledge Network అని ఒకటి ఏర్పాటు చేసి శాసనసభ, శాసన మండలి సభ్యులకు కావాల్సిన సమాచారాన్ని Professional experts ని నాలెడ్జిని ఇచ్చేదానికి ఇన్నోవేటివ్‌గా Telangana Legislature ప్రారంభించాలనేదే నా కోరిక. దీనికి ప్రత్యేకంగా ఏమి ఖర్చు కాదు. దాదాపు negligible ఖర్చుతోనే చేయవచ్చు. అనుభవం ఉన్నవారు చాలామంది ఉన్నారు. కాబట్టి ఆ ప్రయత్నం చేయండి.

బడ్జెట్‌పైన మాట్లాడాలంటే, కొంత సంశయం కలుగుతోంది. ఎందుకంటే ఈ లెక్కలు నిజంగా నిలబడుతాయా? మనమేదో ఉపన్యాసాలు ఇస్తున్నాము. ఇది ఇట్లా ఉంది, అది అట్లా ఉంది. ఇది అన్ని కోట్లు, అది ఇన్ని కోట్లని చెబుతున్నాము. ఈ బడ్జెట్‌లో చూస్తే నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.30వేల కోట్లు లోటు ఉందని చెప్పారు. కేంద్రం నుండి రూ.20వేల కోట్లు రాలేదని రాష్ట్ర బడ్జెట్ స్పీచ్‌లో కూడా చెప్పారు. భూములపైన మినహా, మిగతా వాటిపై వ్యాట్ డబ్బులు వచ్చాయన్నారు. మినహా ఏమి ఉండదు. నాకు తెలిసినంతవరకు వ్యాట్ more than 60 per cent అంటే ఒక షార్ట్‌ఫాల్‌సివియర్‌గా ఉంది. బడ్జెట్‌ను బ్రీఫ్‌గా చూస్తే బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్ సేమ్ ఫిగర్స్. మక్కి టు మక్కి రెండు చోట్లనో, మూడు చోట్లనో కొద్దిగా అచ్చు తప్పుల వల్ల కొద్దిగా తేడా వచ్చింది.

అధ్యక్షా, నాకు నిజంగా అర్థం కావడం లేదు, వ్యవసాయానికి రూ.8415కోట్లు, కరెక్ట్‌గా రివైజ్డ్ ఎస్టిమేట్స్ అంటే రూ.8415.23కోట్లు ఖర్చయిందని వ్రాశారు. సవరించిన అంచనాలు అంటే ఏమిటి అధ్యక్షా? ఈ బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు అయిన ఖర్చులు సవరించిన అంచనాలు అంటారు. శాసనసభకు, శాసన మండలికి ఇలా తప్పుడు సమాచారం ఇవ్వవచ్చా? దీనికి ప్రభుత్వం ఒక వాదన చేయవచ్చు. మాకు సమయం లేదు గనుక సమాచారం లేదు అనవచ్చు. కాని సమాచారం లేకపోతే డ్యాష్‌గా విడిచి పెట్టవచ్చు లేదా not available అని కూడా వ్రాయవచ్చు. కానీ, as it is గా ఫిగర్స్ కాపీ కొట్టేస్తే ఇక ఈ బడ్జెట్ డ్యాకుమెంట్ పైన ఎవరికి నమ్మకం ఉంటుంది. ఎవరైనా భవిష్యత్తులో చరిత్రలో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. అందువల్ల దీనిని వెంటనే సవరించండి. ఇది ప్రభుత్వానికి, చట్టసభలకు చెడ్డపేరు వస్తుంది. నాకు తెలిసినంత వరకు it attracts the violation of legislative privilege సభా హక్కుల ఉల్లంఘన కూడా అది. అందువల్ల ఈ గణాంకాల్లో కొంత తేడాలుంటాయి. కానీ, భారీగా తేడాలు చూపితే ఏమౌతుందంటే చివరగా నిలబడదు. చివరగా నిలబడనప్పుడు మనం చేసే విశ్లేషణ కూడా ఉపయోగం ఉండదు. దీనికి వెయ్యి కోట్లు కేటాయించారు, ఇది చాలా ఎక్కువ అని ఒకరంటారు, చాలా తక్కువ అని ఒకరంటారు. ఆఖరుకి అది వెయ్యి ఉంటుందా? వంద ఉంటుందా? తెలియదు. మరి దానిపైన చర్చ పెట్టి ఇంత డిబేట్ చేసి ఏమి లాభం? బడ్జెట్ accountability ని తీసుకురండి. బడ్జెట్ మానిటరింగ్‌గా ఉండండి. కొంత వాస్తవాలకు దగ్గరగా, కొంత అటు, ఇటు తేడా ఉండవచ్చు. బడ్జెట్ ప్రవేశ పెట్టే ప్రయత్నం చేయండి, చేసిన దానిని సవరించండి.

ప్రభుత్వం వారు కేజి నుండి పీజి వరకు ఉచిత విద్య, మేము దీనిపైన తొందర పడడం లేదు అంటున్నారు. ఎందుకు తొందర పడవద్దు అంటే బాగా ఆలోచిస్తున్నాము అంటున్నారు. బాగా ఆలోచించడం వేరు తొందరపడకపోవడం వేరు. తొందర పడుతూ బాగా ఆలోచించాలి. దీనిపైన అనేక అధ్యయనాలున్నాయి. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం మనకన్నా చాలా వెనుకబడిన రాష్ట్రం. అక్కడ ముచుకుల్ దుబే కమిటీ వేశారు. చాలా అద్భుతమైన కమిటీ అది. దేశమంతా కీర్తించారు. అనేక కమిటీల నివేదికలున్నాయి దీనిపైన. అధ్యయనాలకు కొరత లేదు. వందల, వేల కమిటీలున్నాయి. దేశ, ప్రపంచమంతా అనుభవాలున్నాయి. అయినా మళ్లీ మనం ఇంకా కొత్తగా అన్వేషించి, ఈ ఉన్న నాలుగేళ్లలో మూడేళ్లు అన్వేషిస్తే, మరి దానిని వచ్చే ప్రభుత్వం అమలు చేస్తుందా? అందువల్ల ఆలోచించండి. రేషనలైజేషన్ చేసిన తరువాత ఉపాధ్యాయ పోస్టులను నిర్ణయిస్తామని నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. రేషనలైజేషన్ అంటే ఏమిటి? ఇవాళ పాఠశాలల్లో పిల్లలు లేరు గనుక ఆ

పాఠశాలలను మూసివేస్తుందని ప్రభుత్వం అంటుంది. అజ్మల్ కసబ్‌ను ఉరి తీసేటప్పుడు కూడా, నిన్ను ఎందుకు ఉరితీయాలి? ఎందుకు ఉరి తీయకూడదు చెప్పుకో అన్నాం. అంటే, నాకు చెప్పుకోడానికి రాదు అన్నాడు. అడ్వకేట్‌ను పెట్టుకోమని అన్నారు. అడ్వకేటును పెట్టుకోమంటే డబ్బులు లేవు అన్నాడు. సరే, మేమే అడ్వకేట్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. వారి చేత చెప్పించిన తరువాత ఉరి తీశారు. అలాంటిది ఒక పాఠశాలను మూసేసేటప్పుడు ఎవరినీ అడగరా? ఎవరితో చర్చించరా? వాళ్ల గ్రామంలో పిల్లలు చదువుకోవడానికి సిద్ధంగా లేరా? తల్లిదండ్రులు పాఠశాలకు పంపించడానికి సిద్ధంగా లేరా? ప్రైవేటు పాఠశాలలు ఎందుకు పెరుగుతున్నాయి? వీటికి కారణాలు అన్వేషించకుండా రేషనలైజేషన్ పేరిట పాఠశాలలను తగ్గించడం భావ్యం కాదు. గత బడ్జెట్‌తో పోలిస్తే, విద్యాశాఖకు మొత్తం ఎక్స్‌పెండిచర్‌లో పర్సంటేజి తగ్గిపోయింది. ఒకవైపు కేజీ టు పిజి ఉచిత విద్య మా లక్ష్యమంటున్నారు, మరోవైపు విద్యాశాఖకు కేటాయించిన మొత్తంలో పర్సంటేజీలు తగ్గిపోతున్నాయి. ఇది ఏ రకంగా ప్రభుత్వం చెబుతున్నదానికి సరిపోతుందో చెప్పాలి. ఇవన్నీ వారు ఆయా పథకాలకు ఇచ్చే ప్రయారిటీలకు రిఫ్లెక్ట్ అవుతున్నాయా లేదా అనేది ఆలోచించాలని నేను కోరుతున్నాను. నాకన్నా టీచర్ ఎమ్ఎల్‌సీలకు బాగా తెలుసు డిప్యూటీ డిఈవో పోస్టులు దాదాపు 56 పోస్టులు ఉంటే, 45 ఖాళీలు ఉన్నాయి. 440 ఎమ్ఈవో పోస్టులు ఉంటే, సుమారు 400 ఖాళీలు ఉన్నాయి. పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. వీటిని మార్చకుండా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు లేరు, పిల్లలు లేరు గనక పాఠశాలలు మూసేస్తాము, పాఠశాలలు మూసేశాము గనక ఉపాధ్యాయ పోస్టులు లేవు, ఉపాధ్యాయ పోస్టులు లేవు గనుక డియస్సీ అవసరం లేదు అనడం చాలా విచిత్రమైన లాజిక్‌గా అనిపిస్తున్నది. అందుకని మొదట పిల్లలు ఎందుకు ప్రభుత్వ పాఠశాలలకు రావడం లేదు, ప్రభుత్వ పాఠశాలలను ఇలాగే మూసుకుంటూ పోదామా, ఈ విధంగా పాఠశాలలను మూసివేయడం నాగరికమా? అనేది ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: సార్, రేషనలైజేషన్ అంటే స్కూల్స్ మూసివేతకు కాదండీ. నాగేశ్వర రావు గారు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారు. Rationalization of teaches does not means closure of schools…. అది సభ్యులకు తెలియనిది కాదు. రేషనలైజేషన్ ఆఫ్ స్కూల్స్ అనేది మాట్లాడడం లేదు. It is only rationalization of teachers wherever teachers are available and wherever students are available, there we will appoint teachers. అక్కడ మనం ఉపాధ్యాయులను నియమించుకోవాలనే ఉద్దేశం తప్ప విద్యార్థులు లేరని పాఠశాలలు మూసివేసే ఆలోచన లేదండీ. పాఠశాలలను ఏర్పాటు చేశామంటేనే విద్యార్థులు ఉంటారు, వస్తారని. కొన్ని కారణాలవల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గింది. ఎందుకు తగ్గిందో మీకు కూడా తెలుసు. సిస్టమ్స్ అన్నీ ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. గత పది సంవత్సరాలు ప్రభుత్వాలు అవలంభించిన విధానాల వల్ల గాని నిర్లక్ష్యం వల్ల కావచ్చు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలలకు ఎన్‌రోల్‌మెంట్ లేని పరిస్థితి వచ్చింది కొన్నింటికి సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాము. Rationalization of teachers చేయాలనే అనుకుంటున్నాము తప్ప, Rationalization of Schools కాదండి. ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలు మూసివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. దయచేసి మీరు ఆ కోణం నుంచి ఆలోచించవద్దని కోరుతున్నాను.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, గతంలో మా అనుభవాలేమంటే rationalization అనే పదం వాడితే పాఠశాలలు మూసివేయడమే తప్ప, పాఠశాలలు తెరిపించే కార్యక్రమం ఏమి లేదు. అయితే rationalization of teachers కి ఎవరు వ్యతిరేకం కాదు. కానీ గౌరవ మంత్రి గారు స్పష్టంగా హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా మూసివేయరని స్పష్టంగా హామీ ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది ఇలాగే నిలబడాలని కోరుకుంటున్నాను.

Socio-economic survey లో దళితుల్లో 40.3శాతం డ్రాపవుట్ ఉందని చెప్పారు. గిరిజన బిడ్డల్లో 62.8శాతం డ్రాపవుట్ ఉందని చెప్పారు. అంటే ఎంత massive dropout ఇది. వంద మంది గిరిజన పిల్లలు స్కూల్లో చేరితే 60 మంది ఇంటికి వెళ్లిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో కూడా కెజి టు పిజి గురించి తొందర పడకపోతే ఎలా? దీనిపై ఏదైనా కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదిస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ బిడ్డల్లో ఇంత పెద్ద ఎత్తున బడి మానేస్తున్నారంటే, వీరంతా ఎక్కడికి పోతున్నారు? వీరంతా బాలకార్మికులు అవుతారేమో? ఇవన్నీ ప్రభుత్వం ఇచ్చిన లెక్కలే. ఇంత తీవ్రమైన సమస్య ఉన్నప్పుడు మనం ఏం చేయబోతున్నాము? అక్షరాస్యత పరంగా మనం ఏ స్థానంలో ఉన్నామో కూడా సోషియో ఎకనామిక్ సర్వేలోనే చెప్పారు. It's a matter of concern అన్నారు. ఈ ప్రభుత్వాన్ని తప్పు పట్టాలని

కాదు గానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాక్షరతా మిషన్‌లో ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉన్న గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఉన్నాను. ఇంతవరకూ ఒక్క సమావేశం కూడా జరగలేదు. అందువల్ల స్కూల్ డ్రాపవుట్స్‌ను తగ్గించడం, అక్షరాస్యతను పెంచడం వీటిపైన అయినా తక్షణం ఒక కార్యాచరణ ప్రణాళికను మీరు ప్రకటించండి. స్కూళ్లలో సదుపాయాలు రైట్ టు ఎడ్యుకేషన్ ఇచ్చిన గడువు అయిపోయింది. అందులో చెప్పిన సదుపాయాలన్నీ మన పాఠశాలల్లో ఉన్నాయా? దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక అధ్యయన కమిటీని వేయండి. విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా మన పాఠశాలల్లో సదుపాయాలున్నాయా అనేదానిపై అధ్యయనం చేయండి. వికలాంగులైన బిడ్డలకు విద్యాపరిస్థితుల పైన ఇంతకుముందు ఒక చర్చ జరిగింది. విద్యా హక్కు చట్టంలో చెప్పారు. కానీ, మనం ఏం చేస్తున్నాము? అందుకని, దీనిపైన సమగ్ర అధ్యయనాన్ని జరిపించి విద్యాహక్కు చట్టాన్ని సమగ్రంగా ఈ రాష్ట్రంలో అమలయ్యేలా చూడాలని విద్యామంత్రిని కోరుతున్నాను. ఉన్నత విద్యపై ఉస్మానియా విశ్వవిద్యాలయంపై గత బడ్జెట్‌లో రైజ్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక హామీనిచ్చారు. 2018లో ఉస్మానియా యూనివర్శిటీ శత జయంతి ఉత్సవం జరుగుతుంది. మనందరికీ పురిటిగడ్డ అది. మరి ఈ బడ్జెట్‌లో కూడా ఆ ప్రస్తావన లేదు. నా అభ్యర్థన ఏమిటంటే ఉస్మానియా విశ్వవిద్యాలయ శత జయంతి ఉత్సవాల అథారిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, విద్యాశాఖామంత్రి వైస్ ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేయమని కోరుతున్నాను. తెలంగాణా రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఈ ఉత్సవాలు అంటే మామూలుగా కాదు, ప్రపంచస్థాయి ప్రమాణాలు కలిగిన యూనివర్శిటీగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించమని కోరుతున్నాను. ఒక్క ఉస్మానియానే కాదు, చాలా యూనివర్శిటీలలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి.

గతంలో కూడా అడిగాము. విశ్వవిద్యాలయాల సంఖ్య పెంచుతున్నామని అన్నారు గానీ, సదుపాయాలు లేవు కూతురి పెళ్లి అయింది కదా అని సంతోషిస్తే, అల్లుడు పనికిమాలినవాడు వచ్చాడని ఇప్పటికీ అదే పరిస్థితి నెలకొని ఉన్నది. నేను ఈ మధ్య నల్గొండ, మహబూబ్‌నగర్ వెళ్లొచ్చాను. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. తెలంగాణాలో ఉన్న విశ్వవిద్యాలయాలపైన విద్యామంత్రిగారు ఒక ఆడిట్‌ను నిర్వహించాలి. మనం ఏ స్థాయిలో ఉన్నాం, ఏం అవసరాలు ఉన్నాయి, ఏమి కావాలి, ఎన్ని రోజుల్లో ఇవ్వగలం దీనికి యాక్షన్ ప్లాన్ అనేది రూపొందించి ఈ బడ్జెట్‌లోపలైనా సరే, తదుపరి బడ్జెట్‌లోనైనా కొంత ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

గత బడ్జెట్‌లో కూడా ఒక మాట విన్నాను. Telangana Academy of Skill and Knowledge అని కె.టి.ఆర్‌గారు చాలా ఘనంగా ప్రకటించారు. మేము కూడా సంతోషించాము. కానీ, ఈ బడ్జెట్ ప్రసంగంలో లేదు. మొత్తం డాక్యుమెంట్‌లో ఎక్కడైనా ఉందేమో మొత్తం చదవాలి. ప్రముఖంగా ఉంటే బడ్జెట్ ప్రసంగంలోనే ఉండేది. మరి దానికి సంబంధించిన కార్యక్రమాలు మొదలయ్యాయా? కేంద్రం దగ్గర కూడా బోలెడు డబ్బులు ఉన్నాయి. తెలంగాణాలో నైపుణ్యాన్ని ఇవ్వకుండా తెలంగాణా బిడ్డల జీవితాలను మార్చలేము. ముఖ్యమంత్రిగారు కరక్ట్ చెప్పారు. ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగార్థులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. మరి వాళ్లు ఎక్కడ ఉద్యోగాలు తెచ్చుకోవాలి? ఆ ఉద్యోగాలు తెచ్చుకోవాలంటే నైపుణ్యాన్ని ఇవ్వాలి. అందువల్ల ఈ బడ్జెట్‌లో తెలంగాణా స్కిల్ అండ్ నాలెడ్జ్ మిషన్ కు భారీగా కేటాయింపులు చేసి దానిని చేపట్టాలని కోరుతున్నాము. దానితోపాటు తెలంగాణాలో ఉన్న ఉద్యోగాల విషయంలోకూడా ఒక మాట చెప్పాలి.

తెలంగాణాలో ఉన్న విద్యార్థులు తీవ్ర అసహనంతో ఉన్నారు. నేను నాలుగు సూచనలు చేస్తున్నాను. ఇందుకు పెద్దగా ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ కూడా ఉండదు. 1. ప్రభుత్వంలో ఉన్న మొత్తం ఖాళీలను అసెస్ చేయండి. ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించండి. 2. ఈ అసెస్ చేసిన ఖాళీలన్నింటినీ ఒన్‌టైం రిక్రూట్‌మెంట్ పేరుతో తెలంగాణా ఇన్సెంటివ్‌లాగా మొత్తం నియామకాలు చేపట్టండి. 2 లక్షల ఉద్యోగాలిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు, సంతోషం. కానీ, నేను మొత్తం అసెస్‌మెంట్ చేయమని అడుగుతున్నాను. 3.ఇక ముందు తెలంగాణాలో ఏ ఉద్యోగం ఖాళీ ఏర్పడితే యుపిఎస్‌సి తరహాలో అదొక జాబ్ క్యాలెండర్ ప్రకారం టీచర్ కావచ్చు, డిప్యూటీ కలెక్టర్ కావచ్చు ఏదైనా పోస్టు కావచ్చు ఈ విధంగా చేస్తే, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. యువతరం విద్యార్థులు ఆనందపడతారు. దీనికి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ కూడా ఏమీ ఉండదు. పొలిటికల్ విల్ మాత్రం ఉంటే సరిపోతుంది. ఈ ప్రయత్నం చేయండి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించండి. తెలంగాణాలో ఉన్న ప్రతిబిడ్డ ఒక ఉన్నత విద్య చదవాలన్నా, ఉద్యోగం తెచ్చుకోవాలన్నా నాకు ఈ ప్రభుత్వం శిక్షణనిచ్చింది, నేను ఇతరులతో పోటీ పడ్డాను. రాకపోతే రాలేదు. కనీసం నాకు ప్రభుత్వం శిక్షణనిచ్చిందనే నమ్మకం, ఒక విశ్వాసాన్ని

కల్పించాలి. లక్షా పదిహేనువేల కోట్లలో ప్రభుత్వం ఒక ముప్పై, నలభై కోట్లు ఖర్చుపెడితే తెలంగాణాలో ఉండే ప్రతిబిడ్డకు శిక్షణనివ్వచ్చు.

ఐఎఎస్ అధికారులలలో తెలంగాణావాళ్లు చాలా తక్కువ. నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో చూశాను. Telangana Academy of Civil Services అనేదానిని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 50మందిని తయారు చేస్తే, వీరంతా వివిధ కేంద్రప్రభుత్వ శాఖలలో ఉంటే, ఫైనాన్స్ కమీషన్‌లో ఉంటే, ఇతర చోట్ల ఉంటే తెలంగాణాకు ఒక అంబాసిడర్లలాగా ఉంటారు. ఇందుకు కోటి రూపాయలు కూడా ఖర్చుకావు. ఈ రంగంలో ఉన్న నాలాంటివారు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు ఉపయెగించుకోండి, మేము రెడీగా ఉన్నాము. ఐ.టి.ని ఉపయోగించుకుని టీచింగ్, లెర్నింగ్ గ్యాప్స్‌ని గుర్తించి వాటిని పూరించాలి. ఈ మధ్య నేనొక ఎమ్‌బిఎ కాలేజీని ప్రారంభం చేస్తే, ఇక్కడ లెక్చర్ ఇస్తే, 70 ప్రాంతాలలో దానిని దేశవ్యాప్తంగా చూశారు. అటువంటి టెక్నాలజీ ఉంది. కానీ, మనం ఎక్కడ వాడుతున్నాము? ఐ.టి.ని ఇన్నోవేటివ్‌గా వాడాల్సిన అవసరముంది. ప్రభుత్వం ఎంత కేటాయించింది అని కాదు, ఔట్‌లేస్ కాదు, ఔట్‌కమ్ కావాలి. ఆర్‌టిసి బస్‌స్టాండ్‌లలో మంచినీటి కొరకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల క్రింద వచ్చినవాటిల్లోంచి కోటి రూపాయలు కేటాయించాను. అందులో సగం వాటర్ ప్లాంట్స్ పనిచేయడం లేదు. ఇది చూశాక నాకు వాటర్‌గ్రిడ్ గురించి అనందం అనిపిస్తోంది, భయమేస్తోంది. సగం ఎందుకు పనిచేయడం లేదు అని అడిగేవాళ్లు లేరు. 2010లో పాలమూరు విశ్వవిద్యాలయానికి లాంగ్వేజీ ల్యాబ్ పెట్టమని పది లక్షలు ఇచ్చాను. ఇంతవరకూ పెట్టలేదు. అందువల్ల quality of expenditure ను మానిటరింగ్ చేయండి. రిజల్ట్స్‌ను మానిటర్ చేయండి. బడ్జెట్‌లో మానిటరింగ్ సిస్టమ్‌ను ఇంప్లిమెంట్ చేయండి. క్వాలిటీ ఆఫ్ పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ పెరిగితే మనం ఎంత కేటాయించామని కాదు ఎలాంటి ఫలితమిచ్చారనేది ముఖ్యం. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

(Then, the House adjourned for Lunch Break at 1.39 P.M. for half an hour)

2.00 మ.

THE HOUSE RE-ASSEMBLED AT 2:17 P.M.

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, we will continue the General Discussion on Annual Financial Statement (Budget) for 2015-2016.

SRI SYED ALTAF HYDER RAZVI(Assembly Constituency): Chairman Sir, thank you for giving me this opportunity to participate in the general discussion on Budget for the financial year 2015-2016.

Sir, earlier in the Governor's address, we had discussed about the Central grants being reduced drastically. At that time, we were told that the budget will give the exact picture. Now that the budget has already come, the Hon'ble Finance Minister in his budget speech rightly accepted that the estimates of Central grants included in the year 2014-15 in the said budget is based on past draft provisions made in central budget's aggregate assistance. But, there has been considerable reduction in the receipts of transfer from the centre. As compared with the Central plan assistance of Rs.11,781 crores projected in the State Budget, the amount received till the end of February, 2015 is only Rs.4,147 Crores, indicating a shortfall of Rs.7,634 Crores or close to 65% of the budgeted amount. shortfall. This is what the Hon'ble Finance Minister has said in his speech.

Similarly in the case with non-plan grants from the Centre, as compared with the non-plan grants of Rs.9,939 crores budgeted in 2014-15, the amount received till the end of February 2015 is only Rs.1,346 Crores. So, there is shortfall of in the receipt of non-plan grants to a tune of about 86% of the budgetary allocation.

Sir, our Government had requested the Government of India for raising an amount of Rs.4,000 Crores as additional borrowings in relaxation of the borrowing limit under the Fiscal Responsibility & Budget Management (FRBM) Act. The Government of India, so far has not communicated any decision in giving such relaxation. Sir, the combined planned and non-plan limits has resulted in a resource shortfall of Rs.20,227 crores. This is what our Hon'ble Finance Minister has said in his Budget speech.

At the same time, last year, we had seen in the Agricultural Sector, it was admitted by the Government that there is negative growth in the agriculture sector and at the same time, short of power generation the amount being spent in buying

the power. In all these cases, where we are incurring huge expenditure and in spite of this, our Hon'ble Finance Minister has managed to come up with a budget of Rs.1,15,000 Crores i.e. when compared to previous year, there is increase of Rs.15,000 Crores. What is surprising here is, our Finance Minister has managed to get the Budget Estimates and the Revised estimates ditto i.e. same to same. There is no difference of a single pie also. I do not know, how the Minister has arrived at such a figure. In simple accounting process, it is not possible. It is an amazing task that has been done by the Hon'ble Minister and no Finance Minister in the Country has done so far.

The core issues, which the State is facing today is 'Power', 'Water crisis'. In his Budget Speech, the Hon'ble Finance Minister said that he is making provisions for 6000 MW of power generation. Right now, the power that is being generated in the state of Telangana is close to about 4500 MW and there is huge shortfall, which is supposed to be overcome and straightaway, the Hon'ble Finance Minister says that with the Budgetary allocation of Rs.4,400 crores only where the DISCOM shown deficit of more than Rs.7,000 Crores. So, here itself it is shown that more than Rs.3,000 Crores is shortfall and the DISCOMs right now are not able to cope up with regular power generation and supply and what about additional 6000 MW. I would like to know from the Hon'ble Minister as to what is the plan in this regard and how is it going to come up and how the finances will be taken-up for these projects. At the same time, he has mentioned that by the year 2018, the State of Telangana will be self-sufficient in power sector. In fact, the State will have excess power. I do not know, how it is realistic and we need to have a detailed explanation from the Government on this aspect.

As far as the water crisis is concerned, specially in the city of Hyderabad, the drinking water problem persists for past several years. It may be mentioned here that before every summer we used to have DDRC meeting, where there would be City in-charge Minister who participated in the meeting. Now it is not there. Through you, Chairman Sir, I would like to tell the Government that someone from the Cabinet may be made City in-charge Minister, so that DDRC can be re-constituted to take care of this issue. There are different committees which meet regularly and take care of the various aspects. The water crisis is being faced by the City albeit the contingency plan is being discussed every year. So far, there is nothing that has been done on this issue.

Coming to Health sector, Chairman Sir, this year, we have seen the out-break of Swine Flu. I do not know, in the months of winter months and it spread fast and it has become a major health hazard. Later on, when it was recognized, we were not actually prepared for that. Even today, we are told that once we take precaution, this will subside, the flu which is occurring especially in the city of Hyderabad and other Districts, it will go. Still we see in the news-papers, everyday some or other people die in Hyderabad. Yesterday, I heard that two people died in Gandhi Hospital while one person died in a private Hospital. I would like to know as to what steps the Government has taken to address such emergency situation and what is its preparation to overcome such problems. There has been an allocation of Rs.465 Crores for the Government Hospitals, which includes Osmania General Hospital, Gandhi Hospital, NIMS and in those hospitals, I must say that the Hon'ble Chief Minister must make surprise visits, especially to Osmania General Hospital. We are talking about upgradation of NIMS and we are giving an amount of Rs.25 Crores for this purpose. There is construction of building of Institution of Medical & Health & Protection coming up at Erragadda, Hyderabad and a sum of Rs.10 Crores has been allocated. All these hospitals, hardly have any equipments to take care of the medical emergencies.

جو regular patients آتے ہیں وہاں پر ان کے لئے بھی sufficient Doctors نہیں ہیں، medical staff نہیں ہے، equipment نہیں ہے، وہاں پر کئی shortfalls ہیں صاحب۔ Hygiene برابر maintain نہیں کیا جاتا۔ اگر سی ایم صاحب ایک بار visit کریں گے تو ان کو پتہ چلے گا کہ وہاں پر کتنے problems ہیں۔

A sum of Rs.465 Crores which has been allocated for strengthening these hospitals, I would say, is less amount and I think, the budgetary allocations should have been increased, and at the same time, Health Scheme Sir,

پہلے جو آروگیا شری دیا جاتا تھا اسکیم تھی، there was a common thing اور غریب لوگوں کو کئی جگہوں پر علاج ہو جاتا تھا۔ آج کئی دواخانے ایسے ہیں صاحب جہاں غریب جاتا ہے اس سے پہلے ہی initially اس سے amount لیا جاتا ہے، پہلے deposit پوچھتے ہیں تو اس اسکیم سے غریبوں کو کافی فائدہ تھا، اس کے بارے میں بھی بجٹ میں کتنا allocation دیا گیا ہے؟ بجٹ میں اس قسم کا ذکر allocation کیا گیا ہے، وہ اس میں مذکور نہیں ہے۔ دوسری چیز آنریبل آپ نے جو پنشن اسکیم شروع کی ہے۔۔۔۔

I am grateful to the Government that the pension scheme for the old-aged and widows has been enhanced from Rs.200/- per month to Rs.1,000/- per month while for disabled, it has been enhanced from Rs.500/- to Rs.1,500/- per month. This is a very good gesture by the Government of Telangana. But at the same time, the share of minorities in the schemes, I am told that it is very less and that needs to be looked into.

اور میں پنشن کے بارے میں آپ سے کہوں گا کہ پچھلی بار آپ کو ہم نے جو data اس میں socio economic outlook جو ہے اس بار 2015 کا اس میں بتایا گیا ہے کہ۔۔۔۔

As regards pension, the socio-economic outlay data of the year 2015 at page No. 62 says thus – "Old scheme the data showed about 22,33,000 pensioners with respect to old age, widow and disabled persons".

On the other hand, Aasara pension is shown as 30 Lakhs and only financial outlay is Rs.3920 Crores. Interestingly, the old aged number of pension under the earlier scheme was 15 Lakhs and this number got reduced to Rs.13,38,800/- and under Aasara it is decreased by 12.5%. However, number of widow pension are short from 9,27,000 to 12,61,000. Thus, Aasara pensions have increased by 36%. I would like to know from the Government, as to how, 1,09,000 persons in old pensions from old to new got reduced and what is the reason for 3,39,000 widow pensioners under the new scheme when compared to old scheme.

There are many similar issues. There is provision for food security card. Earlier, there were ration cards. Now, the food security cards have come up. I am told that there is shortfall of 13 lakhs family food cards who got these cards. The Government has raised the family income limit for subsidized rice from Rs.60,000/- to Rs.1,50,000/- per annum in rural areas and from Rs.75,000/- to Rs.2,00,000/- per annum in urban areas. This is a welcome step.

Coming to the State of Telangana, the Government has announced for security of the capital i.e. in the GHMC limits, it has announced that it will install 1 Lakh CCTV Cameras. Our party has already identified the police station areas which are sensitive and which need to monitor the ongoing traffic and problem related to the city. This is very good thing that is being done. Sir, I was talking about CCTV cameras. The Government has also provided the 'Innova' vehicles for patrolling city and these are the things which are taking the city to a new level so far as security and law and order is concerned.

Sir, as regards scholarship and fee reimbursement, we understand that for this particular year, web-site, e-pass has not been opened yet. Just before the Budget session, for post-metric, it has been opened. Last year budget has gone covering previous backlog. Now I request the Government to atleast expedite this year's fee reimbursement specially and also the scholarship for post-metric students, because the examinations are round the corner. The management of schools will be pressurizing the students and they will not be given hall tickets if the fee is not paid. At the same time, I would like to tell through you Sir to the Hon'ble Deputy Chief Minister, the state of education in Telangana, especially in Urdu medium schools. There is a huge lack of teaching staff. DSC was conducted in 2008 and till now nothing has been done. Last time, we have given a question under this and we were told that out of 6000 posts which are there in the Telangana State, more than 1500 posts are vacant. It is a big figure. Eventually, what is happening, Urdu Medium institutions are on the verge of closure and many of them are closed. This is the time, we need to act and the Government of Telangana has promised that they will do lot for Urdu language. This is the basic and foundation, where Urdu needs to be strengthened as a language. I am saying that it should be strengthened at school level and the recruitment of teachers should be taken up immediately.

As regards GHMC, there are several issues. A sum of Rs.526 Crore has been allocated for this,

whereas, the GHMC is entrusted with another issue, where the roads which are passing through City, which earlier belonged to R & B and the National/ State Highways have also to be maintained by GHMC now. I think, it is a very small budget and it has to be enhanced. Apart from roads, there is severe shortage of foot-over-bridges. At many places, the people find difficulty in crossing the road. The city of Hyderabad has got rich heritage, which has been neglected. There should be some allocation for maintenance of these listed heritage buildings. This is our history and it is our heritage and it is our duty to protect it.

In the field of industries, we have seen a decline in Micro, Small & Medium Enterprises. Almost 50% of decline is there. I do not know, what the Government is going to do to strengthen the industries, because lot of middle class people and people from different background are in the business and lot of things need to be done to strengthen the industries.

As regards Minorities Sub-Plan and BC Sub-plan, now the Government is giving more than Rs.1,000 Crore for the welfare of minorities. We have seen last year only Rs.427 Crore has been used and more than ½ of the budget again it will be going back to the Government treasury.

There is a Central Government's 15-point Prime Minister program. Our party, for quite a long time has been demanding that there should be one IAS Officer, specially for monitoring this program and the schemes under it and to ensure that the benefits of scheme reach to those minorities. As regards 12% reservation, the Government has promised that a G.O. has been issued and commission of enquiry has been appointed. We have demanded judicial commission with legal and judiciary powers and for the purpose a Retired Judge could be appointed to overcome the legal hurdles that may crop up in future.

In Minority Commissionerate, there is no adequate staff. This issue has been emphasized for a long. When you have so much of budget, there is no proper mechanism to implement the budget to transfer those schemes to the people, because if this Department is strengthen and if the budget is utilized, obviously, the Government will get good name. So our party will have a very constructive role in supporting all these schemes and we will give all the cooperation required.

I would now talk about the 'Shadi Mubarak' scheme announced by the Government of Telangana. Earlier mass marriages used to take place and one of our Legislators visited Rajasthan and picked up the scheme. This is really wonderful scheme. You are giving Rs.51,000/-. On many an occasion, the grant reaches after the marriage is performed. If this amount reaches before performing the marriage, it would be utilized purposefully. There are several things, which need to be taken care of. There are certain criteria and lot of certificates need to be produced. That is fine. But make the things easier so that they could get it in time.

Coming to study circle, our Government is spending huge amounts, we can have study circle, Prepare some students and pick them up from minority community and give them a chance, allocate requisite funds. You may atleast start from Hyderabad. Our people need to come into service. There are lot of opportunities and the students too have lot of talent.

As regards residential schools, we have been talking for quite a long time that residential schools should be constructed. In SC/Tribal/BC Welfare, you will be surprised to hear the figure that how many number of hostels, residential schools, college hostels all these things are there. But, when it comes to Minorities, ther are only 4 Hostels, 9 colleges and 6 residential schools that too, they are run in a rented premises. We have the funds. We can come up with these residential schools for Minorities. The Hon'ble Minister for Education is sitting here, I would like to ask the Government through you Sir that these residential schools, you can make up to XII, because what happens, after SSC, there is drastic drop-out and they have no provision, where they can go for study and therefore, they have to go out. So, here, they can go for studies and study 11th and 12th standards so that they can get into petty small works here and there.

2.40 మ. Sir, as far as the job oriented courses are concerned, pick-up youth from Minorities who have studied little bit so then they can pursue with these job oriented courses and eke out some livelihood.

Sir, a very important issue is the Wakf Board. The Wakf Board has not been bifurcated till date. The united Wakf Board is working in Telangana State now. Sir, my request to the Government through you is immediately bifurcate the Wakf Board and there are a lot of issues as far as the Wakf Board also goes. There is a shortage of staff and cadre strength has also not been approved. The related file has been sent to the Finance Department several times. But, I do not know, for what reason they are simply rejecting it time and again. I request that the staff and cadre strength should be sanctioned in order to the wakf protection, wakf development. There are lot of properties that have been identified in the city and also in the District Headquarters, where prime lands are available and some funds should be allocated for the development of the Wakf in the State.

Sir, in the second survey the allocation of budget was Rs. 11 crores last year. This time, the releases are NIL and this time it is reduced to Rs. 5 Crores. My request through you to the Government is, Sir, to confirm the second survey. Now you have taken up the land regularization scheme. There are so many wakf properties, I can tell you the applications for which have come seeking regularization in those Wakf properties. This has to stop in proper verification of these lands should be done before any regularization is done. The legal department of the Wakf Board also should be strengthened because a lot of Court cases are there which are pending and wherein, even the counters have not been filed. So, all these things are there. As far as the pendency of cases are concerned, the Wakf Tribunal has not been constituted so far that is the proper place where Wakf property cases are being fought. So, Wakf Tribunal needs to be constituted, as mandated by the Wakf Act, 2013 enacted by the Parliament. There has to be a three-Member panel to man the Tribunal for wakf properties. A big commercial complex which was proposed during the period of Dr.Y.S. Rajashekar Reddy, the building has been constructed. The other day, we were discussing that the G.O. of the Municipal Administration & Urban Development Department for the exemption of Municipal fee has to be taken out within a day or two. Because the revenue which we are losing at-least a sum of Rs. 1 Crore on an average per month that earlier the Wakf Board was functioning basically from out of the Ishaq Madani Funds, which Dargah eventually belongs to the Andhra Pradesh. So, considering all these problems, I would state that there will be a big problem and there will be funds deficit for Wakf Board to work in Telangana.

Sir, the last thing which I want to say is, that there are lot of wakf properties which have been acquired for the public purpose viz., either for road widening, the metro rail project etc, be it in the city or on highways. In lieu of such acquisition, lot of compensation is yet to be awarded to the Wakf Board. So, this area needs to be looked into.

The Hon'ble Deputy Chief Minister has the portfolio of the Minister of Revenue Mohd. Mahmood Ali, he can take up this issue and ensure that all these amounts which are supposed to come to the Wakf Board towards compensation are brought about. For example, the road widening which was done twice at Begumpet, such a prime land earlier Task Force building and the compensation for this is also not paid so far. On the earlier two occasions, the GHMC has done the road widening programme, but so far not a single rupee has been paid as compensation and again for the third time, the Corporation has sought for acquisition of the property. This is not fair.

Lastly, as regards Haj House, there was a proposal to build the Haj House near the International Airport on a land of about Ac. 10-00 and for the purpose, the land has also been allocated. Sir, I request the Government through you, to kindly pursue this matter and come up with a Haj House with all the facilities to the Hajies. That can be taken up on 10 acres of land and lastly I thank you for giving me this opportunity for discussion on budget 2015-16.

Hon'ble Chairman Sir, I would like to thank :(Janab Mohd.Ali Shabbir)جناب محمد علی شبیر

you for giving me this opportunity to express my views on the State Budget for

the financial year 2015-16.چیرمین صاحب! 2014-15 گزشتہ سال کے بجٹ کے وقت---

అధ్యక్షా, గత సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. రూ.1,00,000కోట్ల బడ్జెట్‌ను మీరు ప్రవేశపెడుతున్నారు, ఇది వాస్తవానికి దూరంగా ఉంది. భారతదేశంలో 29వ రాష్ట్రంగా క్రొత్త రాష్ట్రం వచ్చింది. కాబట్టి, రైతులు గాని, ప్రజలు గాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఆశగా ఉన్నారు. మన బంగారు

తెలంగాణ వచ్చింది కాబట్టి, మనం ఎక్కువ ఆశలు చూపించకుండా, వాస్తవంగా మాట్లాడమని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. తమరి అనుమతితో నేను మాట్లాడడం జరిగింది. కానీ, ఆర్థిక శాఖా మంత్రి 2015 బడ్జెట్ ప్రవేశపెడుతూ చెప్పారు. గత సంవత్సరం మేము బడ్జెట్ పెట్టేటప్పుడు ఎంత ఆదాయం వస్తుందో మాకు సరిగ్గా అవగాహన లేకపోయిందని ఒప్పుకున్నారు. ఈసారి కూడా రియలిస్టిక్ బడ్జెట్‌గా పెడతారని మేము ఊహించాము. ఒకసారి గత సంవత్సరం బడ్జెట్‌ను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో చూస్తే కేవలం రూ.40,000కోట్లు ఖర్చు అయినట్లుంది. ఇంకా దాదాపు జీతాల క్రింద సుమారు రూ.44,000 కోట్లు అంటే సుమారు 44శాతం ఖర్చవుతోంది అంటే, సుమారు 56 శాతం బడ్జెటు గాయబ్ అవుతోంది. రూ.30కోట్ల బడ్జెట్ రెవెన్యూ రాలేదు, కేవలం రూ.70వేల కోట్లకు మాత్రమే బడ్జెట్ పరిమితి అవుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే ఈ సభలో మాట్లాడారు. కానీ, మాకున్న సమాచారం ప్రకారం కేవలం రూ.44,000 కోట్లు ఇంకా ఏమన్నా యాభైవేల కోట్లకు దాటదు. ఈ సారైనా నిజమైన బడ్జెట్ పెడతారని ఆశించాము గానీ, ఈ ఆశ నిరాశే అయింది. 2015-16 బడ్జెట్ మాట్లాడే ముందు -

2015-16 بجٹ کے بارے میں ایک شعر آپ کو پیش کر رہا ہوں:-

باتوں سے نہیں فتح قوموں کی تقدیر
بجلی کے چمکنے سے اندھیرے نہیں جاتے

چند سکنڈوں گزرنے کے بعد پھر اندھیرا ہی رہتا۔ اسی طرح ہے۔۔۔۔

అధ్యక్షా, నేను విమర్శలకు పోకుండా బడ్జెట్ మీదే ప్రసంగిస్తూ మంచి సలహాలు ఇస్తాను. ముఖ్యమంత్రిగారు కూడా నా అనుభవంతో సలహాలు ఇవ్వమన్నారు, ఇస్తాను. అవి తీసుకోవడం, తీసుకోకపోవడం మీ ఇష్టం. కనీసం వినండి. కేంద్రం ద్వారా మనకు సహాయం కనీసం రూ.21,720కోట్లు వస్తుందని ఊహించాము. కానీ, మనకు వచ్చింది కేవలం రూ.5,493కోట్లు మాత్రమే. అంటే, సుమారు రూ.16,000కోట్లు కేంద్రం నుండి రాలేకపోయాయి. ఈ సంవత్సరం కూడా రూ.12,000కోట్లు కేంద్ర సహాయం వస్తుందని, టాక్స్ పేమెంటుగా సుమారు 3,000కోట్లు అంటే రూ.15,400కోట్లు ఈ సంవత్సరం కూడా వస్తుందని అనుకుంటున్నారు. అద్యక్షా, మోదీ గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రణాళికా సంఘాన్ని తీసివేసి, ।నీతి ఆయోగ్‌ఞ అని పెట్టి, రాష్ట్రప్రభుత్వానికి 32శాతం ఇచ్చే బదులు 10 శాతం అదనంగా చేసి, 42 శాతం ఇచ్చిన తరువాత, తిరిగి కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.15,000కోట్లు వస్తాయంటే, అది నమ్మదగిన విషయంగా కనిపించడం లేదు.

وہ قابل بھروسا نہیں ہیں، وہ نہیں آ سکتا بول کر میں آپ سے گزارش کر رہا ہوں کہ realistic میں جایئے۔

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 75శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడ్డారు. వ్యవసాయం చేసే వారికి బడ్జెటులో పెద్ద పీట వేస్తారని ఊహించాను. కానీ, ఈ రంగంలోని రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కాబట్టి, వారిని ఆపేందుకు ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందేమోనని అనుకున్నాను కానీ, నిరాశ కలిగింది. గత 10 మాసాలలో సుమారు రూ.8,511కోట్లు ఇచ్చారు. ఇప్పుడు 12 నెలల బడ్జెట్‌లో రూ.4,430కోట్లు అంటే, 110కోట్లు తగ్గించేశారు. అంటే, శాతాల వారీగా చూస్తే, 7.29 ఉంటే, ఈసారి 8.46 శాతం మనం తగ్గించామంటే, మనకు లోటు 1.17శాతం నిధులలో తగ్గించేశారు.

మనది గుజరాత్ రాష్ట్రం కాదు. మొదటి నుంచి ఆ రాష్ట్రంలో వ్యాపారస్తులు ఎక్కువగా ఉన్నారు. మనది మొదటి నుంచి వ్యవసాయక రాష్ట్రం. మొదటి నుంచి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేసి, 1.17శాతం నిధులు తగ్గించారు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, బడ్జెట్ పుస్తకంలోని వివరాలు చూస్తే అర్థమవుతుంది. ప్లాన్ బడ్జెటులో 2015-16లో రూ.52,374కోట్లు కేటాయిస్తే, వ్యవసాయ రంగం, దాని అనుబంధ పరిశ్రమలు అనగా అగ్రి ప్రాసెసింగ్, మార్కెటింగ్ మరియు గిడ్డంగులు, పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖా ఇవన్నీ వ్యవసాయ ఆధారిత సంబంధములైనవి. వీటన్నింటికి కలిపి సుమారు రూ.9,156కోట్లు 18శాతం ప్లాన్ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అదే పుస్తకంలో మీరే ఇచ్చారు, దానినే నేను మాట్లాడాను. ఆర్థిక మంత్రిగారు చెప్పిన దానిలో ఒక్క నయా పైసా కూడా తేడా లేదు. గత బడ్జెటులో సుమారు రూ.8,511కోట్లు ఇచ్చారు. ఈ సంవత్సరం రూ.8,432కోట్లు ఇచ్చారు. 12 నెలల బడ్జెటులో మీరు సుమారు 1,000 వరకు తగ్గించారు.

اب وہ نہیں معلوم فینانس منسٹر نے جو ریکارڈ دیا ہے اُسکے بارے میں آپ کو معلوم کہ آپ اندر Cabinet میں کیا کر رہے ہیں۔ ٹھیک ہے
ہم کو جو کتاب دی گئی ہے وہ فینانس بک میں ہے صاحب۔

ఆ తరువాత ఆర్థిక మంత్రిగారే స్వయంగా ఒప్పుకున్నారు negative growth of rate is 10.30 ఇక్కడ వ్యవసాయ శాఖ మంత్రిగారు ఉన్నారు. 10.30 నెగెటివ్ గ్రోత్ ఉంది. విచిత్రం ఏమిటంటే, మనకు జనాభా పెరగడంతోపాటు ఆహారధాన్యాలు కూడా పెరగాలి. సుమారు 19 శాతం వరకు ఆహారధాన్యాలు తగ్గిపోయాయి. అలాగే ఆయిల్ సీడ్స్ 11 శాతం వరకు తగ్గింది. ఈ రకంగా చూసినట్లయితే, మనకు నెగెటివ్ గ్రోత్ -21.5శాతంగా ఉంది. మిగిలిన రంగాలలో వృద్ధిరేటు పెరిగింది. దానిని తీసేస్తే ఇంకా భయంకరంగా ఉంటుంది. గవర్నరుగారి ప్రసంగంలో 36 శాతం ఆదాయం లేదని పేర్కొన్నారు. కాబట్టి, ఈ వ్యవసాయ రంగం ప్రముఖ మైనది. సుమారు 75 శాతం మంది ప్రజలు వాటి మీదే ఆధారపడుతున్నారు. ఆ రంగానికి బడ్జెటు తగ్గిస్తే ఎలా? నేను మీ ద్వారా డిమాండ్ చేసేది ఏమిటంటే, కనీసం అప్రాప్రియేషన్ బిల్లులోనైనా దానిని రెక్టిఫై చేసి వ్యవసాయ రంగ బడ్జెటును పెంచాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చాక కేవలం 69మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయని సభలో చెప్పారు. అది కూడా కేవలం జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నాలుగు నెలలకు సంబంధించిన లెక్కలు ఇచ్చారు. భలే హుషారీగా జవాబు ఇచ్చారు. మీరు మొత్తం ఫిబ్రవరి నెల వరకు ఇవ్వలేదు. అంటే, 69 మందే అయ్యారు. మా లెక్కల్లో సుమారు 700 మంది వరకు ఉన్నారు. వారి ఫోటోలు, తండ్రి పేరు, గ్రామాలు, అన్ని వివరాలతో సహా మీ దగ్గరకి పంపిస్తానని అన్నాను. తమరు కూడా లెక్కలలో వేరియేషన్ ఉండవచ్చని అన్నారు. థాంక్యూ. ఎందుకంటే, మీరు కూడా రైతు బిడ్డ. అంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మన రాష్ట్రం దేశంలోనే సంపద గల రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని అన్నారు. దీనిని మేము అప్రిషియేట్ చేస్తున్నాం. ఇందులో అందరూ కృషి చేయడం వలనే మన రాష్ట్రం సంపన్న రాష్ట్రంగా రెండవ స్థానంలో ఉంది. మా దగ్గర సర్ప్లస్ ఉంది అన్నారు, ఇంకా సంతోషం. అయితే, మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, మీరు రైతులకు సుమారు 1,00,000 మందికి వేవ్ (waive) చేస్తామన్నారు, సుమారు 25 శాతం మేర అంటే, రూ.4,250కోట్లు మాఫీ (waive) చేయగా, ఇంకా రూ.12,750కోట్లు మిగిలింది. ప్రస్తుతం సర్ప్లస్ రాష్ట్రం ఉన్న తరువాత మనకు వ్యవసాయం కంటే, ఇంక ఎక్కువ ఏం ఉన్నది? రాష్ట్రంలో ఉన్న ఆ మొత్తం రద్దు చేసి, శహభాష్ అనుకుని, రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా వారిని కాపాడాలని నేను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్నికోరుతున్నాను.

ارے surplus ہے بول رہے ہیں، ہمارے پاس بہت پیسہ ہے بول رہے ہیں، وہ پیسہ غریب کسانوں کو دے دوتا کہ وہ کسان اچھی زراعت کرکے اپنے خاندان کو پالیں اور ہماری ریاست کو آگے بڑھانے کے سلسلہ میں آپ کے کام آئیں۔

అని అడుగుతున్నాము.

విద్యుత్తుకు సంబంధించి చూసినట్లయితే, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా 2018 వరకు 24,000 మె.వా. వరకు తీసుకువెడతామని అన్నారు. ప్రస్తుతం 4,300 మె.వా. ఉంది. మూడు సంవత్సరాలలో సుమారు 19,000 మె.వా. అదనంగా చేస్తామని అన్నారు. చాలా సంతోషం. మన ముఖ్యమంత్రిగారు తల్చుకుంటే ఏం కాదు అన్నారు. చెయ్యండి సార్. కానీ, నేను ఒక విద్యుత్ శాఖ మంత్రిగా, నాకున్న అనుభవం ప్రకారం క్రొత్తగూడెంలో 500 మె.వా. ప్రాజెక్టుకు 2008లో ఫౌండేషన్ వేయగా, అది ఇప్పుడు ఆగస్టులో పూర్తవబోతోంది. అంటే, సుమారు 7 సంవత్సరముల సమయం పట్టింది. ఈరోజు 2+600 మె.వా. సింగరేణి వాళ్ళు జైపూర్‌లో 2010లో రోశయ్యగారు ఫౌండేషన్ వేస్తే, అది వచ్చే సంవత్సరం రాబోతోంది. అంటే, సుమారు 6 సంవత్సరముల సమయం పడుతోంది. అలాగే, భూపాలపల్లిలో 2009వ సంవత్సరంలో డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు, నేను కలిపి సుమారు 600 మె.వా. విద్యుత్తుకు సంబంధించి ఫౌండేషన్ వేస్తే, అది ఈ సంవత్సరం చివరికల్లా పూర్తవుతుందని అంటున్నారు. అంటే, చరిత్ర చూస్తే, ఎక్కడైనా 5, 6 సంవత్సరముల కంటే, ముందు ఏ పవర్ ప్లాంటు కూడా రాలేదు. దానిని అల్లా ఉద్దీన్ చిరాగ్‌గా ఇక్కడ చేస్తామంటే, మీరు చెయ్యండి, మాకు ఏమి అభ్యంతరం లేదు.

میں بھی اللہ سے دعا کرتا ہوں کہ آپ کا کام جلد سے جلد ہو جائے۔

కానీ, దానిలో మీరు ప్రాక్టికల్‌గా వెళ్ళాలి. ఇందులో వచ్చే నిధులు ఎంత? అధ్యక్షా, 1 మె.వా. విద్యుత్తుకు సుమారు రూ.6కోట్లు ఖర్చవుతుంది. ఆ రకంగా లెక్కపెడితే, రూ.1,16,000కోట్లు అంటే, మన రాష్ట్ర బడ్జెట్ కంటే, ఇంకొక వెయ్యి కోట్లు ఎక్కువ అవుతుంది. అంత మొత్తం పెట్టారా అంటే, పెట్టారు. నాకు తెలుసు. ఇది జెన్‌కో ప్రభుత్వానిది కాబట్టి, మినిమమ్ 20 శాతం ఈక్విటీ పెట్టాలి. 20 శాతం పెట్టినా, రూ.23,000కోట్లు కావాలి. మీరు ప్రణాళికలో రూ.7,000కోట్లు పెట్టారు. కానీ, నాన్‌ప్లాన్‌లో పెట్టింది రూ.1,300కోట్లు అంటే, కనీసం ఒక్క శాతం కూడా లేదు.

ہم نے کہا کہ ڈر لگ رہا ہے 19,000 میگا واٹ۔

కానీ, మనం డబ్బులు కేటాయించేది కేవలం ఒక్క శాతం మాత్రమే.

3.00 మ. అధ్యక్షా, coal కావాలంటే సింగరేణి. గత సంవత్సరం 201415 లో production ఎంత ఉంది? 52 Million Metric Tons. Target మటుకు మనం 55 పెట్టుకున్నాం. కాని 52 దగ్గరకు వచ్చి ఆగినాము. అంతకుముందు 52 పెట్టుకుంటే, 50 దగ్గరకు వచ్చి ఆగినాము. కాని మనం ఇప్పుడు 19,000 MW కు coal ఎంత కావాలి అధ్యక్షా? 70 Million Metric tons కావాలి. అంటే మనం ఇప్పుడున్న production కంటే 150 రెట్లు ఎక్కువ జరగాలి. ఇప్పుడు ప్రస్తుతం ఉన్న మూడింటికే అధ్యక్షా. భూపాలపల్లికి 3 Million Metric Tons కావాలి, ఆదిలాబాద్‌లో కట్టే జైపూర్ యూనిట్‌కి 2600= 1200కి 6 Million కావాలి. అంటే 6+3 = 9 Million Metric Tons కావాలి. మనం target ఏం పెట్టుకుంటున్నావంటే every year two Million అంటున్నాము. మరి seven million ఎక్కడినుంచి తీసుకువస్తారు? Imported తెచ్చినా మళ్లీ అదే seven rupees పడుతుంది. ఇది prestigious project కాబట్టి రూ.3.50 పడుతుందని నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను అన్నాను గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను స్వయంగా వెళ్లి సన్మానం చేస్తాను అని. ఒకవేళ 2018 వరకు ఈ 19,000 MW additional చేసి, మన సింగరేణిలో 70 లక్షల మెట్రిక్ టన్ additional తీసుకువచ్చి, కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు mine రావాలన్నారు. ఒక mine allot అయినా, minimum three years పడుతుంది. Hydraulic Clearance, Forest Clearance and Geological Clearance ఇవన్నీ వచ్చేవరకు minimum three years పడుతుంది. కాని మనం అయిపోతుంది, అయిపోతుంది అని చెబుతున్నాం. నిన్న పేపర్లో వచ్చింది. ఇప్పుడే మంత్రిగారు అన్నారు. PFC నుంచి పవర్ మనకు 15,000 రాబోతుంది అని. మన పెట్టుబడి అడుగుతున్నారు. 20% net cash పెట్టమని అడుగుతున్నారు. MOU conditions లో అవి కూడా ఉంటాయి. మనకు MOU ఒకటే కనిపిస్తుంది. కాని లోపలి conditions లో 20% మనం డబ్బులు కట్టాలంటే మనకు ఉన్నదే రూ. 1,300 కోట్లు. మరి PFC వారికి ఎక్కడినుంచి ఇస్తారు, రేపు REC నుంచి లోన్ తీసుకుంటే ఎక్కడినుంచి ఇస్తారు? ఇవన్నీ కూడా వాస్తవాలకి చాలా దూరంగా ఉంది. కాబట్టి నేను ఎవర్నీ విమర్శించడం లేదు.

آپ نے کہا ہمارا جو تعاون ہے as a Power Minister اور جو کیا تھا as a Coal Minister آپ جب بھی بلائیں گے، ہم دیں گے مگر ہمیں جو بتایا جا رہا ہے allocation of funds جو ہے اس کے ذریعہ یہ ممکن نہیں ہے۔ یہ صرف سننے کے لئے اچھا ہے لیکن اس کے لئے نہیں ہے۔

దానివల్ల ఇది సాధ్యం కాదు. ఇది కేవలం మాటలకు, వినడానికి బాగుంటుంది.

అధ్యక్షా, Agriculture తరువాత Welfare is more important. SC, ST and BC minority కాని విచిత్రమేమిటంటే SC, ST Sub-Plan చేసినామని భారతదేశమంతా ప్రచారం చేసుకున్నాము. కాని ఇక్కడ లెక్క చూస్తే, allocation అయిన డబ్బులో కేవలం 15% SC ల మీద ఖర్చయింది, 18% ST ల మీద ఖర్చయింది. నేను అడిగేది ఏమిటంటే as per SC Sub-Plan, Deputy Chief Minister గారు కూడా ఇక్కడే ఉన్నారు, మీరు కూడా వెనుకబడిన community కి సంబంధం ఉంది కాబట్టి, lapse అయిన నిధులని, మిగలిపోయిన funds ని carry forward చేస్తామని చెప్పారు.

میں نے پوچھا کہ اقلیتوں کے لئے جو 1,030 کروڑ مختص کئے گئے ہیں وہ خرچ نہیں ہو سکے۔ آپ بول رہے ہیں کہ شبیر بھائی میں بول رہا ہوں کہ یہ جو رقم بچ جائے گی اس کو ہم carry forward کریں گے۔ میں یہ یاددلانا چاہ رہا ہوں۔

గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినదానిని మీరు పాటించండి. Finance Minister గారికి చెప్పండి. చెప్పి, Appropriation Billలో ఈ SC, ST, BC, Minorities budget లో ఏమి మిగిలిపోయిందో, ఖర్చు చేయలేకపోయిన amount ను carry forward చెయ్యండి. నేను తప్పుపట్టడం లేదు.

اس سال کی بی سی سرکار بھی IAS & IPS Officers کی تعیناتی نہیں ہو سکا۔ میں چاہتا ہوں کہ last year کا amount جو ہے اس کو carry forward کر کے آپ Welfare کو ان کو دیجئے۔

ఈ రోజు వరకు 24% మాత్రమే ఖర్చు పెట్టారు. నెలాఖరు వరకు 30, 35% కంటే ఎక్కువ ఖర్చు చెయ్యలేరు. ఇకపోతే BC లు more than 50% ఉన్నారు. రూ.2,000 కోట్లు ఎక్కడ సరిపోతాయి? Very negligible amount. కాబట్టి వారి డబ్బులు పెంచి, carry forward చెయ్యాలని తమరి ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను. అలాగే SC, ST లకు మూడు ఎకారాల land అన్నారు. కాని దానికి allocation only one thousand crores పెట్టారు. అది ఎంతవరకు సరిపోతుంది. మనకు పది లక్షల ఎకరాలు కావాలి. కాని మన దగ్గర వెయ్యి కోట్లు పెట్టారు. అలాగే Housing double bed room అన్నారు. అల్లుడొస్తే ఎక్కడ ఉండాలి, బర్రెని ఎక్కడ కట్టాలి అన్నీ చెప్పారు కాని, ఇప్పటివరకు ఏదీ లేదు. బర్రె ఎక్కడ కట్టాలో మీరే చెప్పండి, అల్లుడొస్తే ఏ ఇంట్లో పెట్టాలో మీరే చెప్పండి. ఆ విషయాలలో amount is very less ఉంది అధ్యక్షా. అలాగే అమర

వీరుల గురించి. రెండువేలని on record అందరు నాయకులు చెప్పారు. కాని చివరికి **459** అని చెప్పారు. ఇప్పుడేమో budget లో **480** అన్నారు. O.K. సంతోషం. వారికైనా కనీసం పూర్తిగా ఇచ్చినారా అధ్యక్షా? కేవలం పది లక్షలు ఇచ్చినారు. Job ఏమయింది, ఇల్లు ఏమయింది, land ఏమయింది? వారికి ఏమేమి additional గా ఇస్తామన్నారో, దానిలో ఒక్కటి కూడా చెయ్యలేదు. నా కామారెడ్డి Constituencyలో కరీం అనే వ్యక్తి, జై తెలంగాణ అని train దగ్గర పడిపోతే, ఆ dead body తీసుకువచ్చి, తెలుగుదేశం MLA ఇంటిదగ్గర పెడితే, అదే దినం ఆ తెలుగుదేశం MLA resign చేసి, TRS లో చేరాడు. లిస్టులో చనిపోయిన ఉద్యమకారుడి పేరే లేదు. నేను కలెక్టరుగారికి చెప్పాను.

ارے کلکٹر صاحب، کریم کا نام ہی نہیں ہے۔

**12%** reservation for the Muslim, **12%** reservation for the S.T అన్నారు. గతంలో **11%** Muslim population అన్నారు, తరువాత printing wrong అన్నారు. మరల ఇప్పుడు గవర్నరుగారి ఉపన్యాసంలో ఆ పదమే లేదు. Deputy Chief Minister గారు ఏమంటారంటే

ہمارے ڈپٹی سی ایم صاحب بول رہے ہیں کہ ہم لوگ وہ بھول گئے۔

ఒకసారి Governor గారు read out అయిపోయిన తరువాత అది public property అయిపోతుంది. దయచేసి కొంచెం ఎక్కడన్నా మాట్లాడేటప్పుడు అనుభవంతో, లేదా కనుక్కొని చెప్పండి కాని, గవర్నర్ గారి read out అయిపోయిన తరువాత

ہم ڈال دیں گے اس میں، ہم لکھا دیں گے اس میں۔ صرف ایسا بول دینے سے کیسے ڈال سکتے، کیسے لکھا سکتے؟

ఇప్పుడేమన్నారంటే Commission వేసారు. విచిత్రం ఇది. Commission Backward Class Act నుంచి వేస్తే, Supreme Court ఏమన్నది? ఏ కులాన్నైనా కలపాలంటే, లేదా తీసేయ్యాలంటె Centralలో Backward Class Commission, State లో B.C. Commission వేసుకోండి అన్నారు. వారికి Civil Court Rights ఇచ్చినారు. కాని మీరు Permanent Commission వెయ్యకుండా, ఒక IAS Officer ని నియమించారు. Commission for Inquiry Act, **1952** క్రింద వేసినారు. ఒక చోట firing జరిగింది, లాఠీ చార్జి జరిగింది, ఆ Act క్రింద ఈ కమిషన్ వేసారు. వారు ఏమి చెయ్యగలుగుతారు.

ان کو کوئی sanctity نہیں ہے، ان کو کوئی requirement نہیں ہو سکتا ہے۔ آپ کو اگر کچھ کرنا ہی ہے تو ایس سی، ایس ٹی کمیشن قائم کرو، Backward Class, Retired or Sitting Commission کا قائم کرو، ہائی کورٹ کے جج کا تقرر کرو، 12% تحفظات ہم کیسے یقینی بنا سکتے ہیں، ان سے مشورہ لو، ہم کیسے نہیں کر سکتے وہ بھی ان کے ساتھ۔۔۔

ఇకపోతే Water Grid, Detailed Project Report ఎక్కడ ఉంది? వర్షాలు లేవు. చెరువులు ఎండిపోయినయి. గుంటలు ఎండిపోయినయి.

زمین میں پانی نہیں ہے، بورویلس پورے سوکھ گئے۔

ఇవ్వాళ విచిత్రం ఏమి ఉందంటే, మా నియోజక వర్గంలో రైతులు సార్ ఏడు గంటలు కరెంటు ఇవ్వండి, పగలే ఇవ్వండి, రాత్రి పాములు కరుస్తాయి అన్నారు. ఇప్పుడేమంటున్నారంటే ఒక్కసారే ఏడుగంటలు వద్దంటున్నారు. ఎందుకీ మార్పొచ్చిందంటే

صاحب! بور میں پانی نہیں ہے، ایک گھنٹہ ہوتے ہی بند ہو جا رہا ہے۔ اب سات گھنٹے برقی لے کر ہم کیا کرتا؟ اس کو instalment میں کرو، تین گھنٹے، چار گھنٹے۔

గతంలోనేమో **3,4** గంటలు ఇస్తుంటే ధర్నాలు చేసారు. నేను పవర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడే నా మీదనే ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు జరిగాయి. కాని ఇప్పుడు వారే వచ్చి చెబుతున్నారు

ہم لو دو دیا ہیں spells میں دو، پانی نہیں ہے۔

ఇప్పుడేమో Water Grid అంటున్నారు. ఎక్కడ ఉంది water grid? ఆకాశంలోనా, భూమి మీదనా లేక పాతాళంలోనా? మాకు ఎక్కడా కనిపించడం లేదు. ఎండాకాలం very severe గా ఉంది. నేను అంటున్నాను water grid ఎక్కడ పెడుతున్నారు, ఆ Detailed Project Report ఎక్కడ ఉంది, దాన్ని త్వరగా start చెయ్యమంటున్నాం. మీరు ఎన్ని వేల కోట్లన్నా పెట్టండి. మన తెలంగాణ బిడ్డలకే పెడుతున్నాం. మేము దాంట్లో objection చెయ్యడం లేదు. కాని start చెయ్యండి. ఎక్కడో ఒక చోట నుంచి మొదలు పెట్టండి. నేను కామారెడ్డికి **95** Km. నుంచి తీసుకువచ్చా. KCRగారు Lower Manner Dam నుంచి సిద్దిపేటకు నీళ్లు తీసుకువచ్చారు. రెండూ very successful గా జరుగుతున్నాయి. మన నల్గొండకు fluoride తీసుకువచ్చాము.

ارے اس کو لوگ کی مر رہی ہے تو یہی دال کھا رہا۔ ارے نہیں ہم پانی دیتے، کب دیتے، پانی مرنے کے بعد دیتے؟ ابھی اس کو۔

Mission Kakatiya. చాలా ఆలస్యం చేసినారు. Day one నుంచి చెరువులు, చెరువులు అన్నారు. ఇంకా టెండర్ల ప్రాసెస్ జరుగుతున్నది. జూన్‌లో వర్షాలు మొదలవుతే, ఈ పనులు ఎలా చేస్తారు అధ్యక్షా? అప్పుడు అవినీతికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఒక బిల్డింగ్ కడితే, ఎప్పుడన్నా enquiry చెయ్యవచ్చు. రోడ్ వేస్తే మనం ఎప్పుడన్నా వెళ్లి, quality control చెయ్యవచ్చు. ఈ చెరువులకి ఏం చేస్తాం సార్? చెరువులో నీళ్లొచ్చిన తరువాత

میں پورا کام کر دیا، ایک ہزار tractors کے جا کر وہاں ڈال کر آ گیا۔

లెక్క లేదు, పత్రం లేదు. ఎందుకంటే నీళ్లొచ్చేస్తాయి. అలాంటి టైంలో మీరు ఇంకా తొందరగా చెయ్యాలి. మేము గతం నుంచి అంటున్నాం. ఏమి కాకతీయానో ఏమిటో . ఇది కొత్తదేమీ కాదు. చిన్నప్పటి నుంచి చూస్తున్నాం. కుంటల నుంచి, చెరువుల నుంచి బండ్లు కట్టుకుని, మట్టి తీసుకొచ్చి మా పొలాలలో వేసుకునే వాళ్లం. ఎరువుగా వాడుకునే వాళ్లం.

KG to PG అన్నారు. అది ఎక్కడికి పోయిందో. ముఖ్యంగా Universities. Nine Universities ఉన్నాయి మన తెలంగాణలో. వీటిలో ఏడింటికి Vice-Chancellors లేరు. ఉస్మానియాకి, కాకతీయకి, నిజామాబాద్‌లో ఉన్న తెలంగాణ Universityకి Vice-Chancellors లేరు. అలాగేమహాత్మా గాంధీ యూనివర్సిటీకీ ఉప-కులపతి లేరు. ఇది ఎట్లా అధ్యక్షా? VC లేకపోతే పిల్లలు గల్లి, గల్లి అయిపోతారు. కాబట్టి ఎవరిని వేస్తారో వెయ్యండి. త్వరగా Vice-Chancellors ని నియమించండి. అలా వేసేటప్పుడు కూడా SC, ST, BC, Minoritiesని దృష్టిలో పెట్టుకోండి. వారికి కూడా న్యాయం జరిగేటట్లుగా వేయండి. Universities కి డబ్బులు కేటాయించడంలో కూడా చాలా అన్యాయం జరిగింది. ఉస్మానియాకి World Top University అని పేరు రావాలి. అలాగే కాకతీయకి World top University అని పేరు రావాలి. Oxford, Harvard Universitiesల మాదిరిగా మనUniversities కి పేరు రావాలి. ఆ విధంగా వీటిని improve చెయ్యండి.

آپ Vice Chancellor کا تقرر ابھی نہیں کر رہے ہیں۔ میں آپ سے گزارش کر رہا ہوں کہ آپ فوری Vice Chancellor کا تقرر کیجئے اور دوسرے محکموں میں بھی تقررات کیجئے۔ میں آپ کا زیادہ وقت لئے بغیر کہوں گا کہ کانگریس پارٹی نے پہلے بھی 2014-15 میں doubt express کیا تھا۔

ఇప్పుడు కూడా తమరి ద్వారా ప్రభుత్వానికి మా doubt express చేస్తున్నాము. ఇది రూ.1,15,000 కోట్ల బడ్జెట్‌గా, కేవలం వినడానికే బాగుంది కాని, పనికి రాదు. కాని మేము ఆశిస్తున్నాము. We hope మీరు చెప్పినవన్నీ చేస్తారని ఆశిస్తూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సభావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, ఈ యొక్క బడ్జెట్ పైమాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన ముఖ్యమంత్రిగారు ఆ నాడు ఉద్యమంలో ఆదిలాబాద్ నుండి ఆలంపూర్ వరకు కోదాడ నుండి కంటి నారాయణ్‌ఖేడ్ వరకు ప్రజల గుండె చప్పుడు తెలుసుకోవడానికి, అలాగే ఈ నాటి బడ్జెట్ బడుగు, బలహీన వర్గాల వారికోసం శ్రీ ఈటల రాజేందరన్న శాసన సభలో ప్రవేశ పెడితే, జ్యోతిరావు పూలే లెక్క మాకు అనిపించింది. అదే విధంగా కౌన్సిల్‌లో కడియం శ్రీహరిగారు దళిత వర్గానికి చెందినవారు డిప్యూటి సి.ఎం. ఈ యొక్క సభలో బడ్జెటు చదువుతూ ఉంటే మాకు బాబు జగ్‌జీవన్‌రాం, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లెక్క మాకు కనిపించింది. ఇది బడుగు, బలహీ న వర్గాల వారి బడ్జెట్. ఇది గిరిజనులది, షెడ్యూల్ కులాలది, విద్యార్థులది, ఉద్యోగులది, పత్రికా మిత్రులది, పోలీసులది, కళాకారులది, చిత్రకారులది, మరియు మైనారిటీల సంక్షేమానికి సంబంధించినది. ప్రజా రంజకమైన ఈ బడ్జెటుని స్వాగతిస్తూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన బంగారు తెలంగాణ రాష్ట్రం ఈ సంవత్సరం రూ.1,15,689 కోట్ల బడ్జెటుని ప్రతిపాదించడం గర్వకారణం. ఈ ఘనత మన తెలంగాణ ప్రజలది మరియు మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను. ఆంధ్రప్రదేశ్ బడ్జెటు రూ.1,13,000 కోట్లు మాత్రమే. అంటే దాదాపు రూ.2,640 కోట్ల రూపాయలు మన తెలంగాణ బడ్జెటు ఎక్కువ అధ్యక్షా. ఈ రోజు ఆదాయము, మైనస్ ఖర్చు = మిగులు. ఈ మిగులు బడ్జెటు మన రాష్ట్రంలో రూ.500 కోట్లు ఉంది అధ్యక్షా. 1956 లో మన రాష్ట్రం వద్దురా బాబు అన్నప్పుడు, తెలంగాణలో కలిపినప్పుడు నవంబర్ 1956లో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఈ తెలంగాణ. సమైక్య రాష్ట్రంలో మేమూ పనిచేసాం. అయిదు వందల కోట్ల మిగులు బడ్జెటు ఇచ్చామని చెప్పడం జరిగింది.

3.20 మ. అధ్యక్షా, ఈ రోజు మన ఆదాయం-ఖర్చు=మిగులు. ఆరోజు మిగులుబడ్జెట్ మన రాష్ట్రంలో రూ.500కోట్లు ఉంది. 1956లో మన రాష్ట్రం వద్దురా బాబు అన్నప్పటికీ, తెలంగాణలో కలిపినప్పుడు నవంబరు 19, 1956లో మిగులు బడ్జెట్ ఉన్నది ఈ తెలంగాణ రాష్ట్రం. సమైక్య రాష్ట్రంలో మేము పనిచేశాము. రాష్ట్రం వదిలేసి వెళ్ళిపోతూ, రూ.500కోట్లు ఇచ్చామని చెపుతున్నారు. కానీ, ఆరోజు ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రలో కలిపినప్పుడే ఈ రాష్ట్రంలో రూ.500కోట్లు మిగులుంది. గాలికి గడ్డపారలు లేస్తాయా? లేవవు. గాలికి పుల్లు లేస్తాయి కానీ, గడ్డపారలు లేవవు. తెలంగాణ ఆదాయం, ఖర్చు కాలేదని ఆరోజులో మన నిధులు మనకు రావాలని, మన నీళ్లు మాకు రావాలని, మా ఉద్యోగాలు రావాలని 14 సంవత్సరాలు పోరాటం చేసిన మహనీయులు కేసిఆర్‌గారు ఈ సమైక్య

రాష్ట్రంలో దోపిడీకి గురవుతున్నది ఈ రాష్ట్రం అని చెప్పారు. శ్రీరాముడికి 14 సంవత్సరాలు వనవాస కాలం. అలాగే 12 సంవత్సరాలు వనవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం పాండవులకు అయితే, మన ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రజలకు 14 సంవత్సరముల వనవాస కాలం అయిన తరువాత ఈ రాష్ట్రం సాధించాము. దీనిని సాధించినందుకు మా కేసిఆర్ గారిని అభినందించాలి. ఇందులో వాస్తవాలు మనం మాట్లాడుకోవాలి. ఇచ్చింది మాత్రం శ్రీమతి సోనియా గాంధీ గారు ఇచ్చినా, తెచ్చింది ఎవరో అనేది మీరు చెప్పాలి. మేమయితే గర్వంగా చెపుతున్నాం. మాకు తెలంగాణ ఇచ్చింది శ్రీమతి సోనియాగాంధీ గారే, తెచ్చింది మాత్రం మా కేసిఆర్ అని ధైర్యంగా మేము చెపుతున్నాం కానీ మీరు చెప్పడం లేదు. ఆ బాధ్యత మీ పైన ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

చావు అంచుల దాకా వెళ్ళి, సర్కారు తెచ్చుకున్నాం. మన ముఖ్యమంత్రి ఆ రోజు చావు నోట్లోకి వెళ్ళినపుడు మేడం ఆ రోజు అర్ధరాత్రి తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే, సమైక్య నాయకులు ఆ రోజు ఏం చేశారో మనందరికీ తెలుసు. తరువాత మన ముఖ్యమంత్రి నిరాహార దీక్ష చేయడం జరిగిందో, దాని తరువాత కేంద్ర ప్రభుత్వం కదిలి, సర్కారు తెల్చుకునే విధంగా వచ్చింది. సంక్షేమం, వ్యవసాయం, పరిశ్రమల గురించి ఖర్చు పెట్టే కేసిఆర్ లెక్కలు దీనికి ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే, మాకు బాధ వేస్తోంది. వాస్తవాలను ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుకోవాలి. ఈరోజు ఈ విధంగా మాట్లాడడం సరి కాదు.

నాకు ఒక కథ గుర్తుకు వస్తోంది.

شبیر علی بولے: ادھر سے ملا ادھر سے ملا ادھر سے ملا ادھر سے ملا نام ہے عبدالرحیم۔

ఆ రోజు మహారాష్ట్రలో 20 లారీల సిమెంటు కుంభకోణం జరిగితే, మన డా.సి. నారాయణ రెడ్డి వ్రాశారు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఫార్మర్ యూనియన్ మినిష్టరు చనిపోయారు. మీరు కథ చెప్పండి కానీ చనిపోయిన వ్యక్తి పేరు దయచేసి చెప్పకండి.

మిస్టర్ ఛైర్మన్ : హౌజ్‌లో లేని వ్యక్తి పేర్లు తీసుకురావద్దు.

శ్రీ ఎస్.రాములునాయక్ : అధ్యక్షా, ఈ 10 సంవత్సరాలలో

کدھر سے ملا یہ تم نہیں آیا صاحب۔

అందు గురించే వారు అక్కడ కూర్చున్నారు. ఈరోజు 10 జిల్లాల రైతులు 23 జిల్లాలలో ....

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా అన్యాయం, ఒక కోర్టు ప్రూవ్ చేయలేదు, ఒక న్యాయ వ్యవస్థ లేదు, మీకు చక్కటి గారడి విద్య తెలుసు. ఆరోపణలు చేయవద్దు. ఇచ్చిన తెలంగాణ మేము అయినప్పటికీ, మీరు చక్కగా ఓన్ చేసుకుని, అధికారంలోకి వచ్చారు. ఓ.కె. ఇప్పుడు చక్కగా పరిపాలించండి. కానీ, 10 సంవత్సరముల దోపిడీ, అవి చేయలేదు, ఇవి చేయలేదు అనడం మంచి పద్ధతి కాదు. ఇది పెద్దల సభ. కొంచెం హుందాగా మాట్లాడండి.

శ్రీ ఎస్. రాములు నాయక్ అధ్యక్షా, 13 జిల్లాల సంక్షేమం కొరకు రూ.8,000కోట్లు పెట్టారు. 10 జిల్లాల సంక్షేమం గురించి రూ.4,000 కోట్లు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిదే. ఈరోజు 23 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాము. తెలంగాణ వచ్చిన తరువాత ఈ రోజు వ్యవసాయం గురించి రైతులకు రూ.35,56,600మంది రైతులకు సంబంధించిన 15,000కోట్లను మాఫీ చేసినది ఈ ప్రభుత్వం. 2014-15 సంవత్సరాలలో 4,250కోట్ల ఋణమాఫీ చేశాము. అంతేగాకుండా, రూ.16,214.52 కోట్లతో క్రొత్త ఋణాలు ఉన్నాయి. 31,24,350 మంది రైతులకు ఋణాలు ఇప్పించింది ఈ ప్రభుత్వం. గతంలో ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వమని మా తెలంగాణ సభ్యులు ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి ఛాంబర్ దగ్గర ధర్నా చేశారు. ఆరోజు మా వ్యవసాయ శాఖ మంత్రి అక్కడే ఉన్నారు. ఆరోజుల్లో ఆయన వ్యవసాయ శాఖ మంత్రి కాదు. ఇన్‌పుట్ సబ్సిడీ సుమారు రూ.403కోట్లు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిదే. ఎర్రజొన్న రూ.11.50 లక్షల కోట్లు బకాయి ఉంటే, నిజామాబాద్‌లో రైతుల మీద ఫైరింగ్ వరకు వచ్చింది. ప్రస్తుతం మన ప్రభుత్వం అటువంటి బకాయిలన్నీ తీసివేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, పారిశ్రామిక విధానాలు ఏవైతే చేపడుతున్నాయో, ఈ రాష్ట్రం ఎక్కడలేని విధంగా వారు బాగుపడాలనే ఉద్దేశంతో, పాలక వర్గాలకు చెందిన పాలకులు కూడా ఎస్సీ, ఎస్టీలను టాటా బిర్లాలుగా చేస్తామని అన్నారు. కానీ, 10 సంవత్సరాలలో టాటా బిర్లాలుగా కాకుండా, వారిని టాటా, బిర్లా బికారీలుగా చూడడం జరిగింది. కానీ, నిరుపేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు ఇచ్చింది. సుమారు 11 లక్షల మంది విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని, గత సంవత్సర బకాయిలను చెల్లించింది.

ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని గిరిజనులకు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు, నిరుపేద కుటుంబాలకు కట్నం ఇచ్చుకోలేని పరి

స్థితుల్లో ఉంటారో, వారి కుటుంబాలకు సుమారు రూ.50,000లు ఇస్తోంది. మీ ద్వారా ఈరోజు షెడ్యూల్డు కులాలు,15.4శాతం ఉన్న ప్రజలను సమైక్య రాష్ట్రంలో వారి సంక్షేమం కోసం కానీ, ఎటువంటి అభివృద్ధికి వారిని నోచుకోనివ్వకుండా కేవలం వారిని ఓటు బ్యాంకుల గానే వాడుకున్నారు. ఈ 60 సంవత్సరాలలో ఎస్సీ, ఎస్టీలను ఎన్నడూ చూడని విధంగా మా ప్రభుత్వం వచ్చిన తరువాత దళితులకు సుమారు 3 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా ఈ విధంగా చేసిందా? గతంలో ఇచ్చిన భూములన్నీ తొండలు తిర గని భూములు మాత్రమే ఇచ్చారు. ఇది మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గిరిజన తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయ నున్నారు. ఈ సమైక్య రాష్ట్రంలో ఎన్నడూ కొమరం భీం గారిని ఎన్నడూ పట్టించుకోలేదు. ఆ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు, భూముల కోసం సుమారు రూ.25,000కోట్లు ఈ ప్రభుత్వం కేటాయించింది. అలాగే ఐటిడిఏ తరహాలో గిరిజన సంక్షేమానికి 2015-16లో రూ.2,878 కోట్లు బడ్జెటులో ప్రతిపాదించడం జరిగింది. బంజారాహిల్స్‌లో సుమారు 500 గజాల జాగా కావాలన్నా, ఇది మాది అని చెప్పుకోవ డమే తప్ప, ఈ ప్రభుత్వం ఒక ఎకరా భూమిని రెండున్నర కోట్ల రూపా యలు, ఆదివాసీ భవన్‌కి ఈ ప్రభుత్వం ఇచ్చింది. గత ప్రభుత్వంలో సేవాలాల్ మహరాజ్ జయంతి గురించి ఎవరికీ తెలియదు. కానీ, ఈ రోజు ఆయన జయంతికి సుమారు ఒక కోటి రూపాయలు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈవిధంగా చెపుతూ పోతూ ఉంటే, ఇంకా చాలా ఉన్నాయి. నాకు ఇచ్చిన సమయాన్ని వృధా చేయ కుండా మాట్లాడతాను.

మైనారిటీలకు సంబంధించి సుమారు రూ.1,100కోట్లు ఇవ్వడం జరిగింది. క్రిస్టియన్ల గురించి సమైక్య రాష్ట్రంలో ఎన్నడూ మాట్లాడడం జరగలేదు. అలాగే, అజ్మీర్ దర్గాకి తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది భక్తులు వెడుతూ ఉంటారు, ఎప్పుడన్నా గత ప్రభుత్వాలకు ఆలోచన రాలేదు. కానీ, తెలంగాణ ప్రభుత్వం ఈ బడ్జెటులో సుమారు రూ.5కోట్లు ఇచ్చింది. అలాగే, ఇక్కడ జహంగీర్ పీర్ దర్గా చాలా పవి త్రమైనది. దానికి వచ్చే బడ్జెటులోనైనా కనీసం రూ.5 కోట్లు కేటాయిస్తే తెలంగాణ ప్రజలను మనం గౌరవించినట్లు ఉంటుంది.

బీడీ కార్మికులకు సంబంధించి చూసినట్లయితే, నేను లేబర్ డిపా ర్టుమెంటులో కొంతకాలం పనిచేశాను, నేను వారికి నాయకుడిగా ఉన్నాను. బీడీ కార్మికులు, అసంఘటిత కార్మికులన్నా గత ప్రభుత్వా లు ఎన్నడూ వారిని పట్టించుకోలేదు కానీ, మా ప్రభుత్వం వారికి రూ.1,000లు కేటాయించింది. అలాగే ఆహారభద్రతకు సంబంధించి గతంలో కంటే మరొక కేజీ అదనంగా బియ్యాన్ని వారికి సరఫరా చేయడం జరిగింది. ఈరోజు సకల జనుల సమ్మెలో మీరు పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మరువలేనిది.

మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని ఒకటే కోరుతున్నాను. గతంలో సకల జనుల సమ్మె సందర్భంగా 40రోజుల పాటు ఆర్టీసి బస్సులు నడపలేదు. సమ్మెలో పాల్గొన్న వారికి జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సమగ్ర కుటుంబ సర్వే జరిగినప్పుడు 9.44శాతం గిరిజనుల జనాభా వచ్చిందని అన్నారు. ఈరోజు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చి, ప్రస్తుతం ఉన్న 6 శాతం రిజర్వేషన్ పాటిస్తే గిరిజనులకు అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు ఏదైతే 9.44 శాతం గిరిజన జనాభా ఉందని తేలిందో దాని ప్రకారం గిరిజనులకు 9.44శాతం రిజర్వేషన్‌తో నోటి ఫికేషన్లు ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.నాకు ఇచ్చిన ఈ అవకాశానికి మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, బడ్జెటు పైన ప్రసంగించడానికి నాకు అవకాశం ఇచ్చిన గౌరవ ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు తెలియజే స్తున్నాను. ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాన్ని సైతం లెక్కచే యకుండా పోరాడిన కెసిఆర్ గారి యొక్క కృషి వల్ల ఈ రోజు తెలంగా ణ సాధించుకోవడం జరిగింది. ఇది చాలా చక్కటి బడ్జెట్. కెసిఆర్ గారి ఆలోచన మేరకు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ ఈటల రాజేంద్రగారు శాసనసభలో ప్రవేశపెట్టారు. శాసన మండలిలో గౌరవ డెప్యూటీ (ఛీ)ఫ్ మినిస్టరు పెద్దలు కడియం శ్రీహరి గారు ప్రవేశపెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంత చక్కటి బడ్జెట్ ప్రవేశపెట్టి నందుకు సభ్యులు షబ్బీర్ ఆలీ గారు ఏ ఒక్కదానిని ప్రశంసించలేక పోవడం నాకు బాధ కలుగుతోంది. ఈరోజున మిషన్ కాకతీయ కార్య క్రమం చేపట్టి, స్వయంగా వారి జిల్లాలోనే ముఖ్యమంత్రిగారు పునాది రాయి వేయడం జరిగింది. అటువంటి కార్యక్రమంలో ముఖ్యమంత్రి సైతం తట్ట మట్టి మోసి ఆ పనులను ప్రారంభించడం జరిగింది. ఎన్ని సంవత్సరాల నుంచో కాకతీయుల కాలంలో చేపట్టిన చెరువులు గంగా ళంలా ఉండే చెరువులు తాంబళాలుగా మారిపోయాయి. వాటిని

ఈ మిషన్ ద్వారా పునరుద్ధరించి, అభివృద్ధి పరచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమం పేద, బడుగు, బలహీనవర్గాల వారికి ఎంతో మేలు కలుగుతోంది. ఎందుకంటే, ఆ చెఱువులలోని మట్టి ద్వారా పంటపొలాలు అభివృద్ధిలోకి రావడం, చెఱువు గట్ల మీద తాటిచెట్ల వలన కల్లు గీత కార్మికులు అభివృద్ధి చెందడమే కాకుండా, లాభం జరగడానికి అవకాశం ఉంది. బెస్తవారికి చెఱువులలో చేపలు పట్టుకోవడానికి, చాకలి వారికి బట్టలు ఉతకడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా ఎన్నో సౌకర్యాలు మిషన్ కాకతీయ ద్వారా చేరుతున్నాయి. దాదాపు చెఱువులలో 290 టిఎంసిల నీటిని కాపా డుకునే అవకాశం ఉంది. అటువంటి చక్కని అవకాశాన్ని ఈ ప్రభుత్వం చేపట్టినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

వాటర్ గ్రిడ్ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆయనకు ఎంత ధైర్యం, కార్యదీక్ష లేకపోతే నాలుగు సంవత్సరాలలో ఈ వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి నల్లా సౌకర్యం ఏర్పాటు చేయక పోతే ఎన్నికలలో పోటీ చేయనని చెబుతారు? ఆయనకు ఎంత పట్టు దల ఉంటే, ఆ మాటలను సభలో చెపుతారు. ఒక పని చేయాలనే తపన ఉండాలి. మినరల్ వాటర్ మనం త్రాగుతున్నాం. ఒక లీటరు సుమారు రూ.150లు అవుతోంది. త్రాగునీరు సరిగ్గా లేకపోవడం వలన ఎన్నో జబ్బులు పేద, బడుగు, బలహీన వర్గాలకి రావడం వలన వారికి కూడా స్వచ్ఛమైన నీరు అందించే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్య మంత్రిగారు చాలా ప్రిస్టీజియస్ ఇష్యూగా తీసుకున్నారు. ఆయన ఈ సభలోనే చాలా విషయాల మీద ప్రతిపక్ష నాయకులు మాట్లాడినా, అన్నింటికి సవివరమైన సమాధానాలు చెప్పారు. అలాగైపై కార్యక్ర మాల కోసం హడ్కో నుంచి రూ.10వేలకోట్లు తీసుకుంటున్నాం . మిగతా ఆర్థిక సంస్థల నుంచి కూడా టైఅప్ ఉంది. నిధులను తీసుకు వచ్చి పలు పనులు చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి ఒక లక్ష్యం ఉంది.

అదేవిధంగా, విద్యుత్తుకు సంబంధించి చూసినట్లయితే, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత, 9 మాసాల కాలంలో విద్యుత్తు గతంలో ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉందో చెప్పారు.

3.40 మ. అధ్యక్షా, నేను కూడా ఒక రైతునే, బావుల దగ్గరకు వెళ్లి విద్యుత్తు సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగితే, ఏమీ లేవని చెబుతున్నారు రైతులు. పోయిన సంవత్సరం పత్తి పంటలు ఎండిపోవడంతో రైతుల కళ్లల్లో నీళ్లు తిరిగాయి. కానీ, ఈసారి ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం చెప్పిన మేరకు విద్యుత్తు ఇవ్వడం జరుగుతోంది. గతంలో విద్యుత్తు కొరతతో పరిశ్రమల వారు ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయడం జరిగింది. కానీ, ఇప్పుడా ధర్నాలు లేవు. అంటే, పరిశ్రమలకు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతోంది. ప్రక్క రాష్ట్రం వారు మన రాష్ట్రానికి 53.89శాతం విద్యుత్తును సరఫరా చేసేదుండే కానీ, మనకు ఇవ్వడం లేదు. మమ్మల్ని అడగాలి కదా, మమ్మల్ని బ్రతిమిలాడండి అప్పుడు ఇస్తామని అంటున్నారు. అయ్యా, చట్టంలో ఏముందో మీకు తెలియదా, తెలంగాణాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఏమి చేస్తున్నారు. మీకు చీమూ, నెత్తురు లేదా. వారు మన రాష్ట్రానికి వచ్చి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో సభ పెడుతారు. కానీ, అక్కడా కూడా విద్యుత్తు విషయంలో సరైన సమాధానమివ్వరు. ఇక్కడి తెలుగుదేశం నాయకులు చప్పట్లు కొడుతూనే ఉంటారు. కానీ విద్యుత్తును ఎందుకు ఇవ్వడం లేదని అడుగరు. అందుకని మీరు చేస్తున్న దానికి ధీటుగా మేము జవాబు ఇస్తామనే విధంగా ఇప్పుడు మీరు ఇచ్చినా మేము తీసుకునే పరిస్థితి లేదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది.

ఈరోజు వచ్చిన వార్తా విషయాలు చూసుకుంటే, Power Finance Corporation వారు రూ.17,500కోట్లు ఋణం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. మనకు వంద శాతం power finance వచ్చే విధంగా రాష్ట్ర విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచుకునే పరిస్థితిలో భాగంగా వరంగల్ జిల్లాలోని భూపాలపల్లిలో విద్యుత్తును పెంచుకుంటున్నాము. ఆ రకంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అనునిత్యం విద్యుత్తును పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క ప్రాజెక్టు పూర్తి కావడానికి దాదాపు 6 సంవత్సరాలు పడుతుందని గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అంటున్నారు. కానీ, ఇప్పుడు ఆ విధంగా కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని చూస్తున్నారు.

ప్రస్తుతం నాకున్న సమాచారం మేరకు గతంలో విద్యుత్తు మిషనరీల గురించి కొందరు బిహెచ్ఈఎల్‌లో ఆర్డర్ ఇవ్వడం జరిగింది. కానీ, వారు ఆ ఆర్డర్ రద్దు చేసుకోవడంతో ఆ మిషనరీలు మిగిలిపోయాయని తెలిసింది. ఆ మిషనరీ మొత్తం మనకు రడీగా ఉంది. వాటిని ఇప్పుడు మన ప్రాజెక్టులకు వాడుకోవచ్చు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, రద్దైన మిషనరీ కేవలం 1080మెగావాట్లకి సరిపోయేది మాత్రమే. మీరు 19,000మెగావాట్లకి సరిపోయే మిషనరీ అంటున్నారు.

శ్రీ బి. వేంకటేశ్వర్లు : అధ్యక్షా, అందుకే నేను ఏమంటున్నానంటే, విద్యుత్తుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల మనం ముందంజలో వెళుతున్నామని చెబుతున్నాను. అందుకని ప్రభుత్వం యొక్క తొమ్మిది మాసాల కృషిని ప్రసంశించాలి. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం లేదని, రైతులు ఎక్కడా గగ్గోలు పెడుతలేరని తెలియజేస్తున్నాను. ఐఏఎస్ అధికారుల పంపకం కూడా చాలా కాలం పెండింగ్‌లో పెట్టి ఈ మాసంలోనే పూర్తి చేయడం జరిగింది. కమలనాథన్ కమిటీ ఉద్యోగుల పంపిణీ ఇప్పటికీ కూడా పూర్తి చేయలేదు. ఒకవేళ ఆ పంపిణీ పూర్తయితే దాదాపు రెండు లక్షల ఉద్యోగుల భర్తీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ని ఏర్పాటు చేసుకొని దానికి మంచి విద్యావేత్తను ఛైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగింది. ముఖ్యంగా ఆసరా పింఛనుల విషయం చూస్తే, గతంలో కేవలం రెండు వందలు మాత్రమే ఇచ్చేవారు. కానీ, ఇప్పుడు దానిని ప్రభుత్వం ఐదింతలుగా పెంచి రూ.1000/- ఇస్తోంది. అవి రాగానే పిల్లలు కూడా తల్లితండ్రులని మంచిగా చూసుకుంటున్నారు. వికలాంగులకు పింఛను రూ.1500/- అందజేయడం జరుగుతోంది.

మ్యానుఫెస్టోలో పొందుపరచనటువంటి కళ్యాణ లక్ష్మీ గానీ, షాదీ ముబారక్ ద్వారా గానీ వారికి రూ.51వేలు ఇవ్వడం ద్వారా వారి కళ్లలో ఆనందం చూడడం జరుగుతోంది. అదేవిధంగా పేద పిల్లలకు సన్నబియ్యం పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని ఎవరూ అడగలేదు. కానీ, సంక్షేమ వసతి గృహాల్లో సన్నబియ్యం సరఫరా చేయడం జరుగుతోంది. ఇటువంటి మంచి కార్యక్రమాలు ప్రతిపక్ష సభ్యులకు కనబడడం లేదా అని అడుగుతున్నాను.

ఎస్సీ/ఎస్టీలకు, మైనారిటీలకు, బిసిలకు అలాగే మహిళలకు అంగన్‌వాడి కేంద్రాలనుండి మంచి సరకులు పంపిణీ చేయడం జరుగుతోంది. మహిళలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ సాధనలో ఉద్యోగస్తుల పాత్ర గణనీయంగా ఉందని వారికి 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మండలం నుండి గ్రామాల్లోకి గానీ, మండలం నుండి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి గానీ రోడ్లు వేయడానికి రూ.5000కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. వ్యవసాయంలో పాలీ హౌజెస్‌కి గానీ, డ్రిప్ ఇరిగేషన్‌కి గానీ మంచి నిధులు కేటాయించుకోవడం జరిగింది. అదేవిధంగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో రూ.480/-కోట్లు కేటాయించడం జరిగింది. గుజరాత్ తరువాత తెలంగాణ రాష్ట్రమే ధనిక రాష్ట్రమని కేంద్రప్రభుత్వం తెలియజేయడం జరిగింది. ఈవిధంగా బంగారు తెలంగాణాగా మారడానికి ఈబడ్జెట్ సహకరిస్తుందని తెలయజేస్తూ సెలవు. జైహింద్, జై తెలంగాణ.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు(స్థానికసంస్థలు-హైదరాబాద్): అధ్యక్షా, తెలంగాణాలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత తెలంగాణాలోని ప్రజలందరు కూడా చాలా నిరాశాతో ఉన్నారు. బడ్జెట్ మీద ప్రజలందరూ ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వారి ఆశలన్నీ కూడా నిరాశలుగా మారిపోయాయి. ఈ బడ్జెట్ చూస్తూ ఉంటే, ఇది దొరల బడ్జెట్‌గా కనబడుతుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఆ మాట (దొరల బడ్జెట్) అంత సమంజసంగా లేదు. అది గౌరవ సభ్యులకే వదిలేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి, అలాంటి పదాలు వాడకండి.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : ఈ బడ్జెట్ వల్ల ధనికులకి, బడా బాబులకి, పారిశ్రామిక వేత్తలకి, కాంట్రాక్టర్లకు లాభం అవుతుందని చెబుతున్నాను. సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు పేద వర్గాలకు బడ్జెట్ ఉపయోగపడాలి, వారి జీవితాలను మార్చే విధంగా బడ్జెట్ ఉండాలి.

మిస్టర్ ఛైర్మన్ : మన మాటలు ఇతరులను బాధించకూడదు. దయచేసి, అలాంటి పదాలు వాడకండి.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, నేను చెప్పేదేమంటే, బడ్జెట్ వల్ల పేద వర్గాలకు ఉపయోగం లేదనేది నా ఆవేదన. ఏదేమైనా వినడానికి, చూడడానికి చాలా బాగుంది. పైన మిట, మిట - లోన లొట లొట లాగా ఉంది. చాలా గొప్పగా కోట్లలో బడ్జెట్ ఉన్నట్లుంది. కానీ, అందులో లోపలికి పోతే మాత్రం ఏమీలేదు. ఈవిధంగా బడ్జెట్ మొత్తం రూ.1,15,689కోట్లుగా చూపించారు. అందులో నాన్-ప్లాన్ క్రింద రూ.63,306కోట్లుగా చూపించారు. సాధారణంగా నాన్-ప్లాన్ క్రింద వేతనాలకి వెళ్లిపోతుంది. అసలైతే మనం ఖర్చు పెట్టాల్సింది దాదాపుగా రూ.52వేల పైచిలుకు. Non-plan Expenditure, Plan Expenditure కంటే ఎక్కువగా ఉంటే, అభివృద్ధి అంతా ఆగిపోతుంది. మనం ఏవిధంగానైతే అభివృద్ధి అవుతుందని ఊహించామో, అవిధంగా అభివృద్ధి కాని పరిస్థితి ఉంటుంది. 2014-15 బడ్జెట్ చూస్తే, దానిలో కూడా చాలా మోసం చేశారు.

Revised Estimates చూస్తే, బడ్జెట్‌కి revised estimates రెండూ కూడా same figures పెట్టినారు. మామూలుగా revised estimates ఎప్పుడైనా కూడా Budget Estimates కన్నా ఎక్కువైనా ఉంటుంది, తక్కువైనా ఉంటుంది. ఇది కేవలం ఏమాత్రం ఖర్చు పెట్టకుండా దానిని కప్పిపుచ్చుకోడానికి ఈబడ్జెట్ ఈవిధంగా తయారుచేసి ఉంటారని నాయొక్క భావన, నాయొక్క ఆవేదన.

గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు అన్నట్లుగా గతంలో ప్రవేశ పెట్టినటువంటి లక్షకోట్ల బడ్జెట్‌లో ఇప్పటివరకు కేవలం రూ.46వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ఇంకా మిగిలింది మనకు కేవలం పది రోజులు మాత్రమే. ఈ పది రోజుల్లో రూ.10వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా 50శాతం బడ్జెట్ నిధులు కూడా ఖర్చు పెట్టలేనటువంటి పరిస్థితి. దానివల్ల మనం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందని మనం ఆశించామో, దానికి చేరుకోలేక పోతున్నాము.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో అమరవీరులు ఎలాంటి త్యాగాలు చేశారో మనందరికీ విదితమే. గౌరవ ముఖ్యమంత్రి గారు ఊరూరా తిరిగి అందరిని ఆదుకుంటామని బాగా చెప్పారు. తాను అధికారంలోకి వచ్చాకా, అంతకుముందూ ఆయన చెప్పిన మాటలకి వ్యత్యాసం కనిపిస్తుంది. ఆనాడు తన ప్రసంగంలోనే దాదాపు రెండువేల మంది అమరులయ్యారని అన్నారు. అధికారంలోకి వచ్చాక కేవలం వారి సంఖ్య 450మంది మాత్రమే ఉన్నారని అంటున్నారు. వీరే కాకుండా 1969లో ఉద్యమం చేసిన వారి గురించి ఏమీ చెప్పలేదు. 1969 ఉద్యమంలో ధైర్యంగా ముందుకెళ్లి చాలామంది పోలీసు తూటాలకు బలయ్యారు. వారు ఆత్మహత్యలు చేసుకోలేదు. ప్రతి జిల్లాలో వారిని గుర్తించండని కలెక్టర్లందరికి ఆదేశాలిచ్చారు. కానీ, ఇప్పటివరకు ఒక్కరిని కూడా గుర్తించలేదు. మలిదఫా ఉద్యమమైనా ఇప్పుడు చనిపోయిన వారికి కేవలం రూ.10లక్షలు ఇచ్చి దులుపుకుంటా మంటే సరిపోదు కదా. ప్రభుత్వం వారందరికీ ఇల్లు, ఉద్యోగం, బీమా కల్పిస్తామని చెప్పింది. ఇవన్నీ ఇస్తే అందరికీ సంతోషం. వాటన్నింటిని ఇవ్వమని చెబుతున్నాము. మీరు చెప్పి వెనుకకు తప్పుకుంటున్నారని మేము ఆవేదన చెందుతున్నాము. కానీ, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం ఎంతవరకు సబబు. అందుకని అమరవీరులందరినీ గుర్తు పెట్టుకొని వారందరికీ సహకరించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

వ్యవసాయం మరియు వాటి అనుబంధ శాఖలను చూసుకుంటే, అందురూ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చామని చెబుతున్నారు. కానీ, నేను పట్టణంలోనే పుట్టాను. నాకు అంతగా వ్యవసాయం మీద అనుభవం లేదు. కానీ, నాకు తెలిసిన కొన్నింటిని తెలియజేస్తాను. దాదాపుగా మన రాష్ట్రంలో 50శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటారు. తెలంగాణాలో climate condition బాగా లేదని, వ్యవసాయం చాలా ఖరీదైపోయిందని, మనం ఎంతైతే ఖర్చు పెడుతున్నామో, అంత తిరిగి పొందలేకపోతున్నామని, సరైన సాగునీటి వసతులు లేవని, బోర్‌వెల్స్‌లో నీరు ఉండడం లేదని చెబుతున్నాము. దీంతో దాదాపు ఈ రెండు మాసాల్లోనే వెయ్యిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులందరికీ ఋణమాఫీ చేస్తామన్నారు. తెలంగాణా వారు అటు సెంటిమెంటుతో, ఇటు పౌరుషంతో ఉండి ఋణమాఫీ కాలేక, బ్యాంకుల వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందుకని వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏదైనా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని కోరుతున్నాను. తాత్కాలికంగా ఏదో ఋణమాఫీ చేసి అయిపోయిందంటే కాదు. దానికి రూ.8,432కోట్లు కేటాయించారు. అందులో రూ.200కోట్లు డ్రిప్ ఇరిగేషన్‌కి ఇచ్చారు. రూ.250కోట్లు గ్రీన్ హౌజ్ ఫామింగ్‌కి ఇచ్చారు. రూ.405.50కోట్లు గోడౌన్ల నిర్మాణానికి కేటాయించారు. వీటన్నింటికీ ఈవిధంగా కేటాయించడంతో వ్యవసాయంలో ఎలా లాభం పొందాలో ఆ లాభం కనిపీయడం లేదు.

గతంలో మనం Hyderabad would become a seed bowl of India అని చాలా గొప్పగా చెప్పుకున్నాము. దానిగురించి ఇప్పుడు ఈబడ్జెట్‌లో అసలు ప్రస్తావించనే లేదు. గత బడ్జెట్‌లో దానికి రూ.50కోట్లు కేటాయించారు. Hyderabad would become a seed bowl of India అని చాలా గొప్పగా చెప్పుకున్నప్పుడు దానికి ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలి. కానీ, ఈసారి చాలా తగ్గించి కేవలం రూ.37కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. రైతులకు ఋణమాఫీ క్రింద రూ.17వేల కోట్లు కేటాయిస్తే, అందులో కేవలం రూ.4,250కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఋణమాఫీ వాయిదా పద్ధతిలో ఇస్తామని ఎన్నికలప్పుడు చెప్పలేదు. ఇలా వాయిదా పద్ధతిలో ఇస్తారని వారికి ముందే తెలిస్తే, వారు మిమ్మల్ని కూడా వాయిదా పద్ధతిలో పంపించేవారెమో. కానీ, మిమ్మల్ని వారు నమ్మి పూర్తి మెజారిటీతో ఇక్కడికి పంపించారు. వాయిదా పద్ధతిలో కాకుండా దీనికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. నేనెందుకు చెబుతున్నానంటే, 2008లో కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు మొత్తం దేశంలో ఉన్న రైతులందరికీ కూడా ఒకేసారి

దాదాపు రూ.72వేల కోట్ల ఋణమాఫీ చేయడం జరిగింది. దానిలో భాగంగా ఉమ్మడి రాష్ట్రం మొత్తంలో దాదాపు రూ.12వేల కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఎందుకు తెచ్చామో మనందరికీ బాగా తెలుసు. ఎస్సీ/ఎస్టీలకు ఏవైతే మనం నిధులు కేటాయించుకుంటున్నామో, ఆ నిధులు పూర్తిగా వారికే చెందాలనే భావనలో ఈ ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ తెచ్చుకోవడం జరిగింది. ఈ సబ్ప్లాన్ని ఎంతోమంది మేధావులతో, కుల పెద్దలతో మాట్లాడి తేవడం జరిగింది. ఇప్పటి వరకు దీనిమీద రూల్స్ గానీ, గైడ్లైన్స్ గానీ ఏమీ ఫ్రేమ్ చేయలేదు.

4.00 సా. అధ్యక్షా, ఇప్పుడు ప్రధానంగా ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్. మీకు బాగా తెలుసు. ఈ చట్టాన్ని ఎందుకు తేవడం జరిగిందంటే ఏవైతే మనం నిధులు కేటాయించామో, ఏ వర్గానికైతే వాటికి కేటాయించినామో, ప్రతి పైసా వారికే చెందవలసిన అవసరం ఉన్నది కాబట్టి. ఈ రోజు చూస్తా ఉంటే, దానికి ఒక రూల్స్ ఫ్రేమ్ చెయ్యలేదు. మేము ఏ డిపార్ట్మెంటుకి వెళ్లినా కూడా అవును మాకు డబ్బులు వచ్చాయి, మేము ఏం చెయ్యాలి, మాకూ rules లేవు, guidelines frame చెయ్యలేదు అని చెబుతున్నారు. సబ్ప్లాన్లో అధ్యక్షా, 2014 15లో రూ. 7579 కోట్లు కేటాయించారు. దాంట్లో వీళ్లు relese చేసింది ఎంత? రూ.2220 కోట్లు మాత్రమే. అందులో ఖర్చుపెట్టినది రూ.1179 కోట్లు. Is it not injustice to this community? డబ్బులున్నాయి. కేవలం because of the negligence of the Government. ఈ నిధులంతా కూడా ఈ రోజు lapse అయిపోయినాయి. Who is responsible for this amount? It is not a small amount. It is huge amount. Some hundreds of S.Cs develop అయ్యేది. who takes the responsibility? whether it is officer or Minister or the Government. మీరు చెప్పాల్సిన అవసరం ఉంది. They have spent only 15% of the expenditure. అంటే 85% నిధులు మనం ఖర్చు పెట్టలేకపోయినాము.

Same case with S.Ts. బడ్జెట్లో రూ.5547 కోట్లు కేటాయించినారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం పోల్చుకుంటే కేవలం 6% మాత్రమే పెంచడం జరిగింది. గత సంవత్సరం రూ.7798 కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం రూ.8089 కోట్లు. అంటే ఆరు శాతం పెంచారు. ఎంత పెంచినా, ఏం పెంచినా ఖర్చు పెట్టకపోతే ఏం లాభం అధ్యక్షా? ఈ విధంగా ఎస్టీలకు కూడా చాలా అన్యాయం జరిగింది. రాములన్న గారు అర్థం చేసుకోవాలి. చాలా గొప్పగా చెప్పారు. చాలా సంతోషం. ఎస్టీలకు కూడా ఈ విధంగా చూస్తే, 11% మాత్రమే ఖర్చు పెట్టారు. నాలుగువేల కోట్లకి నాలుగు వందల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. రాములుగారు చాలా గొప్పగా చెప్పారు. సంతోషం అనిపించింది. బంజారాహిల్స్లో బంజారా భవన్కి పదికోట్లు ఇచ్చినారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి ప్రారంభించిన పని ఈ రోజు ఎందుకు మొదలు కావడం లేదు అధ్యక్షా? ఇందువల్ల పబ్లిక్లో తప్పుడు సంకేతాలు పోతాయి. మీరు లాండ్ కేటాయించినారు. ఎవరిదో ప్రైవేటు భూమి తీసుకుని వచ్చి, బిల్డింగ్ కడతామంటే ఎలాగవుతుంది? అదే విధంగా Christian Bhavan. రాష్ట్రంలో మొత్తం దళితులకి, ఎవరికైతే భూమి లేదో, వారికందరికి మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. దయచేసి నేను అడుగుతా ఉన్నాను.

మిస్టర్ ఛైర్మన్: త్వరగా ముగించండి. మూడు సార్లు గంట కొట్టి, రెండు సార్లు చెప్పాను. కనీసం ఛైర్నన్నా గౌరవించండి.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : లేదు సార్, మీరంటే మాకు చాలా గౌరవం. అధ్యక్షా, మన ఊరు, మన ప్రణాళిక అని last time చాలా గొప్పగా చెప్పారు. హైదరాబాద్లో AC room లో కూర్చుని, బడ్జెట్ తయారుచెయ్యవలసిన అవసరం లేదు అని చెప్పారు. మన ఊరు, మన ప్రణాళిక అని కొత్త Scheme పెట్టినారు. 14 Task Forces ని ఏర్పాటు చేసి, గ్రామగ్రామానికి పోయి, గ్రామ ప్రజల అభిప్రాయాలు తీసుకుని, వావసు హైద్రాబాదుకి వచ్చి, బడ్జెటు తయారుచేస్తామన్నారు. ఎక్కడికి పోయింది? Task Forces ఎక్కడికి పోయినాయి? వారి output ఏమిటి, ప్రజలు ఏమి చెప్పినారు? దీని గురించి ఏమీ ప్రస్తావన లేదు. Two bed room గురించి ఎంతో మంది మాట్లాడినారు. అలాగే ఆరోగ్య రంగం గురించి. మేము చాలా సంతోషపడ్డాం. ఉస్మానియా, గాంధీ, మెటర్నిటి హాస్పిటల్స్కి నిధులు కేటాయించామన్నారు. నేను అక్కడికి పోయి DME గారిని అడిగితే మాకు ఇంకా నిధులు రాలేదని చెప్పారు. చెప్తున్నారు ఒకటి, చేయడంలో వ్యత్యాసం జరుగుతున్నది. దీని వల్ల ఎలాంటి అభివృద్ధి కాదు, నష్టం జరుగుతుంది. ఈ ప్రభుత్వానికి ఎందుకనో గాని, మహిళలంటే కొంత చిన్నచూపు. ఈ రోజు శిశు సంక్షేమానికి కేటాయించినది రూ. 770 కోట్లు మాత్రమే. ఈ Women & Child Welfare departmentలో చాలా activities ఉన్నాయి అధ్యక్షా. నిధులు పెంచవలసిన అవసరం ఉంది. Women Commission వెయ్యరు.

ఇకపోతే Hyderabad. ఇక్కడ కూడా చాలా అన్యాయం జరిగింది. బడ్జెట్‌లో 75% of the revenue Hyderabad నుంచే వస్తుంది. GHMC కి కేటాయించింది రూ.500 కోట్లు. Metro Rail కి రూ.460 కోట్లు కేటాయించారు. Prestigious Project. ఈ రోజు లక్డీకాపూల్ నుంచి మొత్తం alignment మార్చేసారు. ప్రభుత్వం ఇందుకు చాలా పట్టుదలగా ఉంది. దీని వల్ల ఎన్ని కోట్లు ఖర్చవుతున్నాయి. అధ్యక్షా, నిన్న నేను చూసాను. మీ ఆఫీసు పక్కనుంచే పది మీటర్ల దూరం నుంచే alignment చేసినారు. అక్కడి నుంచి మెట్రో రైలు పోతా ఉంటే, మీ ఆఫీసు కదిలిపోయి, ఈ బిల్డింగు పడిపోయే ప్రమాదం ఉంది. అసెంబ్లీ ముందు నుంచి, ఒక వెయ్యి మీటర్ల దూరం నుంచి వెళతుంటే, Heritage building అని చెప్పారు. వెళ్లడానికి వీల్లేదని చెప్పారు. ఈ రోజు మీ ఆఫీసు నుంచి 10 meters distance నుంచె వెళుతోంది. వారు marking చేసుకుని వెళ్లారు. దయచేసి సభ్యులంతా కూడా చూడండి. మొన్ననే ఛైర్మెన్ గారి ఆఫీసులో స్లాబులో ఒక పెచ్చు ఊడిపడిపోయింది. ఈ రోజు సమీపంనుంచి train వెళితే, building పడిపోదా? ఇది ఏ ప్లాన్ ప్రకారం చేస్తున్నారు? ఒకటి time delay. దీని వల్ల నష్టమే తప్ప, లాభం లేదు. ఇకపోతే SETWIN అధ్యక్షా. అక్కడ అంతా పేద విద్యార్థులే. Training చేస్తున్నారు. Set win కి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. దాన్ని పూర్తిగా మర్చిపోయారు. అదొక పాత సంస్థ. దాంట్లో minority, SC, ST పిల్లలుంటారు. ఇంకొకటి IITR Project. మన KTR గారు పదే పదే చెబుతుంటారు. చాలా prestigious project. దానికి నిధులు కేటాయించలేదు. 50,000 ఎకరాల భూమి అవసరం ఉంటుంది. అలాగే దానికి infrastructure ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఈ విధంగా చూస్తా ఉంటే ఈ బడ్జెటు ఎవరికి ఉపయోగపడే విధంగా కనిపించడం లేదు finalగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. Water Grid. O.K. అవుతుందా, లేదా అన్నది వేరే విషయం. కాకతీయ మిషన్ అన్నారు. కాకతీయ మిషన్, కాకతీయ మిషన్ లాగే ఉంటే బాగుంటుంది, కాని కాకతీయ కమీషన్ కాకూడదు. అలా కాకుండా చూడవలసిన బాధ్యత మీ పైన ఉందని చెబుతూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాగపురి రాజలింగం (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, బడ్జెట్ పై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఈ సభలో అందరికన్నా the senior most నేనే. మనది వీర విప్లవ తెలంగాణ. వీర గడ్డ. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, ఇప్పుడు మన పది జిల్లాలతో కూడిన ఈ నవ తెలంగాణకు 1948 సెప్టెంబర్ 15న స్వాతంత్ర్యం వచ్చింది. అంటే పదమూడు నెలల, రెండు రోజుల తరువాత మనకు ఇక్కడ స్వాతంత్ర్యం వచ్చింది. మనం వీరోచితంగా పోరాటం చేసి, నాలుగు వేల మంది బలిదానం జరిగిన తరువాత మనకు స్వాతంత్ర్యం వచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం interfere అయిన తరువాత, ఇక్కడి రైతాంగ పోరాటం తరువాత, మనకు విమోచన జరిగింది. ఇప్పుడు ఈ తెలంగాణ 29వ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించడం విచారకరం. అప్పుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న ఆంధ్ర, రాయలసమ ప్రాంతం, వాటికంటే మొదలు మన హైదరాబాద్ రాష్ట్రంగా ఉన్నది. వీళ్లు పక్షపాతంతోటి, ఢిల్లీలో పావులు కదిపి, ఈ తెలంగాణ సంపదను సొంతం చేసుకోడానికి, నాటకమాడి, ఎలాంటి వసతులు లేని పరిస్థితులలో ఇక్కడకు వచ్చి, మన తెలంగాణకు కంటకంగా తయారై, మనకి Black Dayని కలిగించారు.

సుమారు అరవై సంవత్సరాల పాటు తెలంగాణ ప్రాంతాన్ని అన్ని విధాలుగా దోపిడికి గురి చేసారు. నిజానికి మనది 28వ రాష్ట్రమే. ఎందుకంటే ఆంధ్ర రాష్ట్రం కంటే మొదలు ఏర్పడింది మన తెలంగాణ రాష్ట్రమే. వీరోచిత పోరాటంలో భాగంగానే, అప్పటినుంచి ఇప్పటిదాకా పోరాటాలు జరుగుతున్నయి. 1969లో జరిగింది. 1972లో జరిగింది. 1969లో జరిగిన పోరాటంలో 390 మంది బలిదానం చేసారు. అప్పటి ఆంధ్ర పాలకులు పోలీసు కాల్పులు జరిపించి, రైతాంగాన్ని సామాన్య జనాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన పరిస్థితులు ఉండేవి. ఆ ఉద్యమం సమసి పోయిన పరిస్థితులలో, 2001వ సంవత్సరంలో శ్రీ KCR గారు శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, TRS పార్టీని స్థాపించడం జరిగింది. దానికన్నా మొదలు అప్పుడు పెద్దలు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు కూడా ఆ చట్ట సభలో ఉన్నారు. నేను కూడా శాసన సభ్యుడిగా ఉన్నాను. 2000వ సంవత్సరం, సెప్టెంబరు 3న, 40 మంది సంతకాలు తీసుకుని, అందులో నాది మొదటి సంతకం తీసుకుని, తెలంగాణ ప్రారంభం చేయడం జరిగింది. కొత్తగూడెం, పాల్వంచ లాంటి ప్రాంతాలన్నీ తిరిగాము. మహబూబ్‌నగర్‌లో కూడా తిరిగాం. తెలంగాణ పోరాటం అలా start చేసాము. తరువాత ఆంధ్రా పాలకులు ఏజెంట్లుగా ఉండి, మన తెలంగాణ సాధనకు అడ్డు తగులుతూ వచ్చారు. 2001 లో మన కెసీఆర్ గారు టిఆర్ఎస్ పార్టీ పెట్టినప్పటి నుంచి కొంచెం ఆశ ఏర్పడింది. వారు హెలీకాప్టర్ మీద మా నియోజక వర్గానికి

వచ్చినప్పుడు నేను వారికి కాంగ్రెసు శాసన సభ్యుడిగా ఆహ్వానం పలికాను. తప్పకుండా మీ ద్వారా తెలంగాణ వస్తుందని చెప్పాను. నాకు పూర్తి విశ్వాసం ఉందని అప్పుడే చెప్పడం జరిగింది. వారితో పాటు అప్పుడు K.K. గారు కూడా ఉన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉద్యమంలో అంతర్గత పోరాటం గానే ఉన్నాము కాని, బాహ్య పోరాటం జరగలేదు.

మరి KCR గారి నాయకత్వంలో, సైద్ధాంతిక పోరాటంలో సుదీర్ఘంగా, నిరంతర, నిర్విరామ పోరాటం జరుపుతూ, తెలంగాణ సిద్ధించడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేసారు. నిన్న KCR గారు ఇదంతా చెబుతుంటే చాలా మంచిగా అనిపించింది. constructive politics ఉండాలన్నారు. గౌరవ షబ్బీర్ అలీ గారు కూడా తెలంగాణ ఇచ్చింది శ్రీమతి సోనియా గాంధీయేనని చెప్పారు. అది కాదంటే చరిత్ర మన్నించదు. అక్షరాలా నిజం. ఇచ్చేది కాంగ్రెసే, తెచ్చేది కాంగ్రెసే అని మా slogan ఉండేది కాని, రాకపోతే చచ్చేది కాంగ్రెసే అని తెలిస్తే, అప్పుడే వాడుకునే వాళ్లం. దురదృష్టం ఏమిటంటే లేచినోడు, లేవలేనోడు నేను ముఖ్యమంత్రి అంటే నేను ముఖ్యమంత్రి అనే పరిస్థితి ఉండేది. అప్పుడు KCR గారు ధైర్యం చేసి, పార్టీని విలీనం చేయకుండా, స్వతంత్రంగా ఉంచడం మనకు ఇప్పుడు అదృష్టంగా మారింది. లేకపోతే కేవలం మళ్లీ శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఏజెంట్లకే అధికారం దక్కి ఉండేది. ఆ గండం తప్పింది. KCR గారు మంచి నిర్ణయం తీసుకుని, నవతెలంగాత నిర్మాణానికి బాటలు వేసారు. తెలంగాణ ఉద్యమంలో వంట వార్పు, బతకమ్మల కార్యక్రమం, బోనాలు, రైతాంగ కార్యక్రమం, కళాకారులు, ఇలా అన్ని వర్గాలని కలుపుకుపోయారు. అలా నవ తెలంగాణ ఆవిర్భావానికి బాటలు పడ్డాయి కనుక, KCR గారు ప్రతి జిల్లా, ప్రతి ప్రాంతం తిరిగారు. అన్ని వర్గాల ప్రజల పరిస్థితులు అర్థం చేసుకున్నారు. వారు ఆసరా కార్యక్రమంతో మొదలు పెట్టారు. అప్పుడు ఇంటింటి సర్వే చేసారు. అప్పుడు జనం పుకార్లు చేసారు. పింఛన్లు తీసివేయడానికే ఇదంతా అని ప్రచారం జరిగింది. కాని ఎవరికి అన్యాయం జరగలేదు. ఆ సర్వే వల్ల పది జిల్లాల పరిస్థితులు మొత్తం అర్థం అయినాయి.

ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మొదలైనాయి. Water Grid, Mission Kakatiya ఇవన్నీ దీర్ఘకాలిక పోరాటాలు. ఒక్క రోజులో సాధిస్తానని వారు చెప్పడం లేదు. నాలుగు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలలో వాటి ఫలితాలు ప్రజలకు అందిస్తామని చెప్పారు. 260TMCల నీరు నిలవ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. అయితే ఎన్ని ఉన్నా, సరైన వర్షపాతం కావాలి. దీర్ఘకాలిక ఆలోచనతో ప్రభుత్వం వన సంపదని పెంచే కార్యక్రమాలు చేపట్టింది. వనాలు ఉంటేనే వర్షాలు ఉంటాయి. వాతావరణంలో సమతుల్యత ఉంటుంది. భవిష్యత్తులో మన తెలంగాణ సస్యశ్యామలం, సుసంపన్నం కావడం కోసమే ఈ పథకాలన్నీ. 120కోట్ల చెట్లను నాటి, వనాలకు, వానలకు అనుసంధానం కల్పించారు. దీనికి గోరంతలు కొండంతలుగా ప్రచారం చేసుకోవలసిన అవసరం లేదు. ఒక్క వర్గం తప్ప, అందరం తెలంగాణ కోసం పోరాడిన వాళ్లమే. మనది తెలంగాణ భవన్ అయితే, వారు తెలుగుదేశం భవన్‌లో training అవుతున్నారు. మిగతా వారందరూ తెలంగాణ కావాలని కోరినోళ్లే, మరి కెసిఆర్ గారు అందరినీ సమానంగా చూసి, మరి నవ తెలంగాణ, సమ తెలంగాణ కావాలనే ఆలోచనతోటి కృషి చేస్తున్నారు కాబట్టి, తప్పకుండా మనం ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి, ముందుకు పోగలమనే విశ్వాసం నాకు పూర్తిగా ఉంది. అందరం ఉమ్మడిగా, పార్టీలకు అతీతంగా పోరాటం చేయవలసిన అవసరం ఉంది. అవసరం ఉంటే అందరం అఖిల పక్షంగా వెళ్లాలి, పోరాటం చెయ్యాలి. కాంగ్రెసు పార్టీ కూడా ఈ పరిస్థితులు మరిచిపోయి, సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి తెలంగాణగా సఫలీకృతం చెయ్యాలి. కెసిఆర్ గారి మీద అపనమ్మకం అవసరం లేదు. ఎందుకంటే వారు openగా చెబుతున్నారు. శ్రీమతి సోనియా గాంధీ గారు ఇచ్చారని. అందరం ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామల తెలంగాణ రాష్ట్రంగా మార్చుకోవడానికి కలిసి రావాలి.

**4.20 సా.** చాలా అనుభవజ్ఞులైన కెసిఆర్ గారు ఈ తెలంగాణాని సస్య శ్యామలం చేయాలని చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. వారి మంత్రివర్గంలో కూడా చాలా మంది అనువజ్ఞులున్నారు. నాకు ఒక అనుభవం ఉంది, నేను ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్నపుడు మా ప్రాంతంలో రోడ్లు కావాలని కోరుతూ తుమ్మల నాగేశ్వరరావు గారికి లెటర్ పెట్టాను. సుమారుగా 120కిలోమీటర్ల రోడ్లకి పెట్టాను. రాజన్నా, మీకు రోడ్లు మంజూరు చేస్తామని చెప్పి నాకు సమాచారం పంపించారు. వారి గురించి వేలసార్లు చెప్పవచ్చు. అభివృద్ధి కాముక మనస్తత్వం ఉన్న వాళ్లు ఆకాలంలో ఉన్నారు, ఈ కాలంలో ఉన్నారు. కెసిఆర్ గారు ఎంపిక చేసిన వాళ్లలో అభివృద్ధి కాముకులున్నారు. శ్రీహరి గారు కూడా పదేళ్లు మంత్రిగా పని చేశారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధిని కోరుకునే బాపతు వారిది. మనమందరమూ పార్టీలకు అతీతంగా ఈ నవ తెలంగాణ నిర్మాణం కొరకు మన పెద్దలు కెసిఆర్ గారితో కలిసి పని చేయాలి. ఆంధ్రా ప్రాంతంలో ఎమ్మెల్యే కోటా

నుంచి ఎన్నికైన వారికి నోటిఫికేషన్ వచ్చింది. మేము ఆరేడుగురం ఉన్నాం, మాకు సంబంధించి నోటిఫికేషన్ రాలేదు. ఇది నా చివరి బడ్జెటు ప్రసంగమని అనుకుంటున్నాను. ఈ ఎనిమిది సంవత్సరాల పాటు ఎగువ సభలో ఉన్న నాకు సహకరించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛెర్మన్: ఈరోజు గౌరవ సభ్యులలో బెల్ కొట్టక ముందే ఒక్కరైనా ముగిస్తారని అనుకున్నాను. సీనియర్ సభ్యులు రాజలింగం గారు ఆవిధంగా కంప్లీట్ చేసినందుకు ధన్యవాదాలు.

శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీ: సార్, రాజలింగం గారికి ఎనిమిది సంవత్సరాల అనుభవం ఉంది. వారు మళ్లీ ఒకసారి గెలిచి ఇక్కడికి రావాలని కోరుకుంటున్నాం. ఆయన అనుభవం మాకు కావాలి. ఆయన వెళ్లిపోతామంటే పోనీయం, మళ్లీ రావాలని కోరుకుంటున్నాం.

మిస్టర్ ఛెర్మన్: మార్చి 17, ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 4.22p.m. to meet again at 10.00 a.m. on Tuesday, the 17th March, 2015)

* * * * *

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**